(*a*) the number of Government Hospitals and dispensaries in the State without doctors, and

(*b*) what steps Government propose to take to deal with the situation ?

Sri Y Sivarama Prasad —(*a*) 106 including Primary Health Centres

(*b*) Steps are being taken to fill up the posts by the appointment of Medical graduates and Licentiates, and also by the re-employment of retired Assistant Surgeons

శ్రీ వజ్రవేలుచెట్టి — అధ్యక్షా, మనరాష్ట్రంలో డాక్టర్ల కొరత ఎక్కువగా వున్నదని Debates లో ఇతరత్రా కూడా చెప్పారు. వారికి అధికంగా సౌకర్యాలు కల్పిస్తూ కాలేజీలలో సీట్లు ఎక్కువచేస్తే బాగుంటుంది. ఇప్పుడు సాధారణంగా మన రాష్ట్రములో వారి Pay-Scales తక్కువగా వుండడంవల్ల private practice కు వెళ్ళిపోతున్నారు. కాబట్టి pay-scales, D. A. హెచ్చు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ వై శివరామప్రసాదు —1964 వ సంవత్సరానికి, ఇప్పుడు చదువుతున్న Batches అన్ని బయటికిరాగానే, డాక్టర్ల కొరత తీరుతుందని అనేక పర్యాయములు చెప్పాను సాధారణంగా 100 కి 80 మంది Government service లోకి వస్తున్నారు. ఇంకా తగిన ఏర్పాట్లు చేయబడుతాయని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్ వేమయ్య —అధ్యక్షా, 106 ఖాళీలు వున్నవని మంత్రిగారు సెలవిచ్చారు అందులో Primary Health Centres ముఖ్యం, కాబట్టి వాటిలో ఎన్నిచోట్ల డాక్టర్ల కొరత వుంది ? ఆ విషయం పరిశీలించి ఆ కొరతను పోగొట్టటానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ వై శివరామ ప్రసాదు —27 వ తేదీననే, 51 Primary Health Centres లో డాక్టర్ల కొరత వుందని మనవి చేశాను ఇద్దరు డాక్టర్ల కంటే ఎక్కువ వున్న ఆసుపత్రుల నుండి కొందరిని Primary Health Centres కు పంపించే ఏర్పాటు వెంటనే జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ జి సి. కొండయ్య·—మంత్రిగారు ఇచ్చిన సమాధానాన్ని బట్టి చూస్తే, డాక్టర్ల కొరత యింకా చాలా కాలము continue అయ్యేటట్లు ఉన్నది. అందుకని Medical colleges లో seats యిచ్చేటప్పుడుగాని, degrees యిచ్చేటప్పుడు గాని తప్పనిసరిగా ఒక అయిదు సంవత్సరములు Government service చేయాలనేటటువంటి నిబంధన పెట్టినట్లయితే యీ lack of doctors అనేదే పోవడానికి వీలుంటుంది. దాన్నిగురించి మంత్రిగారు ఆలోచిస్తారా ?

శ్రీ వై. శివరామప్రసాద్ —దాన్ని గురించి యిదివరకే మనవిచేశాను దాంట్లో కొన్ని సాధక బాధకాలు, legal questions వున్నాయి ఒక వేళ compel చేసి డాక్టరును ఒకచోట వేసినప్పటికిని, అతను జీతము తీసుకొంటూ కూర్చొంటాడు. పని చేయడు. Central Government లో కూడా దీనిని గురించి విచారణ జరుగుచున్నదని మనవిచేస్తున్నాను

శ్రీ డి. వెంకయ్య —ఇతర జిల్లాలలో డాక్టర్లు లేని hospitals ఎన్ని ఉన్నాయండి

శ్రీ వై. శివరామప్రసాద్ —వేరే ప్రశ్న వేస్తే చెప్పుతాను

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి (వాయల్పాడ్) —అధ్యక్షా, 106 hospitals లో doctors కొరత ఉన్నదని మంత్రిగారు సెలవిస్తున్నారు దీనిని పరిష్కారంచేసే మార్గం ఏమిటి, ఎన్నాళ్లలో వారిని నియమించగలుగుతారు ?

శ్రీ వై. శివరామప్రసాద్ —చెప్పానుకదండి 1964 సంవత్సరానికి డాక్టర్ల కొరత తీరిపోతుంది ఇప్పుడు ఉన్న Primary Health Centres లో కొద్ది రోజులలోనే కొరత తీరిపోతుంది ఎక్కువ డాక్టర్లు ఉన్న hospitals లో నుంచి వాళ్లనుతీసి అక్కడ వేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. సి. కొండయ్య —బెంగాల్ ప్రభుత్వము ఏదోఒక compulsary పద్ధతి అమలుజరపవలెనని decide చేసిందని విన్నాము. ఇక్కడ కూడ అటువంటిది చేస్తే సరిపోతుందిగదా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ —పరిశీలిస్తాము.

శ్రీ పి బాపయ్య —ఈ Primary Health Centres లో పనిచేసే డాక్టర్లకు ఇప్పుడు మామూలుగా డాక్టర్లకు ఇచ్చేదానికంటె కొన్ని ఎక్కువగా ప్రత్యేకమైన allowance ఏదైనా ఇస్తే ఎక్కువమంది వస్తారేమో ఈ విషయం ఆలోచిస్తారా?

శ్రీ వై. శివరామ ప్రసాద్ —అసలు ఇప్పుడు తగినంత మంది డాక్టర్లు ఉంటే కదా, ఆ విషయం ఆలోచించడానికి కనుక ఎక్కువ ఇవ్వడము తక్కువ ఇవ్వడమా అనేది తరువాత వస్తుంది.

ANDHRA PROVINCIAL HOSPITALS EMPLOYEES UNION.

714—

*1221 Q—*Sri P. V. Ramana* [*Put by Sri K. Govinda Rao*] (*Anakapalli*).—

Will the hon Minister for Health and Medical be pleased to state:

(*a*) whether the Government passed orders accepting the memorandum of settlement, dated 12-2-1959 between the Director of Medical Services and the Andhra Provincial Hospital Employees Union, Under Section 12 (13) of the Industrial Disputes Act, 1947,

(*b*) if so, the items of settlement that have been implemented;

(*c*) the items that have not yet been implemented ;

(*d*) the reasons for (*c*) above?

Sri Y Sivarama Prasad.—(*a*) The answer is in the affirmative

(*b*) Out of the eleven demands of the Union, six were withdrawn by the Union itself and five were agreed to be settled It is presumed that all the items of settlement have been implemented, as no representation has been received by the Government about any non-implementation

(*c*) and (*d*) Do not arise.

శ్రీ ఎస్. వేమయ్య—ఆ agree అయినటువంటి Demands ఏవేవో ఆవివరాలు సెలవిస్తారా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్—అది చాలా ఎక్కువగా ఉంటుందండ కావాలంటే ఆ information మీకు supply చేస్తాను.

ANDHRA MEDICAL COLLEGE, VISAKHAPATNAM

715—

*1223 Q—*Sri P V Ramana* (Put by Sri S Vemayya): Will the hon Minister for Health and Medical be pleased to state

(*a*) how many employees of the Andhra Medical College, Visakhapatnam including the Regional Laboratory are not paid the new scales recommended by the Pay Committee, and

(*b*) whether provision had been made in the budget for 1960-61 and 1961-62 for the payment of enhanced salary in respect of each one referred to above ?

Sri Y Sivarama Prasad —(*a*) The Pay Committee appointed by the Government did not recommend the revision of scales of pay of the following categories of employees of the Andhra Medical College, Visakhapatnam including the Regional Laboratory

(1) Artist Draftsman, Grade II.
(2) Modellor
(3) Artist Draftsman, Grade III.
(4) Non-Medical Demonstrator.
(5) Medical Demonstrator.
(6) Jamedar
(7) Driver-Mechanics.
(8) Bore-well Driver.
(9) Sample taker.
(10) Animal attendant.

(*b*) Yes, Sir

శ్రీ కె. గోవిందరావు—కొన్ని categories కు Pay Committee recommend చేయలేదని అన్నారు. ఏ కారణాలవల్ల చేయలేదు ?

శ్రీ వై. శివరామప్రసాద్.—వారు ఏదో చర్చించి కొన్ని recommend చేయలేదు వారు recommend చేయనిదానికి కారణాలు నన్నుఅడిగితే ఎట్లా చెప్పమంటారు ?

శ్రీ ఎస్ వేమయ్య — ఈ ప్రశ్నలో అడిగిన రీతిగ మంత్రిగారు పది categories కు చేయలేదని అన్నారు. మరి ఏ కారణాల వల్ల వాటికి చేయలేక పోయినారు? అవేమైన escape అయినాయా ? escape అయివుంటే, ప్రభుత్వము వాటి విషయం పరిష్కరించడానికి ఏమైనా చర్యలు తీసుకొన్నారా ?

Sri Y. Sivarama Prasad.—The Pay Committee had not recommended revised scales of pay in respect of 86 posts of the Medical Department in its report As these posts were not included in the Pay Committee Report of 1958, they were not taken into account at the time of subsequent revision of pay scales in 1961 In August 1960 the Director of Medical Services submitted proposals for revision of scales of pay of the posts of the Medical Department left over in the Pay Committee's Report based on the principles of Pay Committee Report of 1958 and recommended the payment of revised scales from 1-11-1958 as in the case of other posts which were covered by the Pay Committee Report. The proposals of the Director of Medical Services were examined by the Government and they issued orders in G O. Ms. No. 52 Health dated 8-2-1962 on the advice of the Finance Department that the cases not considered by the Pay Committee would have to be closed and that the employees concerned be straight away brought on to the new scales of pay sanctioned in 1961. The Director of Medical Services was accordingly asked to take steps to get the scales of pay of those posts revised He was also requested to propose the revised scales of pay for those posts which were left over in the Pay Committee Report in the revised scales of pay with reference to the functions and on the basis of the scales given in 1961 for identical posts keeping in view the principles in the G. O and to submit proposals for the approval of the Government. The question of payment of new scales of pay of 1961 for those employees will be considered as soon as the proposals are received from the Director of Medical Services.

Prevention of Food Adulteration

716—

*1590 *Q—Sri J T. Fernandez* ·—Will the hon Minister for Health and Medical be pleased to state :

(*a*) if there is a Food Adulteration Act operating in the State

(*b*) what is the machinery for enforcing the prevention and detection of adulteration of foods under the Food Adulteration Act and who is responsible for the enforcement,

(*c*) whether the cases of adulteration of milk, oils, ghee and other food stuffs will be investigated only on individual complaints or any surprise checks made by the enforcing department, and

(*d*) whether it is a fact that over 50 per cent of adulteration of food stuffs is prevalent in Andhra Pradesh ?

Sri Y. Sivarama Persad :—

(*a*) Yes.

(*b*) Food Inspectors are appointed to detect adulteration and to enforce the Act. Both the Local Bodies and State Government are responsible for the administration of the Act.

(*c*) Surprise checks are made and individual complaints are also investigated.

(*d*) No.

శ్రీ కె అప్పారావు — ఇతర రాష్ట్రాలనుంచి, ముఖ్యంగా బెంగాల్ మొదలైన రాష్ట్రాలనుంచి మనము దిగుమతి చేసుకొంటున్న పప్పు పదార్థాలు సరుకు మంచిదైన, అది attractive ఉండడానికి రంగులేసి పంపేటటువంటి అలవాటు అక్కడ ఉన్నది. అది adulteration చేయడం జరిగిందనే కారణంచేత మన రాష్ట్రంలో కొంత మంది ఉద్యోగులు చర్యలు తీసుకొంటున్నారని భీమవరం మొదలైన వర్తక సంఘాలనుంచి ఫిర్యాదులేమైన అందినాయా? అయితే, వాటిపైన ఏమి చర్యలు తీసుకొన్నారు?

శ్రీ వై. శివరామప్రసాద్ — ఆ details కావాలంటె వేరే ప్రశ్న వేస్తే చెప్పవచ్చు.

శ్రీ జె. మల్లారెడ్డి (సుల్తానాబాద్) — నాకు తెలిసినంతవరకు, ఇప్పుడు Food Adulteration Act, Parliament Act ఒకటి, 1954 నుంచి అమలులో ఉన్నది మొన్న ముఖ్యమంత్రిగారు రాష్ట్ర మంతటా కూడా కల్తీ వ్యవహారం ఉన్నదని చెప్పినారు. అంతేకాకుండా Police Action కూడా జరగాలని అన్నారు మన ఆంధ్ర రాష్ట్రము ఏర్పడిన తరువాత ఇంతవరకు ఎన్ని కేసులు పట్టుకోబడినాయి?

శ్రీ వై. శివరామప్రసాద్ - కేసుల లెక్క కావాలంటె వేరే ప్రశ్న వేయాలండి

SUPPLY OF MOHWA FLOWER TO THE GOVERNMENT DISTILLERIES

718—

*1188 Q —*Sri Tenneti Viswanatham* :—Will the hon Minister for Excise and prohibition be pleased to state .

(*a*) whether a petition by Sri Venkat Reddy, Sri Md. Hussain and others dated 20th April, 1962 has been received by Chief Minister concerning a contract made in the year 1961-for the supply of Mohwa flower to the Government distileries ;

(*b*) what is the name of the contracting party ;

(*c*) what is the quantity of flower contracted for supply and the contract rate ,

(d) was the contract fulfilled wholly ;

(*e*) if not, what was the quantity of short supply ;

(*f*) have the Government collected any penalty from the contractor for the short fall in supply , if not why , and

(*g*) have the Government accepted any alternative material ; if so, what is the material , what is its controlled price and at what ate have the Government accepted the same ?

The Minister for Excise and Prohibition (*Sri M.R. Appa Rao*) :—

(*a*) The answer is in the negative.

(*b*) to (*g*) Do not arise.

Mr Speaker·— Is the answer negative for all the sub-clauses?

Sri M. R Apparao.— I will clarify, Sir The Board of Revenue which has been consulted in the matter stated that Sri Venkata Reddi, Hussain and others were not Gulmohwa contractors for the year 1961 The Board also stated that Sri K Ramakrishna Reddi, Sri Ch Rama Reddi and others, Messrs. Jayantilal Gamji, Karimnagar, Messrs Jayantilal and Co Medak, were the only Gulmohwa contractors for the year 1961 No petitions were received dated 20th April 1962 or any subsequent date from Sri C. Venkata Reddi and Md Hussain to the Chief Minister by this department in the matter

(శ్రీ) తెన్నేటి విశ్వనాథం — దానికి కాపీ నావద్ద ఉన్నది ఆ కాపీ పంపించుకుంటాను.

PROTECTED WATER SUPPLY TO NALGONDA TOWN

719—

*1346Q—*Sri B Dharmabhiksham* (*Put by Sri S Vemayya*) — Will the hon Minister for Municipal Administration be pleased to state:

(*a*) whether the proposed work of supplying protected drinking water to the public of Nalgonda town is being done ,

(*b*) if so, from what time ,

(*c*) the amount sanctioned so far for the supply of drinking water in the said town ,

(*d*) the amount of expenditure incurred so far , and

(*e*) whether the supply of drinking water will be extended also to Panagal and Gollagudem villages which are within the municipal limits of Nalgonda town ?

The Minister for Municipal Administration (*Sri A. Venkatramayya*) —

(*a*) Yes.

(*b*) The work was started during 1958-59

(*c*) A total sum of Rs 9,02,412 was sanctioned by the Government upto the end of March, 1962

(*d*) R 9,03,217 upto end of March, 1962.

(*e*) At present Panagal village will be benefited by this scheme and the question of extending the benefit to other areas will be taken up at a later stage.

(ఎ) జరుగుచున్నది.

(బి) 58-59 నుంచి పని ప్రారంభించారు.

(సి) 62 మార్చి ఆఖరుకు రు 9,02,412 ప్రభుత్వం మంజూరు చేసింది.

(డి) 62 మార్చి ఆఖరువరకు రు. 9,03,217 ఖర్చు పెట్టినారు.

(ఇ) ఈ స్కీమువల్ల ప్రస్తుతం పంగల్ గ్రామానికి మాత్రం ప్రయోజనం ఉంటుంది. ఇతర ప్రాంతాలకు వర్తింప చేయటం ఇకముందు జరగవలసి యుంటుంది.

UNDERGROUND DRAINAGE SCHEME AT VISAKHAPATNAM

720—

*1617 *Q—Sri K Sreeramamurthy (Kanithi)*—Will the hon. Minister for Municipal Administration be pleaed to state.

(*a*) whether the Governmnt propose to undertake the underground drainage scheme for the city of Visakhapatnam, and

(*b*) if so, when ?

Sri A. Venkataramayya.—

(*a*) & (*b*) The Government are very anxious to undertake the drainage scheme in Visakhapatnam town and it could not be included in the IIIrd Five-Year Plan for want of funds However the matter has been taken up with the Government of India The Scheme will be taken up for execution immediately after funds are procured

(ఎ) (బి) విశాఖపట్టణం మురికి నీటి పారుదల పథకం తీసుకొనుటకు ప్రభుత్వం చాల ఆతురతతో ఉన్నారు తగినంత ధనం లేకపోవుటవలన ఈ పథకం మూడవ ప్రణాళికలో చేర్చుటకు వీలుపడలేదు. అయినప్పటికి ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నవి ధనము సేకరించిన వెంటనే ఈ పథకము తీసుకొనబడును.

SHORT NOTICE QUESTION AND ANSWERS

CERTIFICATES OF TYPEWRITING AND SHORTHAND EXAMINATIONS

720-A

S N Q No 2262—*F—Sri T Nagi Reddy* —Will the hon. Minister for Education be lased to state:

(*a*) whether certificates to students who passed Type-writing and Shorthand examinations held in September, 1960 were despatched to the students ;

(*b*) whether the results of examinations in Typewriting and Shorthand held in September 1961 were gazetted ; and

(*c*) if not, the reasons for the same ?

Sri P.V G Raju —

(*a*) The written examinations in Typewriting and Shorthand were conducted in October, 1960 but not in September, 1960 The oral and practical examinations in Typewriting were conducted in January, 1961 The certificates are ready and are being despatched under registered post to the candidates concerned

(*b*) The examinations were conducted in October 1961 but not in September 1961 The results were published in the Gazette dated 12th July 1962.

(*c*) Does not arise.

Sri T. Nagi Reddy —The results have not been despatched to the students who were examined in 1960 and who were orally examined in 1961, till today. Does not the hon Minister feel that there is undue delay and therefore the necessity for hasty action ?

Sri P V G Raju · Certainly, not for hasty action, but for steady and consolidated action by the department in this matter

Sri T Nagi Reddy—The point is this If the department takes 2 years for sending the results to the students, they will naturally not be able to get any employment during this period Why is it that we are taking so long a time? The oral examination was in January 1961 and today we are at the close of July 62, and we have not yet sent the results to the students

Sri P V G Raju—Some error in the department has taken place and we are trying to correct it In future, after the examination has been conducted, we will try to despatch the certificates as soon as possible.

Sri S Vemayya—May I know the nature of the error that has been committed and what are the steps taken to rectify that error in future?

Sri P V G Raju·—The error is, the examiners were not able to complete the examinations ealier.

ORAL ANSWERS TO QUESTION

Sri Y Sivarama Prasad·—Mr Speaker, Sir, you called out the name of Sri Vemayya as having put the question No 717 (*1691) But the question has been put by Sri P Seshavataram, I got confused becuase the question has not been put by Sri S Vemayya Now, I have got the answer and with your permission I will read the answer

Mr Speaker—Because you were taking some time, I called the next question Now, you can read the answer

TRAINED RADIOGRAPHERS.

717—

*1691(M) Q *Sri P Seshavataram* (*Narsapur*).—Will the hon. Minister for Health and Medical be pleased to state.

(*a*) whether the trained radiographers are available in the State;

(*b*) whether it is a fact that the radiographers are not coming to the Government service, and

(*c*) if so, the measures proposed by the Government to attract the radiographers to the Government service?

Sri Y Sivarama Prasad—

(*a*) The answer is in the affirmative

(*b*) The answer is in the negative.

(*c*) Does not arise.

Re The Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill 1962

Sri G Latchanna (Sompeta)—Mr Speaker, Sir, I, G Latchanna, on behalf of Sri Vandemataram Ramachandra Rao an Independent Member from Medchal Constituency and all the legislators of the Swatantra Party, present 211 petitions signed by 8,18[illegible] ryots belonging to 215 villages so far from various parts of Andhra Pradesh regarding the unwarranted and unjust Land Revenue Bill, 1962 before the House which has neither moral nor economic sanction for any enhancement of the incidence of land tax ..

Mr Speaker—That is enough ..

Sri G Latchanna—Viz land tax over the already over-burdened unfortunate ryots and which will be ruinous to the economy of the State

Mr Speaker—You cannot make a statement by reading it You can say regarding the Land Revenue Bill now pending before the House Stop it there

Sri Ramachandra Rao Deshpande (Narayankhed) —Sir, I rise on a Point of Order In this connection, there was a procession by the voters..

Mr Speaker—What is the Point of Order? You cannot make a statement

Sri Ramachandra Rao Deshpande—The Point of Order is that the elected representatives of a particular constituency who are sitting in the Assembly wanted to come over in a peaceful manner and they were stopped here What is the propriety in doing that?

Mr Speaker—Where?

Sri Ramachandra Rao Deshpande—Half-a-mile away from the precincts of the Assembly

Mr. Speaker—I have nothing to do.

Sri Ramachandra Rao Deshpande—When they have the constitutional right of freedom of association, how could they be stopped?

Mr Speaker—If anything is done outside the premises of the Assembly, I have no control and I have nothing to do with it. Bring it to my notice by way of a separate motion or any other provisions under the rules, I will consider it What has happened outside the premises of the House, I am not concerned Speaker has nothing to do with what has happened outside the House

So far as these petitions are concerned, the procedure is, I will have to appoint a Petitions Committee, refer these petitions to that committee and after they send a report, their report will be placed before the House for consideration. That is the procedure according to the rules,

Sri Tenneti Viswanatham (Madugola) —The point is, when the members were coming, day-before yesterday, they were obstructed half-a-mile from this place That certainly will be a matter of privilege

Mr Speaker —Very good Bring it before the House or bring it to my notice I will take action Although, you are bringing to my notice something done outside the House, put it in writing and send it on to me, I will consider about it

శ్రీ జి లచ్చన్న — ఇందులో మరొక విషయం ఉన్నది శాసనసభ ప్రజల ప్రతినిధులకు సంబంధించిన సభఅయి యున్నది అటువంటి సభయొక్క electorate వచ్చి శాసనసభాధ్యక్షుని సందర్శించుటకు ప్రభుత్వం అభ్యంతరం కల్పించవచ్చునా ?

మిస్టర్ స్పీకర్ — రూల్సు ప్రకారం ఎవరైనా పిటిషన్ను ప్రెజంట్ చేయదలచుకుంటే, ఆ పిటిషన్‌ను ముందుగా స్పీకరుగారికి చూపించవలసి యుంటుంది స్పీకరు చూసి అనుమతి యిస్తే ఆ పిటిషన్ ఇచ్చినవారి తరఫున ఒక గౌ॥ సభ్యుడు ఇక్కడ ప్రశ్నోత్తరాల సమయం అయినవెంటనే స్పీకరుగారికి ప్రెజంట్ చేయవలసి యుంటుంది మొన్నటిరోజున ఆ procession ను ఎక్కడ ఆపినారో నాకు తెలియదు మీరు (లచ్చన్నగారు), దేశ్‌పాండేగారు, రామచంద్రరావుగారు నావద్దకు వచ్చారు, పన్నెండు-ఒంటిగంట లోపు అయి ఉంటుంది అప్పుడు మీరు నాకు ప్రెజంట్ చేయాలనుకున్నారు నేను ఆ ప్రొసీజరు, రూల్సు మీకు చూపించాను వప్పుకున్నారు. ఎక్కడో ఆ ప్రొసెషన్ ఉన్నది వచ్చి చూడాలంటే ఏ రూలు క్రింద వచ్చి చూడాలో తెలియదు డైరెక్టుగా స్పీకరును కలుసుకొని చెప్పుకొనుటకు ఎక్కడైనా రూల్సులో ప్రొవిజన్ ఉన్నదేమో నాకు తెలియదు

శ్రీ జి. లచ్చన్న — తమరు రాలేదని కాక గౌ॥ సభ్యులు వచ్చి తమకు ప్రజలతరఫున రిప్రెజెంట్ చేసుకొనే అవకాశం ఉన్నది ఆ అవకాశం ఇస్తున్నాను అయితే ప్రజలు స్పీకరును దర్శించటానికి ప్రభుత్వం అవకాశం కల్పించక పోవటం న్యాయమా ?

మిస్టర్ స్పీకర్ — దానికి శాసనసభలో ఒక రూలుగాని, చట్టముగాని చేయండి. దాని ప్రకారం స్పీకరుగారు వచ్చి చూచుటకు వీలుంటుంది.

The Chief Minister (Sri N Sanjeeva Reddy) —If somebody wants to see the Speaker.

Mr Speaker — That is outside the House

Sri N Sanjeeva Reddy If somebody wants to see you and if you give permission to him, certainly the Government is not going to stand in the way, whether it is outside or inside the House We would certainly not do that

Mr Speaker —My complaint is, there is no provision in the rules or any Act under which anybody can come and see the Speaker.

Sri N Sanjeeva Reddy —If the Speaker desires to see, or if he says that he would like to receive certain people, certainly, whether there is provision or not, the Government certainly will not stand in the way.

Mr Speaker —Under the rules, for the presentation of petitions, a particular procedure is laid down

Sri N Sanjeeva Reddy — That we will have to follow

అధ్యక్షా, ఎవరైనా తమరిని చూడాలని వ్రాసినట్లయితే, వారిని చూడటానికి తమరు అనుమతిస్తే, వారిని రప్పించటానికి తప్పకుండా ఏర్పాటు చేస్తాము తమరిని చూడాలని ఎవరైనా వచ్చినప్పుడు ప్రభుత్వం వారిని రానివ్వకుండాచేయదు అని హామీ ఇస్తున్నాను.

శ్రీ జి లచ్చన్న — ముఖ్యమంత్రిగారు ఆ హామీ ఇచ్చినందులకు అభినందనీయులు తమరిని దర్శించటానిక ప్రజలతరఫునుండి వస్తున్నామని కొందరు మొన్న మీకు వ్రాయటం జరిగింది వారు తమరిని దర్శించటానికి వస్తుండగా, పోలీసులు వారిని రానివ్వకుండా అటకాయించారు అప్పుడు మేము లా ను బ్రేక్ చేయటం మంచిదికాదనే ఉద్దేశ్యంతో అక్కడనే ఆగిపోవటం కొందరు మాత్రమే తమరిని దర్శించటం జరిగింది. కొందరికిమాత్రమే తమరిని దర్శించే అవకాశం కలిగింది. అందరికీ తమరిని దర్శించే అవకాశం కలుగలేదని మాత్రమే మనవిచేస్తున్నాను

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE.

re Tense situation created by the gangsterisim in Pottepalem village, Nellore District.

* శ్రీ జి సి. కొండయ్య (నెల్లూరు) — అధ్యక్షా, ఈ నెల 21న తేది రాత్రి తెల్లవారుజామున 200 మంది కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన నెల్లూరుకు నాలుగుమైళ్లదూరంలో ఉన్న పొట్టేపాలెం అనే గ్రామాన్ని చుట్టుముట్టి అక్కడ ఉన్న ఆరుగురిని కొట్టారు. దెబ్బలుతిన్న ఆ ఆరుగురిని ఆగ్రామ రైతులు బండిలో వేసుకొని నెల్లూరు జనరల్ హాస్పటల్ కు తీసుకుపోతుండగా దారిలో 200 మంది బరిసెలు గొడ్డళ్లు తీసుకొని ఆ బండీని ఆపి, ఆ ఎద్దులను తరిమికొట్టి ఆ బండివెనకాలే వస్తున్న పోలీసు కానిస్టేబుల్ ను అక్కడినుండి లాక్కుపోయి, అక్కడున్న వారిలో ఒకరిని కత్తితో పొడవటం- మిగతావారిని అక్కడనుండి తరమటం జరిగింది. అది జరిగినతర్వాత—తిరిగి 200, 300 మంది ఆ పొట్టేపాలెం గ్రామంమీదకు నాలుగువైపుల నుండి దాడిచేసి—పోలీసువారు వస్తారేమోనని తాటచెట్లు కొట్టి రోడ్ కు అడ్డంవేసి, ఎలక్ట్రిసిటీ పోల్స్ ఊడబెరికి రోడ్ కు అడ్డంగా వేసి, అక్కడ ఎలక్ట్రిసిటీవర్క్ చేస్తున్న వర్కర్సును తరిమి కొట్టి, కమ్యూనిస్టు చర్యలను వ్యతిరేకించిన ఎనిమిది హరిజన కుటుంబాలను ఊళ్లోలేకుండా తరిమి, ఊరుమీదపడ్డారు. అప్పుడు రైతులు భయకంపితులై తలుపులు మూసుకొని ఇళ్లలో దాక్కొన్నారు. ఆ రెండొందలు మంది వారిసెలలో రాళ్లు తీసుకొని కారం అవీ తీసుకొని ఇళ్లమీద పడి, ఏడెనిమిది

మందిని దెబ్బలు కొట్టారు. అదృష్టవశాత్తు డి. ఎస్. పి., ఎస్ పి. ఇక్కడనుండి పోలీసులను తీసుకురాకపోతే, లేదా పోలీసులను తీసుకురావటం అరగంట ఆలస్యం అయితే, మొత్తం ఊరు ధ్వంసం అయిపోయి ఉండేది. ఆ ఊళ్లో రైతులు నాలుగు ఎకరాలు నారు పోసుకొని ఉంటే, ఆ రెండొందలు మంది వెళ్లి పశువులచేత ఆ నారు అంతా తొక్కించి, పెరికివేయటం జరిగింది అవి జరిగిన తర్వాత పోలీసులు గ్రామములలో శాంతి భద్రతలు కాపాడటానికి ప్రయత్నం చేశారు ఈ ఉద్యమమును ప్రోత్సహించిన నాయకులు గ్రామంనుండి పరారైపోయి, హాస్పటల్‌లో ఉన్న మనుష్యులను చూడటానికి వస్తున్నవారిని మధ్యదారిలో చాటుమాటు ప్రదేశాలలో నిలబడి కొట్టటం కూడ సాగించారు 23 వ తారీఖున ఒక మనిషిని కొట్టారు. మళ్లీ 26 వ తారీఖున ఇంకో మనిషిని కొట్టారు ఈ రకంగా ఆ గ్రామం భయకంపితం చేయబడింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే— కూలి ఉద్యమం పేరుతో ఇది సాగిస్తున్నారు. అసలు కూలీ ఉద్యమం ఆ గ్రామంలో రావటానికి ఆస్కారం లేదు ఆ గ్రామంలో 400 ఎకరాలు మాత్రమే ఆయకట్టు ఉంది. 100 మంది రైతులు ఉన్నారు. అక్కడ ఒక్కొక్క కుటుంబానికి నాలుగెకరాల భూమికూడలేదు. అక్కడ భూస్వాములే లేరు అది ఆ ఫిర్కాకు కేంద్రమైన గ్రామము. ఆ గ్రామాన్ని స్వాధీనం చేసుకొంటే, ఆ ఫిర్కాలో ఒక రాజ్యాన్ని స్థాపించాలనే ఎత్తుగడతో జరిగినటువంటి ప్రయత్నం అది. తమకు రోజుకు రూ. 1-8-0లు కూలీ కావాలని కోతల సైములో కూలీలు అడిగారు కూలీ రూపాయిన్నర ఇవ్వటానికి రైతులు ఒప్పుకొన్నారు. కాని ఆ గ్రామాన్ని భయకంపితం చేయటానికి ప్రయత్నం చేస్తున్నారు. దీనికి కారకులైన నాయకులు తప్పించుకు తిరుగుతున్నారు. వారు రాజకీయ ఎత్తుగడలతో ఒక ప్లాను ప్రకారం యీ అక్రమ చర్యలు తీసుకొంటున్నారని నేను భయపడుతున్నాను ప్రభుత్వం వారి ఎత్తుగడలను గమనించి, వాటిని అరికట్టటానికి ఇంకా హెచ్చు బందోబస్తు చేయకపోతే అక్కడి ప్రజలు బాధపడవలసివస్తుంది కాబట్టి అందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

శ్రీ ఎన్. సంజీవరెడ్డి — అధ్యక్షా, ఆ గ్రామంలో అటువంటి సంఘటన జరగటం వాస్తవమే అది చాలా విచారకరమైన విషయము. గ్రామస్థులలో రెండు చీలికలు కలిగి ఒక రోజు కాదు, రెండుమూడు రోజులు- ఒకరికొకరు తన్నుకోవటం జరిగింది. నాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం- కొండయ్యగారు చెప్పినట్లు దెబ్బ తగిలినవారిని బండిలో వేసుకొని, ఆ బండి వెనుక కాన్‌స్టేబుల్ వెడుతుంటే, ఆ కాన్‌స్టేబుల్‌ను త్రోసి పారేసి, వారిని మళ్లీ తన్నినమాట నిజమే. అక్కడ ప్రతి దినము రౌడీచర్యలు జరుగుతున్నవి అక్కడ ఉన్న సబ్ ఇన్స్‌పెక్టర్, మిగతా ఉద్యోగస్థులు కొంచెం జాగ్రత్త పడిఉంటే ఇవి జరగకుండా ఉండేటట్లు చేయగలిగేవారు. కాని, వారు తగు జాగ్రత్త కనపరచలేదు అందువల్ల ఒకటి రెండు పర్యాయాలు అల్లర్లు జరగటం సంభవించింది. ఇప్పుడు అక్కడ ప్రశాంత

మైన వాతావరణం ఏర్పడింది. కొందరిపై కేసు పెట్టదలంచుకొన్నారు. కొందరు ఇంకా చిక్కలేదు 60 మంది కూలీ ఉద్యమం పేరుతో యీ అల్లరలో పాల్గొనటం విచారకరమైన విషయము. ఈ విషయంలో పోలీసులు దర్యాప్తు చేసి చర్యలు పుచ్చుకొంటున్నారు ఇప్పుడు అక్కడ ప్రశాంతమైన వాతావరణం ఏర్పడిందని చెబుతున్నాను.

GOVERNMENT BILL

THE ANDHRA PRADESH LAND REVENUE (ADDITIONAL ASSESSMENT) BILL, 1962 (AS REPORTED BY THE SELECT COMMITTEE).

Mr Speaker —Hon Members are aware that the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962 is before the House and it is in the second reading stage As all of you are aware, it is a very important Bill I feel that in the recent years no other taxation measure or any Bill has evoked so much of criticism and sensation in this State I am anxious to say a few words I know it is not proper for me to tell this House or to suggest to this House as to what it should do. But, all the same I feel it is my duty to appeal to all the Members of the House to consider this Bill very calmly and coolly and not give room for any kind of unpleasantness We are on the forty-third day of our sitting after we began this session, and I am proud and glad that all the Members have done admirably well It is not my opinion, it is the opinion of the public as well as the Members also. I would only appeal to all of you not to import heat, not to get excited, but consider this Bill calmly and coolly

I now call upon the hon Minister for Revenue to move for the second reading of the Bill.

The Minister for Revenue/ *Sri N Ramachandra Reddy*/—Mr Speaker, Sir, I beg to move.

"That the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962, as reported by the Select Committee, be read a second time."

Mr. Speaker :— Motion moved.

శ్రీ తెన్నేటి విశ్వనాథం — On a Point of Order, Sir. ఈ బిల్లు యిప్పుడు ఉన్న assessment కు అదనంగా శిస్తు వేయడంకోసం ఉద్దేశింపబడుతూ ఉన్నది ఇప్పుడు ఉన్న assessment వసూలు చేయడానికి సరైన శాసనం ఉన్నదా అనేది ప్రశ్న అలాంటి శాసనం ఏదీ లేదని మాకు తోస్తున్నది. మొన్న ప్రశ్నోత్తరాల సందర్భంలోనో Appropriation Bill సందర్భంలోనో ఒక Member యిది mention చేశారు పూర్వం బ్రిటిష్ గవర్నమెంటు ఉన్న రోజులలో, వాళ్ళయొక్క inherent power క్రింద, sovereign power క్రింద జబరదస్తీగా డబ్బు వసూలు చేస్తూ ఉండేవారు అదీగాక మనదేశంలో పన్ను యివ్వడం అనేది అలవాటు అయిపోయింది కాబట్టి యిచ్చుకుంటూ ఉన్నారు.

మనకు స్వతంత్రం వచ్చినతరువాత Sanction of Law లేకుండా constitution లో ఏ tax కూడా వసూలు చేయకూడదని ఉన్న provision తమకు విశదమే మొట్టమొదట ఇదివరకు ఉన్నటువంటి assessment ను legalise చేసుకోవడం అనేది ప్రథమ విధి ఈ బిల్లులో అటువంటి clause ఏమి లేదు అసలు assessment కే legal sanction లేనప్పుడు additional assessment బిల్లు తేవడం అనేది చెల్లదు. Constitution కు విరుద్ధం, Law కు విరుద్ధం అని నా Point of Order.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) — ప్రస్తుతం భూమిమీద పన్ను వసూలు చేసేందుకు ప్రత్యేక చట్టం ఉన్నదా లేదా అనే ప్రశ్న విశ్వనాథం గారు raise చేశారు ప్రస్తుతం జరుగుతున్న వసూళ్ళకు న్యాయశాస్త్ర సంబంధమైన validity ఉన్నదా లేదా అనేది మన చర్చనీయాంశం కానే కాదు మనదగ్గర ఉన్న అంశం క్రొత్తగా వసూలు చేయబోతున్న పన్నులు, దానికి సంబంధించిన చట్టం. ప్రస్తుతం చేస్తున్న పని గతంలో చేసినదానికి ఆధారాలు ఏమిటి అనేది పరిశీలన చేయడంకాదు. కాబట్టి యిప్పుడు ఈ Point of Order araise కాదు. ఇందులో Point of Order లేదు అని మనవిచేస్తున్నాను

Mr. Speaker — Let me hear the hon. Minister.

Sri N Ramachandra Reddy — Shall I begin the discussion, or shall I clarify the point raised by Sri Tennetti Viswanatham ? ఇప్పుడు ఉన్న assessment ను వసూలుచేయడానికే legal sanction లేదు. Additional assessment వసూలు చేసేందుకు బిల్లు తీసుకురావడం న్యాయసమ్మతంకాదని విశ్వనాథంగారు Point of Order raise చేసినారు. అది వాస్తవంకాదు. తెలంగాణా ప్రాంతంలో Hyderabad Land Revenue Act ను అనుసరించి శిస్తు వసూలు జరుగుతున్నది ఆంధ్ర ప్రాంతంలో Board Standing Orders ఉన్నాయి వాటిని అనుసరించి యిప్పుడు ఉన్న శిస్తు వసూలుచేయడం జరుగుతున్నది వీటిని యిదివరకు High Court లో challenge చేయడం జరిగింది. Challenge చేసిన తరువాత వసూలు చేయడానికి ప్రభుత్వానికి హక్కు ఉన్నదని, అటువంటి నిర్ణయాలు యిదివరకు జరిగాయి. కనుక యిప్పుడు వారు చెప్పినదానిలో relevancy లేదని మనవిచేస్తున్నాను

శ్రీ తెన్నేటి విశ్వనాథం —High Court ruling ఎప్పటిదో తెలవిస్తారా

Sri N Ramachandra Reddy .— I will place it (on the Table of the House) afterwards

Sri Tenneti Viswanatham·— ఈPoint of Order మీద ruling చెప్పు ఇవ్వండి.

Mr Speaker — I am prepared to give my ruling even now. Too late in the day a doubt has arisen in the mind of Sri Tenneti Viswanatham Mr. Viswana ham, you were yourself the Finance Minister for some time, I do not know whether this doubt crept in your mind at that time, ... I think, there is an Act called the Land Revenue

Recovery Act. It is for the first time that you (Sri Tennti Viswanatham) are raising this point on the floor of the House. I do not think it is necessary ..

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—మీరు చెప్పేముందు నన్ను మాట్లాడనివ్వండి. Hyderabad విషయమై right అయి ఉంటుంది. నేను కొంచెం wide గా చెప్పి ఉంటాను. మనకు Board Standing Orders తప్ప ఏమిలేదని మంత్రిగారు కూడ ఒప్పుకున్నారు Too late in the day అంటే—Point of Order కు ఎప్పుడూ కూడ too late లేదు. కొన్నాళ్ళ క్రిందట నేను ఉన్నప్పుడు అనుమానం పుట్టలేదా అంటే—అప్పుడు పుట్టింది. దానిని సవరించే సమయంవరకు మేము అక్కడ ఉండడానికి అధికారం లేకపోయింది. ఉన్నట్లయితే అప్పుడే చేస్తాము. High Court decision ఉంటే—అది చూసి చెప్పడానికి అయినా అవకాశం యివ్వండి.

Mr. Speaker:—I am ruling it out of order. The point is whether there is any Act empowering the Government to collect taxes That was the point raised by Sri Viswanatham. That was what I recollect.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— 5 రోజులవరకు మనం ఉంటున్నాము. Select Committee లో amendments చేసిన తరువాత క్రొత్తరూపం వచ్చినది. ఇదివరకు ఉన్నటువంటి water sources classification, మరొక schedule classification వచ్చినది అందుచేత ఈ రోజు అంతా general discussion కు అవకాశం యిచ్చి రేపు clause by cluase తీసుకోవలసిందని ప్రార్థిస్తున్నాను.

Mr Speaker:— So far as this Bill is concerned, we are sitting this afternoon, tomorrow morning, tomorrow evening, morning on 1st August, 2nd evening and also on the evening of the Third. There will be ample scope for discussion, and there is no other work on the agenda except this I am prepared to give as much time as possible for discussion The only thing is that Members should confine themselves to the recitals in the Select Committee Report. That is what the Rule says, not a general discussion. We had general discussion at the first reading stage.

Sri T. Nagi Reddy (Putlur):— When once the Bill comes back and the Select Committee has not taken into consideration the various points that have been raised both in general and in particular in the formulation of the clauses in the Bill quite naturally both types of arguments will have to be raised as to how this Bill in its entirety and also in its particular aspect is not only proper but also very harmful.

Mr Speaker:— Rule 128 of the Assembly Rules says., with reference to the scope of debate on the report of the Select Committee, that the debate on a motion that the Bill as reported by the Select Committee be read a second time shall be confined to consideration of the report of the Select Committee and the matter referred to in that report or any alternative suggestionts consistent with the principle of the Bill That means, the scope is the same as the one for the debate during the second reading stage.

Sri T Nagi Reddy :— My point is this; దానిలో కొన్ని clauses ఉన్నాయి. పేదవారిని మినహాయింపుచేయాలి అనే అభిప్రాయాన్ని అందులో చేర్చాలి. అవి clauses లో అయినా కావచ్చు. General discussion లో అయినా కావచ్చు. ఎందుకుగాను అనేటటువంటి విషయాన్ని చర్చించేటప్పుడు - Quite naturally we will have to be on the brink of the general discussion and the particular discussion, and the general discussion cannot so easily be avoided when we give reasons as to why a particular thing should be done in connection with a particular clause or section. Therefore, it is very dangerous .....

Mr. Speaker — I realise your difficulty. It is also difficult for me to draw a line and say that you should speak only thus far and should not proceed beyond that I am only appealing to the Members to bear this rule in mind while speaking

శ్రీ జి లచ్చన్న —అధ్యక్షా, నాదొక మనవి. సెలెక్టు కమిటీనుండి పూర్తిగా బేసిస్ కూడా మారిపోయి బిల్లు వచ్చినప్పుడు, దానిపై సభ్యులు మాట్లాడుతున్నప్పుడు 'జనరల్ గా మాట్లాడుతున్నారు' అని interpret చేయడానికి అవకాశము వుంటుందా? ఇప్పుడు వచ్చిన బిల్లులో తరాలయొక్క బేసిస్ మారిపోయింది. పల్లపు భూములను మూడు తరాలుగా మార్చారు. అంతకు ముందు విషయాలుకూడా యిప్పుడు చెప్పవలసి వస్తుంది. అందువల్ల 'జనరల్ గా మాట్లాడుతున్నారు' అని అనడానికి అవకాశం వుండదని మనవి జేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ —నాగిరెడ్డిగారు అడిగినప్పుడు యీ విషయాన్నిగూర్చి చెప్పాను. గౌరవ సభ్యులు ఏది మాట్లాడవలయును, ఏది మాట్లాడకూడదు అనే విషయంలో ఒక లైను గీసి యిది మాట్లాడవలయును, యిది మాట్లాడ కూడదు అని చెప్పడం సాధ్యంకాదు. కాని, దీనిని దృష్టిలో పెట్టుకుని మాట్లాడమని మాత్రం మనవిజేశాను

శ్రీ తెన్నేటి విశ్వనాథం — నేను యిప్పుడొక సవరణ పంపించాను. వారు move చేసి, ఉపన్యసించిన తరువాత ఆ సవరణ ప్రతిపాదిస్తూ మాట్లాడ డానికి నాకు అవకాశముంటుంది.

Mr Speaker —I have been pointing out on a number of occasions that the rules are not happily worded Now, there is no scope for sending your amendments at this stage

There is no scope for any Member except the Member in charge of the Bill to move that the Bill should be referred to a Select Committee or that it should be circulated for eliciting public opinion It is only this morning that I went through the rules Rule 106 of our Rules says

"No motion that a Bill be read or be passed shall be made by any member other than the member-in-charge of the Bill and no motion that a Bill be referred to a Select Committee of the Assembly or be circulated for the purpose of eliciting opinion thereon shall be made by any member other than the member-in-charge . ".

The hon Minister may move a motion that it should be referred to a Select Committee, and to that motion of the Minister, who is the member-in-charge of the Bill, any other member can move an amendment

Sri T Nagi Reddy —The hon Minister has moved the motion that the Bill be read a second time Therefore, this motion can have amendments given to it Instead of reading the Bill a second time now and passing it immediately here, we can send it back to the Select Committee either by giving them directions as to what they should do or without any particular directions asking them to reconsider the Bill again There are two ways .

Mr Speaker —I am mistaken Rule 127 is clear Under that rule, any member has got a right, and so the amendment can be moved. Rule 127 (2) says that ' if the member-in-charge moves that the Bill as reported by the Select Committee be read a second time any member may move as an amendment that the Bill be recommitted or be circulated or recirculated for the purpose of obtaining opinion or further opinion thereon So under Rule 127, sub-clause (2), provision is there

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —అధ్యక్షా, ఈ అడిషనల్ అసెస్‌మెంట్ బిల్లు చాలా ముఖ్యమైనదని తాముకూడా సెలవిచ్చారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —On a Point of Order Sir. చాలా మంది సభ్యులకు యింగ్లీషులో కంటె తెలుగులో చదివితే బాగా అర్థమవుతుంది. ఆ కాపీలు యిప్పుడే circulate అయినాయి. అందువలన యీ బిల్లును తెలుగులో చదువుకోవడానికి మాకు అవకాశం యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఇంకా అమెండుమెంట్సుకూడా యివ్వవలసివుంది అందువల్ల యీ రోజున దీనిని వాయిదా వేయవలసిందిగా కోరుతున్నాను.

Mr. Speaker —I am sorry. I cannot comply with your request. You have full three days. To-day, tomorrow and day-after tomorrow, you can go through it.

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి.—ఈ బిల్లును యీసభముందు ప్రవేశపెట్టినప్పుడే యీబిల్లుయొక్క ముఖ్యోద్దేశాలను, మూడవ ప్రణాళికను అమలు పరుచుకోవడానికిగాను మన ఆర్థిక పరిస్థితిని బాగుచేసుకోవలసివుందని, అందువలన కొత్త పన్నులు వేయవలసి వస్తుందని మనవిచేశాను. దీనిని అనుసరించి

సెలెక్టు కమిటీని వేసుకున్నాం ఆ సెలెక్టు కమిటీలో మంత్రులు, అన్ని పార్టీలకు చెందిననాయకులు, అనుభవజ్ఞులు వున్నారు. సెలెక్టు కమిటీ కూలంకషంగా విషయాలన్నీ పరిశీలించి తన రిపోర్టును యీ సభముందు ప్రవేశపెట్టింది. ఇదివరకు వచ్చిన రిపోర్టులను, అనంతరామన్ కమిటీ రిపోర్టును, టాక్సేషన్ ఎంక్వయిరీ కమిటీ రిపోర్టును, సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టును దృష్టిలో పెట్టుకుని దీర్ఘంగా ఆలోచించడం జరిగింది ప్రశాంత వాతావరణంలో చర్చలు జరిగాయి ముందుగా నేను సెలెక్టు కమిటీలోపనిచేసిన గౌరవసభ్యులు ముఖ్యంగా ప్రతిపక్షనాయకులు సుందరయ్యగారు

ప్రభుత్వంతో సహకరించిచేయూతనిచ్చినందుకువారికిఅభినందనలుతెలుపుతున్నాను. మొదటిసమావేశంలో ప్రతిపక్షనాయకులు, యితర పార్టీలకు చెందిన నాయకులు, తమకు యింకా భోగట్టా అవసరమని చెప్పారు దానిగూర్చి రెవిన్యూబోర్డువారు, రెవిన్యూ డిపార్టుమెంటువారు రాత్రింబగళ్లు కష్టపడి జిల్లాలకు స్పెషల్ మెసెంజర్స్ పంపించి, కావలసినసమాచారాన్ని అందజేయడానికి ప్రయత్నించారు. ప్రత్యేకంగా రెవిన్యూ సెక్రెటేరియట్‌కు, బోర్డుకు, జిల్లా అధికార్లకు నేను యీ సందర్భంలో నా కృతజ్ఞత తెలియజేస్తున్నాను. చాలా శ్రమపడి ఎంతో భోగట్టా సేకరించడం జరిగింది మునుముందు దానినంతా ఒక వాల్యూమ్‌గా ప్రచురిస్తే రిఫరెన్స్‌కు వుపయోగపడుతుంది ఆరు సమావేశాలలో సెలెక్టు కమిటీ క్షుణ్ణంగా చర్చించి ఒక నిర్ణయానికి వచ్చింది ఆ రిపోర్టు యిప్పుడు యీ సభముందు వుంది దీనిలో ప్రతిపక్ష నాయకులు, ప్రతిపక్షానికి సంబంధించిన యితర ముఖ్యులుకూడా note of dissent యివ్వడం జరిగింది వివిధ రాజకీయ పార్టీలకు చెందినవారికి వివిధ అభిప్రాయాలు వుండడం సహజం. దానిననుసరించే వారు note of dissent యిచ్చివుంటారు

ఈ పన్నుల సందర్భంలో రైతుల శ్రేయస్సుగురించి ఆలోచించేటప్పుడు, ప్రతిపక్ష నాయకులతో కూడా కలిసి రైతులపై మోయలేని భారం వేస్తున్నామా లేదా అనేవిషయం చర్చించాము. ప్రభుత్వం అన్నివిషయాలుకూడ ఆలోచించింది. రైతుల శ్రేయస్సే దేశశ్రేయస్సని ప్రభుత్వానికి తెలియక పోలేదు రైతే దేశానికి వెన్నుముకన్న విషయం ప్రభుత్వానికి తెలియకపోలేదు. రైతులపై మోయలేని భారంవేస్తే క్రుంగిపోతారనే విషయంకూడ తెలుసు కాబట్టి ఎంత భారం వేస్తే బాగుంటుందో ఆలోచించి దీర్ఘంగా చర్చల అనంతరం నిర్ణయాలు తీసుకోవడం జరిగింది మొదట ప్రవేశపెట్టిన బిల్లును, సెలక్టు కమిటీనుంచి వచ్చిన బిల్లును—రెంటినీ పోల్చిచూస్తే చాలా తేడా యిచ్చాయి Clause by clause discussion వచ్చినప్పుడు నేను వివరాలు మనవిచేస్తాను మాగాణి ప్రాంతాలకు ఏవిధంగా concession యివ్వాలి, మెట్ట ప్రాంతాలకు ఏవిధంగా యివ్వాలి ఏ ప్రాంతంలో ఏవిధంగా వుపయోగపడుతుంది అనే విషయాలన్నీకూడ స్పష్టం చేయబడ్డాయి సెలక్టు కమిటీనుంచి వచ్చిన బిల్లుపై గౌరవ సభ్యుల అభిప్రాయాలు వెలిబుచ్చడానికి అవకాశంవుంది. మరల ఎక్కడైనా మార్పులు అవసరం వుంటే చేసుకోడానికి అవకాశం లేకపోలేదు. చాల ప్రశాంత వాతావరణంలో చర్చలు జరుగుతున్నాయని తామే సెలవిచ్చారు Concrete suggestions వుంటే clause by clause discussion వచ్చినప్పుడు చెప్పడానికి గౌరవ సభ్యులకు అవకాశంవుంది చాలమంది గౌరవ సభ్యులు తమ మొదటి భాషణలో యిది చాల complicated Bill అని చెబుతూ వచ్చారు. Simplify చేయడానికీ, భారం తగ్గించడానికీ ప్రభుత్వం చాలవరకు ప్రయత్నం చేసింది అయితే, ప్రభుత్వం కొన్ని principles మాత్రం ఒప్పుకోక తప్పదు Taxation existing structure సక్రమంగా వున్నదా, లేదా పూర్వం జరిగిన

settlements, resettlements, classification, reclassification, కొత్తగా వచ్చిన ప్రాజెక్టులు యివన్నీ దృష్టిలో పెట్టుకొని ఏ భూమి ఏ తరగానికి చెందినదీ fertility ఎంత వున్నది, గత 20, 30 ఏండ్లనుండి fertility ఏవిధంగా మారుతూ వచ్చింది అనేదికూడ ఆలోచిస్తే మరిలా సర్వే సెటిల్మెంటులు జరిపి చేస్తే న్యాయంగా వుంటుందనే principle ను నేనుకూడ అంగీకరిస్తాను. దీనికేమీ ఆక్షేపణలేదు. కాని యిదంతా చేయాలంటే ఆచరణలో కొన్ని చిక్కులు న్నాయి. Taxation Enquiry Committee రిపోర్టులోను, అసెంబ్లీ రాయల్ కమిటీ రిపోర్టులోను కూడ settlements యిప్పుడు యిట్లే చేయాలంటే ఎంత కాలం పట్టుతుందో, ఎంత డబ్బు వెచ్చించడం జరుగుతుందో చెప్పి, యిది యిప్పుడు కష్టతరమైన విషయమని సెలవిచ్చారు Existing prices, fluctuations of prices ను దృష్టిలో పెట్టుకొని classification ను 5-10 ఏండ్లకొకసారి రెవ్యూ చేసుకోడానికి, రివిజన్ చేసుకోడానికి అవకాశం వుంటుంది. కాని యిప్పుడు resettlements, reclassifications జరపాలంటే చిక్కులున్నాయని వారి రిపోర్టులలో స్పష్టంగా చెప్పబడింది. మూడవ ప్రణాళికను ముందుకు కొనసాగించాలి, గ్రామాలలోని రైతుల పరిస్థితి బాగుచేయాలి, యింకా హెచ్చు సౌకర్యాలు కలుగజేయాలి, విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలి, నూతన పద్ధతుల ప్రకారం వ్యవసాయం చేయడానికి నవీన పనిముట్లు అందజేయాలి, మేలురకం విత్తనాలు తయారుచేసుకోడానికి సౌకర్యాలు కలుగచేయాలి అన్నప్పుడు ప్రభుత్వానికి ఆర్థిక స్తోమత కూడ వుండాలి. యింకా హెచ్చు ఆర్థిక స్తోమత వుంటేనే యీ కార్యక్రమాలన్నీ హెచ్చుగా సాగించడానికి వీలవుతుంది. ప్రణాళికా లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని, పన్నులు అక్కరలేదు అని చేతులు ముడుచుకొని కూర్చుంటే కార్యక్రమాలు కొనసాగించడానికి అవకాశం లేదు. పన్నులు యివ్వాలంటే మానవునిలో అసంతృప్తి వుండడం సహజం. రు 1-00 యిచ్చేవానికి రు. 1-25 గాని 2-00 గాని యివ్వాలంటె మనసుకు బాధకల్గుతోందనే విషయం ప్రభుత్వానికి తెలియక పోలేదు మనసుకు కష్టంకలిగినా కార్యక్రమం ముందుకుకొనసాగాలి. రైతులకు యిప్పుడు ఎన్నోరకాల అప్పులు యిస్తున్నాము. ఇంకా ఎక్కువగా యివ్వాలనేది ప్రభుత్వం ఆలోచన ఈడబ్బు ఏ సంజీవరెడ్డిగారి ఖజానాలోకో ఎక్కడికో పోయేదికాదు. ప్రభుత్వం వసూలు చేసిన డబ్బు తప్పకుండా మరలా రైతులకు హెచ్చు సౌకర్యాలు కలిగించడానికే వస్తుంది కాబట్టి నిష్పక్షపాత దృష్టితో రైతులకు ఎంత బాధ్యతవేయాలో ఆలోచించి యీనిర్ణయాలు తీసుకొన్నామని మనవిచేస్తున్నాను. మొదట యీ బిల్లులో మెట్టభూములకు సంబంధించి నంతవరకు 100 కి 100 పాళ్ళు హెచ్చించాలి. ఎకరానికి రూపాయికంటే తక్కువ వుండకూడదు అని ఏర్పాటుచేయడం జరిగినది. కాని, Select Committee లో ఆలోచనచేసిన తరువాత కొన్ని concessions యివ్వడం జరిగింది. ఆంధ్ర ప్రాంతంలో దాదాపు 30-40 సంవత్సరాల క్రితం settlements అయ్యాయి. అప్పటినుంచీ పరిస్థితులు మారాయి. దీనిల్లోని objects

and reasons లో భూముల విలువ పెరిగింది అనేదానిని గురించి కొన్ని వార్తా పత్రికలు, గౌరవ సభ్యులుకూడ ఆక్షేపణకరంగా చెబుతున్నారు. భూముల ధరలు పెరిగాయికాని నికరాదాయంలో మార్పురాలేదు, cost of cultivation పెరిగిందని కొంతమంది గౌరవసభ్యులు సెలక్టు కమిటీలోనూ, యిక్కడా చెబుతూనే వచ్చారు. ఇవన్నీ ప్రభుత్వం ఆలోచించకపోలేదు. Cost of cultivation పెరిగిన మాట వాస్తవమే. భూముల విలువ పెరిగిన మాటకూడ వాస్తవమే. Fertility of the soil కూడ improve అయింది. Manures ఉపయోగిస్తున్నారు, పంటలు హెచ్చు అయినాయి. సీలింగు బిల్లు వచ్చి, పర్యటన చేసినప్పుడు ఎంతో మంది సాక్ష్యాలు యిచ్చారు. నికరాదాయాన్నిబట్టి పన్నులో కొంత enhancement చేయడంలో న్యాయం వున్నదని ఒప్పుకోక తప్పదు బిల్లు వచ్చింది, దీనిని వ్యతిరేకించాలనే అభిప్రాయం కొంత మందికి వుంటే వుండవచ్చుగాని వాస్తవంగా విచారిస్తే ప్రణాళిక కొనసాగాలంటే తప్పకుండా కొంత పన్నులభారం మోయవలసి వుంటుంది ఒక్క వ్యవసాయం పైననే వేయాలని కాదు ఆర్థిక మంత్రిగారు యిదివరకే చెప్పారు. ఇతర sources ను tax చేయడానికికూడ ఏర్పాటు జరుగుతోంది. Taxation of Non-Agricultural lands Bill రాబోతోంది. మాగాణి భూములకు సంబంధించి 1 రూపాయి minimum వుండాలని మొదట అనుకున్నాము, సెలక్టు కమిటీలో ఆలోచించిన తరువాత ½ రూపాయి చేస్తే బాగుంటుందని ఆవిధంగా తగ్గించాము. పేద భూములు drought conditions వుండే భూములు వున్నాయి. అక్కడ ½ రూపాయికి మించకూడదని నిర్ణయం తీసుకున్నాము. 100 % increase అనే దానిని తగ్గించి 75 % పెట్టితే బాగుంటుందని ఆ మార్పు తేవడం జరిగింది దీనివల్ల కొంత relief రావడానికి అవకాశం వచ్చింది. ఇప్పుడు 5 అణాలకంటే తక్కువవున్న భూములు దాదాపు 75 లక్షల ఎకరాలున్నాయి. వీరందరికి relief వస్తుంది. Per centage లో కూడ తగ్గింది కనుక తప్పకుండా relief వస్తుందని మనవిచేస్తాను. మాగాణి భూములకు సంబంధించి మొదటి బిల్లులో కొన్ని categories ఏర్పాటు చేసుకున్నాము. Water sources ఎట్లా వున్నాయో — 3 నెలలకంటే తక్కువ నీటి సరఫరా చేసే చెరువులు, 3-5 నెలలు నీరు సరఫరా చేసే చెరువులు, 5-8 నెలలు సరఫరా చేసే చెరువులు ఆ పైన వుండే చెరువులు—మొత్తం రిపోర్టు కావాలని సెలక్టు కమిటీలో కోరినారు ఈ సమాచారమంతా గౌరవ సభ్యులకు అందజేయబడింది. Library లో కూడా కొన్ని copies పెట్టడం జరిగింది. గౌరవ సభ్యులు వివరాలు కావాలంటే చూచుకోడానికి వీలుంటుంది.

(Mr Deputy Speaker in the Chair)

అయితే యిదివరకు ఉన్న classifications ప్రకారం minimum రు. 20 లు maximum రు 28 లు వరకు ఉంటే బాగుంటుందని మొదట బిల్లులో ఏర్పాటు చేసుకున్నాము. అది కూడా చాలా భారం అని సభ్యులు సెలక్టు కమిటీలో ఆలోచన చేయడం జరిగింది. దానిని కొంత అయినా తగ్గించడం బాగుంటుందని

సూచనలు వచ్చాయి దానిని అనుసరించి maximum రు 28 అను రు 26 లు వరకు తగ్గించడం జరిగింది, minimum లో మార్పు లేదు దానికి వేరే కారణాలు మనవిచేస్తాను. మొదటి బిల్లు ప్రకారం classification of sources Major and Medium Irrigation Works చేటికైతే capital and revenue works maintain చేస్తున్నారో వాటిని మొదటి category లో చేర్చుకున్నాము ఆంధ్ర ప్రాంతంలో సెక్షన్ 4 ప్రకారం యిదివరకు కలెక్టర్లు notify చేసిన sources ను class I లో చేర్చుకోవడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో అటువంటి classification ఇంతవరకు లేకుండ, Enabling provision పెట్టి కలెక్టర్లకు అధికారం ఇచ్చి వారు notify చేసిన తరువాత మొదటి classification లో చేర్చుకోడానికి ప్రథమంలో ఏర్పాటు చేసుకున్న బిల్లులో ఉంది. దానిని పూర్తిగా ఆలోచించిన తరువాత సభ్యులు చర్చించుకున్న తరువాత సెక్షన్ నాలుగు ప్రకారం కలెక్టర్లు notify చేయడంలో చాలా చిక్కువస్తుంది, రైతులపై హెచ్చుభారం పడుతుంది చిన్న చిన్న చెరువులు ఉన్నాయి, దానిని అనుసరించి first category లో ఎక్కడ assured water supply ఉండి కనీసం long term paddy crop అయినా raise చేయడానికి అవకాశం ఉండాలని, ఈ discretionary power వారికి యిస్తే ఏ విధంగా ఉపయోగిస్తారో అని అనుమానం వెలిబుచ్చడం జరిగింది. ఇపుడు 69 sources ను షెడ్యూలులో చేర్చాము వాటిని స్థిమితంగా ఏర్పాటు చేసుకున్నాము. రు 20 లు, రు 29 లు క్రింద వచ్చేవి 69 sources ఉన్నాయి ఎక్కడ capital and revenue accounts maintain చేసారో assured water supply ఎక్కడ ఉందో గోదావరి, పెన్నారు, తుంగభద్ర, కె సి కెనాల్, రాజోలిబండ, నిజాంసాగర్, మూసి వంటి పెద్ద ప్రాజెక్టులనే ఇందులో చేర్చడం జరిగింది కేవలం చిన్నచెరువులకే రు 20 లు పెంచాలని ఆలోచన చేయలేదు ఎంత relief కావాలో అంతాదానికి రావడం జరిగింది.

శ్రీ టి నాగిరెడ్డి —చెన్నరాజస్వామిగుడి ప్రాజెక్టుక్రింద ఎన్ని ఎకరాలకు పారుతుంది ? చిన్న చెరువులు లేవు అన్నారు కాబట్టి అడుగుతున్నాను. దాని క్రింద 50 ఎకరాలకంటె ఎక్కువ పారడం లేదని మనవిచేసుకుంటున్నాను. విచారించండి ! ఇటువంటివి యింకా ఏమైనా ఉన్నాయేమో కూడా విచారించుకుంటే మంచిది

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —ప్రతి source కు దాని capital expenditure ఎంత, ఆయకట్టు ఎంత develop అయినది, ఎంత గిట్టుతోంది — అంతా సమాచారం ఉంది. చెన్నరాజస్వామిగుడి ప్రాజెక్టేకాదు, మిగతా అన్ని sources కు information నా వద్ద వుంది. I will place before the House, I have no objection I have got all that information. షెడ్యూలులో ఇచ్చినవి 69 sources కాదు, 79 sources—I am sorry. ఈ 79 sources class I cate gory లో వస్తున్నాయి. మొదటి బిల్లులో అనుకున్నట్లే అయితే ఒక్కొక్క జిల్లాలో దాదాపు 1100, 1200, 700 ఈ రకంగా class I క్రింద

వచ్చే sources ఉండేవి. సెలక్టు కమిటీ రిపోర్టు ప్రకారం అవన్నీ తీసివేయడం జరిగింది అందువల్ల చిన్న చిన్న tanks కు చాలా వరకు relief రావడం జరిగింది. Minimum, maximum రూ 20 లు-రూ. 26 లు పెట్టుకోవడంవల్ల relief చాలా వరకు వస్తుందని మనం భావించడానికి అవకాశం ఉంది చాలా మంది సభ్యులు భాషణ చేయడంలో assured water supply ఉన్న చోట ఒక బస్తా అయినా ఇస్తే సరిపోదా అని సెలవిచ్చారు. There is some justification for enhancement because there is assured water supply, క్రొత్తగా ఏర్పాటు చేసుకున్న ప్రాజెక్టుల క్రింద కూడా water rate రూ 15 లు ఏర్పాటు చేసుకున్నాము. అటువంటపుడు గోదావరి, నిజాంసాగరు ప్రాజెక్టుల క్రింద వాటి కంటె తక్కువ ఉండాలంటే ఏమి న్యాయమో ఆలోచించాలి. క్రొత్తగా ఏర్పాటు చేసుకున్న ప్రాజెక్టుల క్రింద water rate రూ. 15 లు plus dry rate ఉంటూంటే assured water supply ఉంటే గోదావరి, కృష్ణా, పెన్నారు, నిజాంసాగరువంటి చోట్ల రూ. 20 లు పెట్టుకుంటే హెచ్చుభారం వేసినట్లు అవుతోందా అని ఆలోచించవలసి ఉంది That is wy there is justification for eving at the rate of all the Rs. 20 maximum not exceeding Rs. 26,ఈ సవరణను సెలక్టుకమిటీలో ఒప్పుకోవడం జరిగింది మూడవక్లాసిఫికేషన్ గురించి మనవిచేసి రెండవక్లాసిఫికేషన్‌కు వస్తాను మూడవక్లాసిఫికేషన్ ఇదివరకులేకుండె. సెలక్టుకమిటీ స్టేజ్‌లో మరికొన్ని సూచనలు ఇవ్వబడ్డాయి దానిని అనుసరించి ఏ ఏ చిన్న చిన్న చెరువులలో నీరు సక్రమంగా రాలేదో అక్కడ చిన్న రైతులపై హెచ్చు భారం పడుతుందని సెలక్టు కమిటీలో ఆలోచన చేయడం జరిగింది చిన్న చెరువులకు, కుంటలను రూ 9 లు, రూ. 15 లు వేస్తే కష్టం అవుతుంది క్లాసు I లో notify కాని చిన్న sources కు వేరే క్లాసు సృష్టిస్తే బాగుంటుందని ఏర్పాటు చేయడం జరిగింది. దానికి minimum రూ 6 లు, maximum రూ. 12 లు పెట్టడం జరిగింది. 20 ఎకరాలు తక్కువ ఆయకట్టు ఉన్నవాటికే ఇది వర్తిస్తుంది దీనివల్ల 20 ఎకరాలులోపు ఆయకట్టు ఉండే చిన్ననీటి వనరులకు relief కలుగుతుంది. అటువంటివి రాష్ట్రంలో 35 వేలు చెరువులు ఉన్నాయన్నట్లు జ్ఞాపకం వాటిక్రింద ఉన్న భూములకు రూ. 12 లు మించకూడదని, రూ 6 లు minimum అని ఏర్పాటు చేసుకున్నాము మొదటి షెడ్యూలులో రాకుండా, 20 ఎకరాలలోపుగా ఉన్న చెరువుల క్రింద రాకుండా ఉన్న వాటిని రెండవ classification గా ఏర్పాటు చేసి minimum రూ 9 లు, maximum రు 15 లు ఏర్పాటు చేసుకున్నాము. ఈ విధంగా classification జరిగిన తరువాత చిన్న రైతులకు precarious sources క్రింద ఉన్నవారికి relief రావడం జరిగిందని మనవిచేస్తున్నాను 100 % increase అవుతుందనే మాట వలన ఆందోళన పడవలసిన అవసరంలేదని బిల్లును ప్రతిపాదించి నప్పుడే చెప్పాను. ఇది వరకే 1957లోనే 37½ % వరకు increase చేయడం జరిగింది. దానిని కూడా కలుపుకునే 100 % increase, Original settlement rates పైననే కాని existing

rates పైన కాదని స్పష్టంచేసాము. 100% increase అనేశబ్దాన్ని బట్టికాక actual effect ఎంత ఉంటుందో చూచి దానిని బట్టి నిర్ణయానికి వస్తే బాగుంటుంది. Accounts లో సౌలభ్యంగా ఉండడంకోసం 100% increase అనేమాట వాడడం తటస్థించింది. ఎక్కడైనా ఒక్కొక్క సందర్భంలో 100% increase రావచ్చు. కాని అన్ని భూములపై 100% increase నిప్పుడుండా పడుతుందని చెప్పడానికి ఆస్కారంలేదు. అయితే ఆరు రూపాయలు minimum 12 రూపాయలు maximum పెట్టినదానికి మాత్రం 100% పెట్టలేదు. దానికి 50% increase పెట్టుకున్నాం. అందువల్ల lower strata కి హెచ్చుగా relief రావడానికి అవకాశముంది. 100% increase లేదు. మొదటి category కి 100% increase అంటే క్రొత్త ప్రాజెక్టులకు 15 రూపాయలు water rate వేసినప్పుడు కొంత న్యాయం ఉందని యిప్పుడే మనవిచేశాను. కనుక యివన్నీ దృష్టిలో ఉంచుకొని 9 రూపాయలు minimum, 15 రూపాయలు maximum వేయడంవల్ల తెలంగాణా ప్రాంతలో కొంతవరకు తగ్గిపోవడానికి అవకాశం ఉంది. ఇదివరకు కొన్ని చెరువులకు 16 రూపాయలనుంచి 18 రూపాయల వరకు ఉన్నవి పూర్తిగా తగ్గిపోడానికి అవకాశం ఉంది 15 రూపాయలకు దిగడానికి ఆస్కారం కల్పించబడినది. ఇదివరకు overburden అయిన taxation హెచ్చుగా ఉందని rationalization సిద్ధాంతాన్ని దృష్టిలో ఉంచుకొని inequities తగ్గించాలనే ఉద్దేశ్యంతో maximum పెట్టడం జరిగింది 100%, 50% పెట్టుకుంటే చాల భారం పడుతుందనే ఆలోచన చేసినతరువాతనే maximum ceiling ఏర్పాటు చేయడం జరిగింది

శ్రీ కె. ఎల్. నరసింహారావు —మంత్రిగారు maximum ceiling పెట్టారని, additional assessment పడ్డదాని మీద దానిని కలుపుకొని పాత శిస్తుతో సహా ఎంతవుతుందో అది యిదివరకు చెల్లించేదానికంటే తగ్గుతుందని ఏ క్లాజు ద్వారా చెప్పగలరు అనేది చర్చనీయం. ఎక్కడా అట్లాంటిది లేదు. Additional assessment వద్ద సర్వేనంబర్లు మాత్రమే యిదవరకున్న assessment కి కలుపుకొని maximum ceiling వరకు ఉంటుందని ఉంది తప్ప additional assessment పడని దానికి మాత్రం తగ్గుతుందని ఎక్కడా లేదు.

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి:—ఆ క్లాజు వచ్చినప్పుడు గౌరవసభ్యులు amendment యిస్తే legal aspects ఆలోచించవచ్చు.

If there is any flaw, the hon. Member is of course at liberty to bring an amendment.

Sri T. Nagi Reddy—Will not the Government come forward with an amendment because the legal department is there for consultation? It is easier for the legal department to do so.

Sri N Ramachandra Reddy—We think that it is already covered; that is why we are not giving an amendment. If hon. Members feel that it is not covered they may give an amendment, but in regard to the intention of the Government I am clarifying అయితే కొన్ని తెలంగాణా

ప్రాంతములలో తగ్గడానికి కూడా అవకాశముంది. 16 రూపాయల నుంచి 18 రూపాయలవరకు హెచ్చుగా ఉన్నది, precarious sources 10 ఎకరాలు 5 ఎకరాలు ఉన్నవి. వాటికి 18 రూపాయల నుంచి 20 రూపాయల వరకు ఉన్నవి. అవన్నీ 15 రూపాయలకు తగ్గడానికి అవకాశం ఉంది. కనుక rationalization అనే సిద్ధాంతం అనుసరించి చాలవరకు effect లోకి తీసుకువచ్చిన వారం అవుతాము ఆంధ్ర ప్రాంతంలో irrigated dry, water rate, dry rate ను split up చేసి ఉన్నాం వాటిని అనుసరించి యీ బిల్లుకు సంబంధించినది కాక పోయినా కొంతమంది సెలెక్టు కమిటీలో raise చేసినారు కనుక ఆ వివరాలు యిదివరకే మనవి చేశాను 15 రూపాయల కంటె maximum కాకుండా దాన్ని ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం యిదివరకే ప్రకటించింది. దానికి సంబంధంలేక పోయినప్పటికీ సూచనలను యివ్వడానికి అభ్యంతరం లేదు. అయితే అన్నిటికంటె ముఖ్యం, surcharge, commercial crops పైన taxation గురించి యిదివరకున్న వాటిలో చాల anomalies ఉన్నాయి, గ్రామోద్యోగులు 10 ఎకరాలుంటే 5 ఎకరాలు వ్రాసే అవకాశం ఉంది, అటువంటిది ఉండకూడదు అనే విషయం ఆలోచన చేసుకుని specific గా ఉండాలి, రైతుకిస్థిమితంగా ఉండాలి, ఇన్ని ఎకరాలకు ఇంతడబ్బు కట్టాలని స్థిమితంగా ఉంటే తప్పకుండా corruption at lower strata పోతుంది, రైతుకి స్థిమితంగా ఉంటుందని suchargesకి commercialcrops కి సంబంధించిన చట్టాలు రెండింటినీ repeal చేయాలని original Bill లో ఆ విధముగా ఏర్పాటు చేసుకున్నాం, దాని ననుసరించి చాల వరకు relief వస్తుంది మెట్ట భూములలో surcharge వరకు commercial crops వరకు రిలీఫ్ వస్తుంది 75 % increase అవుతుందనుకున్నప్పటికీ యీ Acts పోతున్నాయని గమనిస్తే మెట్ట భూములపైన హెచ్చుగా భారం పడడంలేదు ఈ రెండు ఆక్టులను repeal చేసినందువల్ల చాలవరకు relief వస్తుందని గమనించి వాటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకొని classifications చాలవరకు మార్పులు తీసుకొని రావడం జరిగింది. ఇదివరకు 3 classifications ఉన్నదానిని 4 classificationsగా ఏర్పాటు చేసుకున్నాం spring channels పర్రె కాలువలు cross-bunding వాటికి భారం హెచ్చుగా పడుతుంది. రైతులు త్రవ్వుకొనే పర్రెకాలువలక్రింద spring channels క్రింద ఉన్న భూములకు కొంత సౌకర్యం చేయాలని ఆలోచన చేయడం జరిగింది దానికికూడా maximum 7 రూపాయలకు మించకూడదని ఏర్పాటు చేసుకున్నాం Water rate యిదివరకు 5 రూపాయలు ఉండేది. తెలంగాణా ప్రాంతంలో యిదివరకు water rate ఉండేది పర్రెకాలువలక్రింద dry rate 5 రూపాయలు వాటరు రేటు ఉండేది. దానిననుసరించి వీరికి ఇంకా కొంత సౌకర్యం కలిగించాలని సూచనలను గౌరవసభ్యులు తీసుకు వచ్చినారు. దానిననుసరించి 5 రూపాయలు ఉన్నదానికంటె తక్కువచేసి 4 రూపాయలు వాటరు రేటు, డ్రై రేటు with the 75% increase కలిపినప్పటికీ 7 రూపాయలు కంటే మించకుండా ఏర్పాటు చేసుకోవాలని ఆ విధముగా సౌకర్యం కలిగించడం రిగింది సెలక్టు కమిటీలో ప్రతిపక్షనాయకులు శ్రీ సుందరయ్యగారు కొన్ని

సూచనలు చెప్పారు. తక్కిన గౌరవ సభ్యులు కొన్ని సూచనలు యిచ్చినారు. graded taxation పెడితే బాగుంటుంది, exemptions యిస్తే బాగుంటుంది అనే సవరణలు తీసుకొని వచ్చినారు ఆ సవరణలకు సెలెక్టు కమిటిలో ఆలోచించిన తరువాత అధికసంఖ్యాకులకు అంగీకారం కాలేదు. దానిలో ఉండే principle బాగానే కనిపిస్తుంది graded taxation వేస్తే బాగుంటుంది హెచ్చుగా భూములున్న వారిపైన వేస్తే బాగుంటుంది అనడం principle ప్రకారం చూస్తే బాగా ఉన్నట్లు కనిపిస్తుంది కాని ఆచరణలో చిక్కులు ఉన్నాయి Division, sub-division చేయడంలో tax evasion రావడానికి అవకాశం ఉంది. చాల సవరణలు తెచ్చారు practical shape తీసుకొనిరావడానికి యిబ్బందులుంటాయని ఆలోచన చేసిన తరువాతనే సెలెక్టు కమిటి స్టేజిలో అంగీకరించడానికి వీలు లేక పోయింది Exemptions కూడా యిస్తే బాగుంటుందని 5 ఎకరాలున్న వారికి లేకుంటే 50 రూపాయలు కట్టేవారికి 25 రూపాయలు కట్టేవారికి exemptions యివ్వాలని చాల సవరణలు యిచ్చారు వాటి వివరాలు సెలెక్టు కమిటి రిపోర్టులో యిచ్చారు. అది చదువుకుంటే తెలుస్తుంది graded taxation వేయాలనడం principle ప్రకారం బాగానే కనిపిస్తుంది. కాని పరిపాలనా యంత్రాంగంలో యిబ్బందులున్నాయి Corruptionకు హెచ్చు ఆస్కారం ఉంది. taxation evasion చిక్కులున్నాయి. యివన్నీ ఆలోచన చేసిన తరువాతనే నిరాకరించడం జరిగింది. Agricultural Income Tax యిదివరకు హైదరాబాదు రాష్ట్రంలో అమలులో ఉండేది. దాని వల్ల bitter experience వచ్చింది. ప్రభుత్వానికి వచ్చింది లేదు. ఇబ్బందులు కలిగాయి. రైతులు accounts ను maintain చేయడం మొదలగు చిక్కులున్నాయి. ప్రభుత్వానికి డబ్బు రాకపోవడం వల్ల అది సాధ్యంకాదని ఒక నిర్ణయానికి రావలసి వచ్చింది ఆయితే యీ పంపిణీలు జరిగినప్పుడు దానినుంచి tax evasion జరుగుతుందని చెప్పినప్పుడు దానిలో వేరే సూచనలను శ్రీ సుందరయ్యగారు యిచ్చినారు Family ని ఒక Unit గా treat చేయాలని ఆ విధముగా చేస్తే evasion ఎక్కడ ఉంటుందని చెప్పినారు అది సాధ్యము కానిపని. Complications చాలా ఉన్నాయి Constitutional rights ప్రకారం విభజన చేసుకున్న వారిని taxation కొరకు club చేసి family ని ఒక యూనిటిగా treat చేయడం సాధ్యం కాని పని. కాబట్టి ఆ విధముగా graded taxation లో చిక్కులున్నాయి. కాబట్టి దానిని ఆలోచన చేసిన తరువాతనే దానిని ఒప్పుకోవడం జరగలేదు. అయితే అది కానప్పుడు వేరే సవరణలు తెచ్చారు. ఎకరాలపైన కాకపోయినా 50 రూపాయలు, 25 రూపాయలు 10 రూపాయలు కట్టేవారికి exemption యిస్తే బాగుంటుందని ఆ విధముగా సూచన తీసుకు వచ్చారు.

Merits, demerits ఆలోచన చేయడము జరుగుతుంది. ప్రతిపక్ష సభ్యులు ఈ సూచనలు తీసుకొని వచ్చారు కనుక త్రోసివేయాలనే ఉద్దేశ్యముతో త్రోసి వేయడము జరగలేదు సభ్యులందరు ఆలోచన చేసి, పరిపాలనా యంత్రాంగము యొక్క సౌలభ్యము ఏ విధముగా వుంటుంది, దానిలో వున్న సౌకర్యాలు ఏమిటి

అని discuss చేసిన తరువాత నే classification of sources విషయంలో మార్పులు వచ్చినవి. ప్రతిపక్షమునుంచి వచ్చిన సూచనలు త్రోసివేసినామనే విషయము కాదు. ఏ యే పద్ధులో ఎంతెంత relief వచ్చినదీ మనవి చేయమంటే మనవి చేస్తాను ఇప్పుడు దాదాపు 36 లక్షల ఎకరాలు second classification లోకి వచ్చినది. అదేవిధముగా 3, 4 classifications ఏర్పాటు చేయడము జరిగింది Wells క్రింద వున్న భూములను exempt చేసుకొన్నాము ఇవన్నీ దృష్టిలో వుంచుకొని పన్ను ఎంత వేయగలుగుతామో అంత పన్నే వేయడము జరిగింది. అధికమైనభారము వేయాలనికాదు. Sur-charges commercial Crops యొక్క పన్ను తీసివేయడం జరిగింది Cess ఈ Act తో సంబంధం లేకపోయినా మార్పులు తీసుకొనివస్తే బాగుంటుందని సెలక్టుకమిటీతో ఆలోచన చేసి ఆంధ్రప్రాంతములో 8 అణాలు వుండేదానిని 6 అణాలకు తెలంగాణా ప్రాంతములో 5 అణాలున్న దానిని 4 అణాలకు తగ్గించుకొనడం జరిగింది దీనివల్లకూడ చాల relief వచ్చినది మొదటి బిల్లుకు ఈ బిల్లుకు 140 లక్షల రూపాయల తేడా వుంది మెట్టభూముల విషయములో minimum కూడ తగ్గించుకొన్నాము ప్రతిపక్ష సభ్యులు ప్రత్యక్షముగా ఒప్పుకొనకపోయినా వారి ముఖ వర్చస్సువల్ల కొంత అర్థమవుతున్నది. వారు చెప్పదలచుకోలేదు. అది ఒక్కటే మనస్సుకు కొంచెము కష్టము కల్గించింది First class sources లో schedule పెట్టడం జరిగింది చాలవరకు సౌకర్యము కల్గిందని బయట చెప్పకొంటూనే వున్నారు సెలక్టుకమిటీలో చెపుతూనే వున్నారు ఇంకా తగ్గించడానికి అవకాశము వుందేమో అని దృష్టిలో వుంచుకొని ఒప్పుకోలేదు అని భావించడానికి అవకాశము కల్గుతున్నది ప్రశాంత వాతావరణములో సెలక్టుకమిటీ ఆలోచనచేసినది ఇక్కడ ఉదయము 5 గంటలపాటు సభలో పాల్గొని, సాయంత్రము 4, 5 గంటలు సెలక్టు కమిటీ మీటింగుల్లో పాల్గొన్నందుకు, వారి అమూల్యమైన సమయాన్ని ఇచ్చి study చేసినందుకు వారికి అభినందించక తప్పదు. ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులు మూరంటె హెచ్చుగా రాత్రింబవళ్లు శ్రమపడి ప్రతి detail study చేసి వారి అనుభవాన్ని చెప్పారు. కనుక ప్రత్యేకముగా వారికి నా అభినందనలు తెలుపుతూ, clause by clause తీసుకొన్నప్పుడు సభ్యులు వారి అభిప్రాయాలు తెలియపరచవలసినదని ప్రార్థిస్తున్నాను. yources విషయము ప్రతిపక్ష ఉపనాయకులు అడిగారు. వారు ఏదయినా clarification అడిగితే ఇవ్వడానికి సిద్ధముగా వున్నానని చెపుతూ శెలవు తీసుకొంటున్నాను

Sri Tenneti Viswanatham —Sir, I have given notice of an amendment. I think amendments will be placed before the House before the discussion on the motion begins. My amendment will take precedence because it is to the effect that the Bill be circulated for public opinion.

Mr. Depty Speaker —After the discussion on the motion, the amendments are moved and put to vote

Sri Tennetitie Viswanatham —As the hon Minister has moved the motion I would like to move the amendment in the first instance

శ్రీ కె. యల్. నరసింహారావు —అధ్యక్షా, సెలక్టు కమిటీ నుంచివచ్చిన రిపోర్టు move చేసిన తరువాత general discussion జరుగుతుంది. తరువాత

public opinion కు గాని, సెలక్టు కమిటీకి గాని పంపమని amendment move చేసినట్లయితే మరల discussion జరుగుతుంది. తరువాత ఓటింగు తీసుకోవడం జరుగుతుంది.

Sri Tenneti Viswanatham.—My amendment is here. I will be declared too late if I move it after discussion

Mr. Deputy Speaker —No, you can move the amendment afterwards When a motion is moved, the discussion will come on the motion and before the motion is put to vote your amendment will be placed before the House

Sri Tenneti Viswanatham —While I abide by the Chair's decision, I may say that the Minister has given reasons why the Bill should be considered; I will give my reasons why it should not be considered but be circulated for public opinion.

Mr. Deputy Speaker.—There is no difficulty, you will have that opportunity after the discussions are over.

Sri Tenneti Viswanatham —I was only thinking that the dicussion itself might be infructuous if the House came to the conclusion that the Bill might be circulated for public opinion That is why I wanted to move the amendment now

Mr Deputy Speaker —You will have that opportunity Since the Minister has moved the motion and given reasons for consideration of the Bill, there will be a discussion and the other side also will be heard. So your amendment will not be placed before the House now, there will be full debate on the motion moved

Sri G Latchanna —There is another amendment in my name that the debate may be postponed till the Experts Committee gives its report on whether the present agricultural industry has got any taxable income or not If that amendment is there I think it won't be proper to carry on the debate Postponement of debate is requested in that amendment

Mr Deputy Speaker I will just see the wording of your amendment

శ్రీ బి. శ్రీరామమూర్తి - రెండవ రీడింగ్ కు అమెండ్ మెంట్స్ లేనప్పుడు జనరల్ డిస్కషన్ జరగవచ్చు. second reading కు amendment వుంటే amendment పై discusion జరగాలికదా. అప్పుడు అది ఇది club చేయవచ్చు. సామాన్యంగా amendments పై ముందు dicussions జరుగుతూ వుంటుంది.

Sri T Nagi Reddy —I am raising a point of order No House can be made to sit without transacting any business.

Mr Deputy Speaker — I can understand it.

Sri T Nagi Reddy·—And if something has to be done, the House can be adjourned for five minutes and we can meet again. But we

cannot sit without transacting any business at all. It is something probably not done anywhere

Mr. Deputy Speaker.—That is correct. I am aware of it. Unfortunately, the other amendment of Mr. Latchanna was not brought to my notice and I am trying to get that The amendment of Mr. T Viswanatham was here and I have given my decision on it. well, there is no amendment of Mr G. Latchanna Now, I invite Mr T. Nagi Reddy to continue the discussion.

శ్రీ టి నాగిరెడ్డి —ఈ Houseలో ప్రతి పక్షంవారు అనుకొన్నట్లుగానే ప్రభుత్వం చాలా తీవ్రమైన ఆత్రుతలో ఈ చట్టం సెలక్టు కమిటీలో ఈ సమావేశంలోనే పూర్తిచేసి సభముందు పెట్టింది ఆనాడే మేము అంటే స్పీకరు గారు మీరెందుకలా జర్గతుందని భావిస్తారు అని ప్రశ్నించినప్పుడు ప్రభుత్వంవారి ఉద్దేశం కళ్ళకు కట్టినట్లు కన్పిస్తోందని అన్నాము ఒక ప్రజా వ్యతిరేకమైన పని అనండి, లేదా ప్రజా ఆమోదం పొందలేని కార్యక్రమం అనండి, అలాంటి కార్యక్రమాన్ని ఆలస్యంగా చేయటానికి బదులు తొందరగా చేయడం మంచిదనే అభిప్రాయంతో ప్రభుత్వం ఈ చట్టంమీద ప్రజల అభిప్రాయం సేకరించడానికికాని కనీసం సెలక్టు కమిటీలో అన్ని విషయాలు కూలంకషంగా చర్చించటానికికాని, అవకాశం లేకుండా తమకు తెలియని సంగతులు తెలుసుకోవాలనే ఆదుర్దాకూడా లేకుండా మొత్తం సెలక్టు కమిటీలో అయిదు sittings లో పూర్తిచేసి సభముందు పెట్టారు మంత్రిగారు సెలక్టు కమిటీలో బాగా చర్చించామని అన్నారు. ఎంత బాగా చర్చించినది మినిట్స్ ఆఫ్ డిసెంట్ చూస్తే తెలుస్తుంది. ప్రభుత్వ సభ్యులు డిసెంట్ నోట్ యివ్వటానికి వీలులేదు కాబట్టి పూరికే వున్నారు. ఏమిచేయలేక లోలోపల గొణుక్కొంటూ పూరికే వున్నారు. కాని వాస్తవానికి సెలక్టు కమిటీలో జరుగవలసిన పని జాగ్రత్తగా జరుగటానికి అవకాశం యివ్వలేదని ఈ నాడు తెలియటంవల్ల ఆనాడు మేము చెప్పింది ఎంత సత్యమైనదో ఋజువు అయినదని సభవారికి దేశానికి ఇప్పటికైనా తెలిసివస్తుంది ప్రభుత్వం ఒక పనిచేయదలుచుకొన్నప్పుడు - కారణం లేక పోయినాసరే - నేను పట్టిన కుందేటికి మూడే కాళ్ళు అని జబర్దస్తీగా అంటూవుంటే మేము వాళ్ళ కళ్ళు తెరిపించి చూపించి మూడు కాదయ్యా, నాలుగు అని చెప్పితే మాత్రం అర్థం అవుతుంది ? నిద్రపోయేవాడిని లేపవచ్చు కాని నిద్రపోతున్నట్లు నటించే వాడిని లేపటం అసంభవము ఈ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం నిద్ర మేల్కొన దలచుకోలేదు, ఎందుకంటే నిద్రపోవటం లేదు కనుక. తాము reasons వినదలచుకోలేదు. ఎందుకంటే reasons వింటే ఈచట్టం ఈ రూపంలో వుండదు కాబట్టి Not through reasoning, but through assertion, assertion because of the huge majority behind them. ఈ ఒక్క కారణం తప్ప మరొక కారణం ఈ ప్రభుత్వానికి ఈ చట్టాన్ని ఇంత త్వరగా, సక్రమమైన పద్ధతిలో కాకుండా అక్రమమైన పద్ధతిద్వారా ఈ సమావేశంలోనే తిరిగి ప్రవేశ పెట్టడానికి ప్రతిపక్షులమైన మేము వ్యతిరేకించక తప్పదు. ఇది ప్రజాస్వామిక పద్ధతికి, ప్రజా స్వామ్య సాంప్రదాయాలకు

విరుద్ధమని చెప్పాము. అది ప్రజాస్వామ్యానికి ప్రమాదం కల్గేదానికి తావు కల్గచేస్తుందనే విషయాన్ని వారికి చెప్పదలచుకొన్నాను నీరాదాయం పెరిగిందని సెలక్టు కమిటీలో ప్రతిపక్ష సభ్యులు అడిగిన సమాచారాన్నంతా అందచేశామని మంత్రిగారు చెప్పారు. సుందరయ్యగారు చివరిరోజుకూడ సమాచారం కావాలని అడిగితే close చేసే ముందుకూడ సమాచారం ఇచ్చారు. ఇచ్చింది ఇచ్చినట్లు ఆకళింపు చేసుకోవటం మాకు సాధ్యంకాదు. ప్రభుత్వ పక్షం వారికి సాధ్యమేమో నాకు తెలియదు సమాచారం table మీద పెట్టగానే నేరుగా మా బుర్రల్లోకి ఎక్కదు అంకెలు చదవాలి, అన్నీ చదివి అర్థం చేసుకోవాలి. ప్రతిపక్ష సభ్యులు అడిగిన సమాచారం కట్టలకు కట్టలు ఇచ్చిన తరువాత మేము వాటిని ఆకళింపు చేసుకోవటానికి, వాటిని జాగ్రత్తగా పరిశీలించి తగు సూచనలు ఇవ్వటానికి ప్రభుత్వం అవకాశం ఇవ్వలేదు అనేది ప్రభుత్వం గుర్తించటం మంచిది. చర్చలు జరుపుటకు, సూచనలు చేయుటకు మంత్రిగారు కావలసిన సమాచారమునంతా ఇచ్చామని, తగిన అవకాశాన్ని కల్పించామనీ అన్నారు నూటికి 90 పాళ్ళు కావలసిన సమాచారమును అందచేసిందిగాని సూచనలు చేయుటకుమాత్రం అవకాశం ఇవ్వలేదనే విషయం స్పష్టం ఇది కాంగ్రెసు ప్రభుత్వ సహజ పద్ధతి. ప్రజలకు చేసిన వాగ్దానాలకు లెక్కలేదుగాని ఏనాడో కోటీశ్వరులకు చేసిన వాగ్దానాలకు ఈ ప్రభుత్వంలో విలువ ఎంతైనా ఉన్నది పెద్దపెద్ద జమీందారులకు, మహారాజులకు నష్టపరిహారం, privy purses ఎందుకివ్వాలంటే 'అయ్యో! ఆనాడు మేము వాగ్దానం చేశామే చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనుట సజ్జనుల లక్షణం' అని పెద్దపెద్ద నాయకులు, మంత్రులు సుమతీ శతకం చదివి సత్య హరిశ్చంద్రునిలా నీతి బోధలు చేయడం అలవాటు కాని 1955 లో ఎన్నికలు రాబోతుండగానూ, ఎన్నికల సందర్భంలోను గ్రామ గ్రామానికి, ఇంటింటికి వెళ్ళి పది రూ॥ల లోపు శిస్తు తీసివేస్తామని చేసిన వాగ్దానం అక్కరకు రాలేదు ఇది జరిగి చాలాకాలమైనది దానివల్ల ఇప్పుడు ప్రయోజనమేమిటి? ఒలుకబోసిన పాలు ఎత్తుకొనేదెలా అని అనవచ్చు. అంతేగాదు, వారిలో వారికున్న తగవులాటల మూలంగా ఇప్పుడొక సత్యం బయటపడింది దొంగలు దొంగలు గ్రుద్దులాడుకుంటే దొంగతనం ఎక్కడ చేసింది, దొంగ వస్తువులు ఎక్కడ దాచింది బయటపడినట్లు గత మంత్రివర్గంలోనే ఇలాంటి చట్టం ప్రవేశపెట్టాలనే నిర్ణయం జరిగినట్లు మొన్న కౌన్సిల్‌లో జరిగిన చర్చల మూలంగా బయటపడింది. ఆ విషయాన్ని ఆ రీతిగానే ప్రజలముందు పెట్టి ఓటుకు ఎందుకు వెళ్ళలేదని నేను ఆనాడు అధికారంలో ఉన్నవారిని అడుగుచున్నాను. అంత దాపరిక మెందుకు ? 'మాకు దాపరికం లేదు, మేము బహిరంగంగానే ఏపనైనా చేస్తాము కాని కమ్యూనిస్టులకు దాపరికం ఉన్నది. వారు undergroundకు వెడతారని అప్పుడప్పుడు కొన్ని విసుర్లు విసిరే కాంగ్రెసు నాయకులు తామెందుకు అప్పుడు under-ground కు వెళ్ళారని అడుగుచున్నాను. భూమి శిస్తును పెంచుటకు Cabinet నిర్ణయం చేసింది. కాబట్టి మీకు ఇష్టమైతే ఓటు ఇవ్వండి, లేకపోతే లేదు అని నేరుగా ఆ విషయం ప్రజల ముందు పెట్టుటకు భయపడ్డారు.

ఆ రోజు భయపడి వెను తిరిగినవారు ఎన్నికలై పోగానే దీనిని ప్రవేశపెట్టుట కేవలం ప్రజలను మోసగించడమే అవుతుంది. ఇది మంచి పద్ధతి కాదు...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు general discussion లో మాదిరి general observations ఇస్తున్నారు సెలెక్టు కమిటీ నుండి వచ్చిన అంశాల పైనే మాట్లాడుట ఉచితంగా ఉంటుంది.

శ్రీ టి. నాగిరెడ్డి :—నేను వాటిమీదనే మాట్లాడుతున్నాను. మంత్రిగారు చెప్పినట్లుగా సెలెక్టు కమిటీలో సక్రమంగా చర్చించే అవకాశాన్ని కల్పించలేదని చెప్పుతున్నాను. పన్నులు విధించునప్పుడు క్రొత్తలో ప్రజలు కొంత నొప్పి పడతారు, ఆ తరువాత బాగుంటారని కూడ అన్నారు వారు నొప్పి పడినా పడక పోయినా ఎంత నొప్పిని వారి నెత్తిమీద రుద్దుతున్నారో వారికి తెలిసే అవకాశం ఇవ్వలేదు. ఆ ఉద్దేశంతోనే సెలెక్టు కమిటీ నుండి ఇంత త్వరగా తీసుక వచ్చారు. ప్రజలు ఒక్కుమ్మడిగా లేచి నిలబడుటకు కొంత time పడుతుంది. హైదరాబాదులో లాగు కాక ప్రజలు వేలాది గ్రామాలలో చెల్లాచెదరుగా ఉన్నారు. వారికి తెలియడం కష్టం దానిని గురించి ఇంత త్వరగా అర్థం కావడం కూడ కష్టమే. అర్థం చేసుకుంటే ప్రమాదమనే భయం వల్లనే ప్రభుత్వం ఇంత త్వరపడి పూర్తి చేస్తున్నది. ఇది ప్రభుత్వానికి తగిన పద్ధతి గాదని మనవి చేస్తున్నాను. ఈ చట్టం ఎవరి మేలుకు, ఎవరి నష్టానికి వచ్చింది? Land Revenue Additional Surcharge Act ను రద్దు చేయుటలో అర్థమేమిటి? దానిలో పదిరూపాయిల లోపు పన్ను చెల్లించే వారి మీద సర్చార్జి లేకుండాను, ఆ తర్వాత gradation పద్ధతిన 50/- రూ॥లకు మించి శిస్తు చెల్లించే వారిపై రూ॥కి 0-50 N.P సర్చార్జి విధించే graded taxation పద్ధతి అది. ఇప్పుడాచట్టం రద్దై పోతున్నందున 10/- రూ॥ల లోపు శిస్తు చెల్లించు వారిపై కూడ 75% ఎక్కువ పడుతుంది 500/- రూ॥ల శిస్తు దానిపై 0-50 N.P. సర్చార్జి ఎన్ని సం॥లుగానో చెల్లిస్తు వస్తున్న వారిపై కూడ కేవలం 75% మాత్రమే పడుతుంది. 17% ఉన్న land holders మీద అవసరమైన మోతాదులో ఈ అదనపు శిస్తు పడకుండా చేయుటకు వేసిన ఎత్తుగడ ఇది. ఇది ప్రజా వ్యతిరేక చర్య అని నేను ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాను Indian taxation policy గురించి కాల్డార్ ఒక పుస్తకం వ్రాశారు. దానిలో మొదటి పది పేజీలను జాగ్రత్తగా చదివినచో పెట్టుబడిదారీ దేశాలన్నింటిలో కోటీశ్వరుల మీద పన్నులు వేస్తామని చట్టాన్ని తెస్తారుగాని అది కేవలం సామాన్య ప్రజానీకాన్ని మోసం చేయడానికేనని తెలుస్తుంది. ఆయన it is to deceive the people అని అన్నారు. సాహుకార్ల మీద వంద రూపాయలు మా మీద ఒక రూపాయి వేస్తామని సామాన్య ప్రజలకు చెప్పి ఆ తరువాత సాహుకార్ల దగ్గరకు పోయి మీకు కావలసినన్ని holes పెట్టాము, మీరు దూరిపోవచ్చును అని చెప్పడం పెట్టుబడి రాజ్యాల సహజ లక్షణమని వారు చెప్పారు. ఆ పుస్తకం లైబ్రరీలో లేనందున ఇక్కడ quote

చేయుటకు వీలులేక పోయింది. మీరు ఇప్పుడు చేసింది అది కాక మరేమిటని మంత్రిగారిని అడుగుతున్నాను. చల్లపల్లి జమీందార్లలాంటి వారికి ఈ చట్టంవల్ల తక్కువగాక ఎక్కువౌతుందా అని నా ప్రశ్న పదెకరాలు కలిగినవారిమీద 75 %, వేలాది, వందలాది ఎకరాలు కలిగిన వారిమీద 25 % మాత్రమే పడు తుంది అన్న వాస్తవాన్ని కాదనగలరా ? కాబట్టి ఈ ప్రభుత్వం భూస్వాముల మీద పన్నుల భారాన్ని తగ్గించుటకు, పేద ప్రజలపై భారం అధికం చేయుటకు, వారి రక్షణకు వీరి శిక్షణకు ఈనాడు నిలబడిందని నా second charge ఇది దేశానికి ద్రోహం. సామాన్య ప్రజలకు ద్రోహం చేయడం అగుటేగాక ఇది కాం గ్రెసు ప్రభుత్వం చేయకూడని పని అని హెచ్చరిస్తున్నాను. ఈ విషయం ఆం దోళనా జరిగినా నాల్గు రోజులు జరుగుతుంది, ఆ తర్వాత సమసిపోతుందని వారనుకుంటూ ఉండవచ్చు అగ్ని పర్వతం చాలా చల్లగానే ఉంటుంది అది నిద్రపోతున్నంతవరకు ప్రమాదం లేదు కాని దానికి ఉడుకెత్తి భగ్గుమని మండితే చుట్టుప్రక్కల ఉన్న వారందరిని తుడిచి పెట్టుకపోతుంది. ఈనాడు వివిధ కారణాలచే ఆంధ్ర రైతాంగం దురదృష్ట వశాత్తు మేలుకొని లేదు. కాని ఆంధ్ర రైతాంగం అనేక పోరాటాలు సలిపిన రైతాంగం ఆ రైతాంగానికి చైతన్యం ఎక్కువ......నిద్రపోతున్న ఆంధ్ర రైతాంగమేకనుక మేలుకొన్న ట్లయితే, ఆంధ్ర దేశం అగ్ని పర్వతం బ్రద్దలు అయినట్లు బ్రద్దలు అవుతుంది ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం, భూస్వాములమీద చిన్న భారాన్ని మోపుగూ, సామాన్యులమీద ఎక్కువ భారాన్ని మోపుతూ చేసిన చట్టం ప్రజలకు అర్థమై వారు తిరగబడిననాడు, ఆ ప్రజాశక్తిని అడ్డగల శక్తి ఈ ప్రభుత్వానికి ఉండదు, ఉండజాలదని మనవి చేస్తున్నాను ఈ చట్టంలో ఉన్న అన్ని సూత్రాలు భూస్వాముల రక్షణకు, పేద ప్రజానీకాన్ని శిక్షించడానికి మాత్రమే ఉపయోగ పడుతున్నది దానికి దృష్టాంతరమే ఈ Additional Assessment Bill. Agricultural ecomomic అనేది ఒకటి ఉన్నదని మంత్రిగారికి తెలుసునా? ఆ మాట ఎప్పుడైనా విన్నారా ? లేకపోతే పంటలు పండుతున్నాయి, ధరలు పెరుగు తున్నాయి అని పన్నులు పెంచడమే తెలుసా? ప్రపంచంలో స్లమ్ము వచ్చినప్పుడు దీనివల్ల వచ్చే ప్రధానమైన భారం గ్రామసీమలలో ఉండే రైతాంగంపైనే పడు తుందని మంత్రిగారికి తెలుసా ? ఈ స్లమ్ము యొక్క ప్రత్యేకతను గురించి అశోకమెహతా సంఘం వారి యొక్క రిపోర్టును మంత్రిగారు చదివి ఉంటే తెలియకుండా ఉండదు మన భారతదేశంలో Agricultural Prices ఒక్క పెట్టున క్రిందకు పడిపోయిన సంగతి ఈ ప్రభుత్వానికి తెలియదా? ఆపడి పోయిన ప్పుడు ప్రభుత్వం ఏమి చేసింది? చేతులు ముడుచుకొని natural reaction అని అన్నారు. Natural reaction of the capitalist society for the benefit of the monopoly prices అయినప్పుడు, ప్రభుత్వం సామన్య రైతుకు. ధరలు పడిపోయి నప్పుడు రక్షణ కలుగ జేయక చేతులు ముడుచుకొని కూర్చోని ఈ రోజున "ధరలు పెరిగాయి పన్నులు వేస్తాము" అనడానికి మీకు హక్కు ఎక్కడిదని నా ప్రశ్న? 1953 నుంచి 1955 వరకు ధరలు ఏ మోతాదులో పడిపోయాయో ప్రభుత్వానికి

తెలియదా? ఎట్లా పడిపోయాయో కొన్ని దృష్టాంతరాలు తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను Indexను తీసుకొని చూచినట్లయితే, సీరియల్స్ యొక్క ధరలు 1953లో 96 పాయింట్లుండే 1954లో 89 కి పడిపోయింది. 1955లో 68 పాయింట్లకు పడిపోయింది. 1956లో 89 పాయింట్లు ఉన్నది. 1957 మార్చి లో 99 పాయింట్లు ఉన్నది. ఇటువంటి పరిస్థితులలో ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ధరలు పడిపోకుండా, రైతులు అప్పులపాలు కాకుండా తీసుకున్న చర్యలు ఏమిటో ఒక్కటి చెప్పగలరా? చెప్పలేరు. ఎందుకంటే దానికి తగిన steps ఏమీ తీసుకోలేదు. ఈ నాడు ధరలు అంతో. ఇంతో పెరిగాయని, గ్రామ సీమలలో రైతుల జేబులలో రూపాయలు గలగలా అడుతున్నాయని, మన రామచంద్రారెడ్డిగారికి నిద్రలో వినిపిస్తే, వారు దాచుకున్న నాల్గురూపాయలని ఈవిధంగా Pick pocket చేయడం న్యాయము కాదని చెబుతున్నాను ఈ విధంగా రైతుల మీద పెద్ద భారాన్ని మోపడం, తప్పు అని ఖచ్చితంగా చెప్ప వలసిన అవసరం ఉన్నది ఆనాడు రెసిషన్ వచ్చినప్పుడు నాలుగు సంవత్సరాలలో Manufactured goodsయొక్క ధరలు ఏవిధంగా ఉన్నాయి? 1954న 100 ఉంటే 1955లో 99 7 ఉంది 1956లో 102 9 ఉంది 1957లో 106 2 ఉంది ఈరీతిగా ధరలు దాదాపు 40 Points పడిపోతే, manufactured goods యొక్క ధరలను ఈ మోతాదులో సరిసమానంగా వాళ్లు నిలబెట్టుకొంటు వస్తున్నారు. ఈ 4 సంవత్సరాలలో ఏవో ధరలు పెరిగాయని, ఈ విధంగా పన్నుల పెంచుటంలో ప్రభుత్వానికి ఏమాత్రం హక్కు లేదని మనవి చేస్తున్నాను. శ్రీ అశోక మెహతా ఆయన రిపోర్టులో ఒక విషయాన్ని వ్రాశాడు The beginning of recession gathered momentum in the following year. What was the result of it ?

Fall in the prices of cereals was much sharper than the other prices, and therefore acute distress resulting from the shortfall of agricultural prices and incomes was reported all over the country.

There was acute distress amongst the agriculturists class and especially so amongst the small landholders and poorer peasantry Did the Government at any time come forward and say that you are in acute distress and therefore we have taken these remedial measures. You have not. with what right, I would ask, you could come forward and say that you are going to tax because the prices have risen What did you do when the prices were falling? Did you give me the guarantee that tomorrow the prices are not going to fall There is already the wave of recession in American economy.

ప్రతిరోజు stock market లో ధరలు పడిపోతున్నాయని పత్రికల్లో వార్తలు చూస్తూనే ఉన్నాము ఈ విధంగా కనుక ధరలు పడిపోతూ, పడిపోతూ, దీని యొక్క ప్రభావం ముడిసరుకులైన వేరుశనగ, ప్రత్తి. పొగాకు మొదలైన వాటికి తగులుతే, ఆనాడు ప్రభుత్వం, రక్షణకు వస్తుందా? రాదు కాని ఈ నాడు పన్నులు పెంచుటకు మాత్రం ముందుకువచ్చింది. అసలు మంత్రిగారు ప్రభుత్వం ప్రచురించిన రిపోర్టులు చదివినారో లేదో నాకు తెలియదు. చదివి ఉంటే ఈ విధంగా

అనేవారు కాదు B. V Narayanaswamy Naidu రిపోర్టు ఉన్నది. ఆనాడు మద్రాసు ప్రభుత్వం వారు, రైతులయొక్క పరిస్థితులు ఎట్లా ఉన్నవి, పెరిగిన ధరల వల్ల రైతులు ఎంత లాభపడుతున్నారు మొదలైన విషయాలు పరిశీలించుటకు, శ్రీ నారాయణస్వామి నాయుడుగారి అధ్యక్షతన ఒక కమిటీని వేశారు వారు "స్పష్టంగా అందులో పెరిగిన ధరలవల్ల రైతులు ఏ మాత్రం బాగుపడలేదని పేర్కొన్నారు ఆ రిపోర్టులో ఇలా వ్రాశారు.

The big landlords with considerable surplus of agricultural produce for sale at enhanced prices have acquired the largest surplus of income

సామాన్యంగా ఈ పెరిగిన ధరలు పెద్ద భూస్వాములకే లాభించినవి. అటువంటి వారిమీద soft corner మంత్రిగారికి ఎందుకు? వాళ్ల మీద ఉన్న పన్నులను ఉపసంహరించుకొనుట ఎందుకు? ఈ 75% శాతం enhancement లో పెద్ద భూస్వాములకు 25% మాత్రమే పెరిగింది ఎవరైతే enhanced prices వల్ల అధిక లాభాలు సంపాదించారో వారికి తక్కువ పన్నులు విధించారు. ఎవరైతే ఇప్పటికే అధిక ఖర్చులు భరిస్తారన్నారో వారికి, ఇంకా అదనంగా బరువు మోస్తున్నారు. ఇలా ఎందుకు చేయవలసివచ్చింది? అంతేకాదు ఆయిన యింకో మాటకూడ ఆయన రిపోర్టులో వ్రాశారు.

"The capacity to save and liquidate debt has been strengthened only in the case of big landlords due to the rise in prices. Therefore the benefits of rise in prices accrued only to the richer classes"

Please note the word 'only'.

Only అన్నమాటను మంత్రిగారిని నోటుచేయమని కోరుతున్నాను. అదిచిన్న మాట జ్ఞాపకం ఉండకపోవచ్చును. It has benefited only the richer classes That is the report of the Government official. May I request the Revenue Minister to go through the Rural Survey Reports of the Reserve Bank of India and tell me as to what they say? 1961 సంవత్సరంలో కడపజిల్లాలో రైతులయొక్క అప్పులు పెరిగాయి. రైతులయొక్క అప్పులు పెరిగాయా, తగ్గాయా అనేదానిమీద Resesve Bank of India ఒక Report publish చేసింది ఆ రిపోర్టు ఈ మధ్యనే వచ్చింది. ఈ 10, 12 సంవత్సరాలలో సామాన్య రైతుయొక్క అప్పులు పెరిగాయి. అప్పులకు చెల్లిస్తున్న వడ్డీ మరింతగా పెరిగి పోతున్నది. కో-ఆపరేటివ్ సొసైటీలు గాని, ల్యాండ్ మార్ట్గేజి బ్యాంకులుగాని, సామాన్య రైతులకు అందుబాటులోలేవు వడ్డీ వ్యాపారస్తులు వారివి జలగలు పీకినట్లు పీకుతున్నారని ఆ Reserve Bank of India Report లో ఉన్నది ఈ రోజున రైతులు బాగుపడు తున్నారు కాబట్టి పన్నులు వేస్తామని ప్రభుత్వం అంటే ఈ రెంటికి సమన్వయం ఎక్కడిది? ఏ రైతు బాగు పడ్డాడు? రైతుఅంటే ఒక ఎకరం ఉన్నవాడు, 50 ఎకరాలు ఉన్నవాడు సమానమేనా? భూస్వామిని, సామాన్య రైతును ఒక లెక్కక్రిందకు తీసుకుని వచ్చి, పన్నులు వేయడం తప్పుఅని నా అభిప్రాయం. అట్టి సామాన్య రైతులకు న్యాయంక లుగజేయాలని కోరుతున్నాను. ఈ కారణం చేతనే సెలక్టు కమిటీలో

ప్రతిపక్ష సభ్యులందరూ, ఐక్యంగా కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు కాని "నిష్పక్ష పాత వైఖరితో ప్రవర్తిస్తున్నాము" అని చెప్పుకొనే ఈ ప్రభుత్వం పేదలు, పెద్ద భూస్వాములు అనే తేడాలేకుండా అందరిమీద సమానంగావేశారు. ఒక ఎకరం ఉన్నవాడు, వెయ్యి ఎకరాలు ఉన్నవాడిని ఒకే గాడిలోకి తీసుకొని వచ్చారు అందుచేత నూసూచనలను తిరస్కరించారు మాకు పేదలంటే ఒక విధమైన పక్షపాత బుద్ధిఉంది దానిని మేముకాదనము కాని ప్రభుత్వం యొక్క నిష్పక్షపాతబుద్ధి ఏమయింది? ఈనాడు ధరలు పెరుగుదలవల్ల సామాన్య రైతులు బాగుపడకపోగా, అప్పులపాలై బాధపడుతున్నారని, వారికి కొంత మేలుచేయాలని, కమ్యూనిస్టుపార్టీ, విశ్వనాధంగారు తదితరులు కలసి, సెలక్టు కమిటీలో కొన్ని సూచనలు చేశారు ఆ సూచనలు మెజారిటీ భూములవిషయమై కాదు మెజారిటీ మనుష్యుల విషయమై చేశారు 69 % land hoders పై ఈ అధికపన్నులభారం పడకుండా చూడాలని ప్రయత్నచేశారు ఈ 69 % దగ్గర ఉన్నభూమి 40 4 % మాత్రమే !

శ్రీ రాజా వి వి కృష్ణంరాజ బహదూర్ :— అధ్యక్షా, ఇప్పుడు శ్రీ నాగిరెడ్డిగారు మాట్లాడుతూ భూస్వాముల మూలకంగా బీదరైతులు చెడిపోతున్నారని చెప్పారు. గాని Land ceiling bill వచ్చిన తర్వాత భూస్వాములు, జమీందార్లు లేరు జమీందారీలు abolish అయిపోయాయి ఎక్కడైనా limited areas లో వుంటె వుండవచ్చును. వారు ఆ విధంగా refer చేయడం శోచనీయంగా వుంటుంది. అందుచేత యీ విషయాలు జ్ఞాపకంవుంచుకొని మాట్లాడవలసిందిగా కోరుచున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి — మంచిది నాకు జ్ఞాపకం వుంది ప్రభుత్వమే records లో నుంచి ప్రకటించింది 'Land Reforms' నుంచి కేంద్ర ప్రభుత్వంవారు ప్రకటించినటువంటి పుస్తకం ఒక కాపీని దయచేసి సభ్యులకు యిప్పించాలని నా విజ్ఞాపన. దానిని చదివి చూడండి. ఈనాడు ఉన్నటుపంటి Land Holdings Bill ఏమోతాదులో నిష్ప్రయోజనం, నిరర్థకము అయిపోయినదో శ్రీ గుల్జారీలాల్ నందాగారు మొదలుకొని ఆ పేనల్ కమిటీ మెంబర్లంపరివరకు ఏకోన్ముఖంగా యిచ్చిన రిపోర్టులో తెలుస్తుంది. ఇది నేనుకాదు చెప్పుతున్నది ఆ చట్టం పాస్ కావడానికి కారకులయినటువంటి కేంద్ర మంత్రివర్గ సభ్యులు చెప్పుతున్నారు ఆ details లోనికి నేను పోదలచుకోలేదు. మేము అడుగుతున్నది ఏమంటె నూటికి 69 గా వున్నటువంటి అయిదు standard areas గల రైతులను యీ బిల్లునుంచి మినహాయించమని అసలు ఆవిధంగా మినహాయిస్తే actual గా 40 శాతం మాత్రమే ప్రయోజనం పొందుతారు మనము భూమిమీద పన్ను వేస్తున్నాం కాబట్టి 40 % భూమిని మినహాయించి 60 % భూమిమీద పన్ను విధిస్తే ప్రభుత్వానికి ఆదాయం రాకపోవునా ? ఇవన్నీ ఆలోచించి తగు సూత్రాలను చేయడానికి గాని సలహాలను యివ్వడానికి గాని ప్రభుత్వం కనీసం ఒక నెలరోజులు అయినా అవకాశం యివ్వలేదు. ఎందుచేత ? కారణం

అవిధమైన పన్నుల విధానానికి ప్రభుత్వ వ్యతిరేకమా ? ప్రభుత్వం Road Roller అనే యీ సెలక్టుకమిటీని పెట్టి రుద్దిపారేసింది అసలు మా యీ సూచనలు ఏవి పనికిరావా ? పోనీ అధ్యక్షా— 60 % కు exempt చేయాలంటె కష్టం. 4 3 percent of the landholders own 40 per cent of the land. Why not increase tax on them Why are you afraid of them? Because they are your backbone. That is the point You rely on them and not on the common man కాబట్టి మీరు ఎవరి ఎవరిపైన rely అయితె వారికి మాత్రం tax relief యిస్తున్నారు మీరు rely అవుతున్నది ఆ 4 % మాత్రమే. గాని మేము rely అవున్నది నూటికి 70 వంతులుగా వున్నటువంటి సామాన్య ప్రజానీకంపై. అందుచేత వారికి tax relief కావాలని ప్రతిపక్షం కోరుతున్నది ఇది చాలా శోచనీయంగా వుంది అదేమంటే Socialist pattern of Society అనే ముసుగు పెట్టి భస్మాసుర హస్తాన్ని ప్రజలపై వుంచడానికి చూస్తున్నారు అదేచాలా ప్రమాదంసుమా నిజంగా ప్రతిపక్షంలోనే గాక ప్రభుత్వపక్షంలోకూడా సామాన్యులు చాలా మంది వున్నారు. జాతీయ ఉద్యమంలోకూడా పాల్గొన్నవారు ఉన్నారు. సామాన్య రైతాంగానికి సేవ చేయాలనే ఉత్సాహంతో ఆనాడు కష్టనష్టాలకు గురిఅయిన జాతీయ కాంగ్రెసువారిని మేము కోరేది ఏమంటె యినాడు ఆ కాంగ్రెసు ప్రభుత్వమే రైతాంగానికి తలపెట్టిన యీ అన్యాయానికి అడ్డు పడమని మేలు చేయకపోతె లేదుగాని రైతుకు కీడుమాత్రము జరగనివ్వవద్దని నేను వారిని ప్రార్థిస్తున్నాను. అధ్యక్షా— యీ చట్టానికి ఒక తలతోక ఉందా ? అని నా ప్రశ్న. ఏ పద్ధతిలో యీ చట్టమువచ్చింది? ఏ కారణంచేత వచ్చిది? 50 నయాపైసలు వుండిన శిస్తుకు 59 నయాపైసాలు మాత్రమే పెంచామని చెబుతున్నారు. పాపము మంత్రిగారికి మా వెనుకబడిన ప్రాంతాలపై దయగలిగిఒక concession పారేశారు బ్రిటిష్‌సామ్రాజ్య వాదులు యీ దేశాన్ని వారు దోపిడి చేయడానికి వచ్చినానరే, వారు పరిపాలిస్తున్న రోజులలోకూడా వారు వేసినటువంటి శిస్తు రేట్లను పరిశీలించితే ఎక్కడెక్కడ అయితే భూమికి విలువ లేదో, ఎక్కడెక్కడ భూమి నిస్సారంగా వుందో, ఎక్కడెక్కడ వర్షాపాతము చాలా తక్కువగా వుందో ఆలాంటి ప్రాంతాలలో 0-2-0, 0-4-0, 0-6-0 శిస్తుమాత్రము విధించారు అని మనకు తెలుస్తుంది. నేను సంవత్సరానికి 30" కంటె వర్షము తక్కువగా వుండె ఆంధ్రప్రాంతాలకు లెక్క కట్టినాను. గుంటూరు జిలాలో 4 తాలూకాలు, నెల్లూరు జిల్లాలో మూడే తాలుకాలు కర్నూలు జిల్లా అంతాను, అనంతపురం, నల్లగొండ, కడప, మహబూబ్‌నగర్ జిల్లాలలోని మూడేసి తాలూకాలు చిత్తూరు జిల్లాలోని 4 తాలూకాలు పుంగనూరు, వాయిల్పాడు, పీలేరు, యివన్నీ తప్పించి మరిఎక్కడకూడా 30" తక్కువగా వర్షపాతం వుండే ప్రాంతాలు మన రాష్ట్రంలో లేవు. ఆనాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వేసిన 0-2-0, 0-4-0, 0-6-0 పన్నుల రేట్లు యీ ప్రాంతాల వారిపైనే వేశారు. అన్యాయం చేస్తున్నవాడికికూడా అప్పుడప్పుడు కొంత నీతి వుంటుంది. వాడు చేసేదే అన్యాయము. వచ్చినదే దేశాన్ని దోపిడి చేయడానికి. రైతులపై హెచ్చు పన్నులువేస్తే, రైతు భరించలేడేమో, రేపు తిరగబడుతారేమో మనము

exploit చేసి వ్యాపారం సాగించి మనవస్తువులను అమ్ముకోలేమేమో అన్న భయం ఆనాడు ఆ బ్రిటిష్ సామ్రాజ్య వాదులకే వుండెను దేశంలో పన్నులు హెచ్చు చేయడమంటె మన వ్యాపారానికే నష్టం అనే దృష్టితో వాడు చూచాడు. 0-8-0 కన్న తక్కువ శిస్తు చెల్లింపబడుతున్న భూములు 71 లక్షల ఎకరాలని మాకు ఒక లిష్టు యిచ్చారు. ఆ లిస్టు అంతా వెతికితే నేను యిప్పుడు చెప్పినటువంటి తాలూకాలలోనే 60 లక్షల ఎకరాల భూమిపై 0-8-0 కంటె తక్కువ శిస్తు చెల్లింపబడుతోంది మంత్రిగారికి వారిపై ఎంత దయకలిగిదంటే అనంతపురం జిల్లాలో శిస్తును ఎనిమిది రేట్లు పెంచుదామనుకొని 4 రెట్లు మాత్రమే పెంచామని చెప్పుతున్నారు మిగతా వారందరిపై 75% increase చేసారు వారికి మాత్రం 4 times, twice, thrice చేసారు. అందుకే చెప్పాను అధ్యక్షా యీ చట్టం ఒక తలతోక లేనిది అని, దీనికి ఒక రూలు అంటూలేదు కొంతమందికి 71%, మీకు మాత్రం 100% కాకపోతే మరి కొంతమందికి 40% అనేటటువంటి నీతి ఎందుకు వచ్చినట్టు ? ఇది చాలా జాగ్రత్తగా ఆలోచించి వొచ్చినటువంటి బిల్లు అంటున్నారు కాదు ఈ బిల్లు అసలు ఆలోచన వుండిచేసినది కాదు. గుడ్డివాని చేతిలోనికి రాయి యిస్తే అది విసిరితె ఎక్కడయినా తగులుతుంది ఎవరికైనా తగులుతుంది. అదే మోస్తరుగా వుంద యీ బిల్లుకూడా ఈ దినము దురదృష్టవశాత్తు కరువు నివారణ చర్యలు తీసుకొనడానికి ప్రభుత్వానికి time లేదు అంటున్నారు గాని దానినిగురించి ఆలోచించేటప్పుడు మరొక 20 సంవత్సరములు వరకు యీ ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించ గలదా అనిపిస్తున్నది. అంతేకాదు 62 సంవత్సరాలు పట్టుతుంది యీ కరువు నివారించడానికి అని ముఖ్యమంత్రి గారు statement చేయవచ్చు గాని పన్నులు వేయడానికి మాత్రము అయనకు యింత ఆదుర్దాఎందుకో, ఈ ఆదుర్దాలోని సగం మోతాదు కైన కరువు నివారణోపాయాలు చేపట్టితే ఎంత బాగుండును గత సంవత్సరం మీరు ఖర్చు పెట్టినది చూస్తే 1960-61 లో ఖర్చుపెట్టిన దానికన్న తక్కువ. ఈ కరువు నివారణకు, 1961-62 లోనే తక్కువగా ఖర్చుపెట్టినట్లు తెలుస్తుంది. మన రివిన్యూ మంత్రిగారు యిచ్చిన statement లోనే ఆ విషయం బట్ట బయిలు కాలేదా ! కరువునివారణ మాత్రం వారిచేత కాలేదు. కాని ఆ కరువు ప్రాంతంమీద నేడు వారి కరుణాకటాక్షం పడింది పాపము ! శివుడు మూడవ కన్ను తెరిస్తే ముందున్న వాడు భగ్గున మండి పోతాడని వారికి తెలియదు కాబోలు ఆ మూడవకన్ను మామీద ప్రసారం చేస్తే ఎట్లా ! పోనీ మహబూబ్‌నగర్ జిల్లా కాని, నల్లగొండ జిల్లా కాని ఆంధ్ర దేశంలో ఈ నాడు తక్కువ వర్ష పాతం జిల్లాలుకానీ, అట్లాగు చూస్తే మీకే ఈ విషయం తెలుస్తుంది, ఆ విధముగా మన రాష్ట్రములో వర్ష పాతం తక్కువగల ప్రాంతాలు చాలావున్నాయి ఆంధ్ర దేశంలో ఆటు గుంటూరు జిల్లాలో కొంత ప్రాంతం నెల్లూరులో కొంత ప్రాంతం, కర్నూలు, అనంతపురం, కడప, మహబూబ్‌నగర్ జిల్లాలు ఈ కోవకు చెందినవే ! మీ పన్నుల విధానం భూస్వాములకు న్యాయం చేసేదిగానూ, నిత్య కరువుతో వానలులేక అవస్త పడుతున్న

ప్రజానికానికి అన్యాయం చేసేదిగానూ ఉన్నదని చెప్పకతప్పదు గాని యిక్కడొక ప్రత్యేకత వున్నది అదేనీటి తీరునా విధింపు అసలు ఈ నీటి తీరువాలు నిర్ణయించినపుడు, మీరు అవలంబించే రూల్సు ఏమిటి? అసలు రూల్సు అంటూ వున్నాయి ఉదాహరణకు, అప్పరు పెన్నార్ ప్రోజెక్టు తీసుకొందాం(నాకుతెలుసును కాబట్టి, ప్రభుత్వం వారు మా ముందు కొన్ని లిష్టులను వుంచారు. ఎందుకయ్యా ఈ లిష్టులు యిక్కడ పెట్టారని అడిగితే, దానికొక ప్రత్యేకమైన కారణముందని మంత్రిగారు చెప్పుతున్నారు మేము గ్యారంటీగా assured water supply వున్న భూములను schedule I లో కలిపామని మంత్రిగారు అప్పుడు పెన్నారు ప్రాజెక్టు కట్టి ఎన్ని సంవత్సరాలైనదో మంత్రి గారికి తెలియదా! అది ఈ మధ్య ఎన్నిసార్లు పూర్తిగా నిండిందో మంత్రిగారు చెప్పగలరా? ఈనాడు ఎల్లనూరు Tank వుంది దానిని పూర్వకాలం శ్రీకృష్ణదేవరాయలు కట్టిపోతే, దానిమీద మీ కరుణాకటాక్షమెందుకు అదృష్టవశాత్తు అది యింతవరకు పోలేదు కాని మనం కట్టేవి ఎప్పుడుకప్పుడే పడి పోతుంటాయి అందుచేత నేనడిగేది అటువంటి Tank ను ఎందుకు మినహాయించకూడదు అప్పరు పెన్నారు ప్రాజెక్టుక్రింద వున్న భూమిమీదగాని, లేకపోతే భైరవాని తిప్ప Project భూమిమీదగాని, లేకపోతే మీరు ఈనాడు పన్నులు వెయ్యదల్చుకున్న ఎల్లనూరు Tank, చెన్న రాజస్వామి Project యివన్నీ పూర్వకాలానికి చెందిన ప్రాజెక్టులే అట్టి భూములపై మంత్రిగారు పన్నులు అదనంగా పెంచదలచుకుంటున్నారంటే చాల విచిత్రంగా వుంటుంది.

వాటి మీద మంత్రిగారు నిదానంగా పన్నులు పెంచదలచుకున్నారు. ఇప్పుడు తక్కువ ఉన్నాయి అనుకున్నారు ప్రభుత్వానికి reasoning గాని, ఒక rule గాని లేదు. కాబట్టి కొత్తగాకట్టిన ప్రాజెక్టుల క్రింద- వాటిలో నీరు వుండని లేకపోనీ- శిస్తు వేసింది Upper Pennar Project క్రింద 15 రూపాయల శిస్తు వేశారు. ఈ దినం దానిని double చేస్తాము, భయపడవద్దని అంటున్నారు. రు 28 నుండి26 వరకు తగ్గించామని మామీపు తట్టుతే ఎంత ఆనందంగా వుంటుంది? 15 నుంచి 26కు గదా పెంచింది- పండేదేమో 5 ఏండ్లకు ఒకసారి- పండినప్పుడు 26 ఇచ్చుకోవాలంటే, ఇది ఎక్కడి నీతి? అని అడుగుతున్నాను మీరు ఇచ్చిన list gauranteed water supply ఉన్నటువంటి వాటి లిస్టేనా? ఈ list మీకు ఎవరు సప్లయి చేశారు? ఈ list కు definition ఎవరు ఇచ్చారు? ఈ list లోని gauranteed water supply ఉన్న చెరువులు ఎన్నో, ప్రాజెక్టులు ఎన్నో మంత్రిగారిని, తిరిగి వారి Secretariat ను విచారించి మాముందు పెట్టమనండి, ఇది దురదృష్టము- ఇది "దున్నపోతు ఈనిందిరా అంటే, కట్టెయ్యి మన్నట్టు" వుంది నీటి వనరులు బ్రహ్మాండంగా వున్నాయి కలకాలము కళకళ్లాడుతు వుంటుంది, కాబట్టి, భూమిపై పన్నులు వేయండని ఎవరో చెబితే గ్రుడ్డిగా మనము అనుసరించడమేనా? లేకపోతే అందులో నిజానిజాలు పరిశీలించేదా? మంత్రివర్గం ఆ నిజానిజాలను పరిశీలించవలసిన అవసరం వుంది. అట్లా పరిశీలించక

పోయినట్లయితే ఇది మంత్రివర్గంకాదు, ఇది పాలసీలు నిర్ణయించే ఒక ఐక్యమైన group కాదు ఇది ఏ Secretary చేతులలోను లేకపోతే ఏ Revenue Officers చేతులలోను ఒక కీలుబొమ్మగా ప్రవర్తించే గుంపు అవుతుంది, దానికి వ్యక్తిత్వం, స్వాతంత్ర్యం, అవసరమైన రాజకీయ నిపుణత కొరవడివుండాలి. లేకపోతే బ్రహ్మాండమైన నీటిసప్లయి జరుగుతున్న చెరువులు, బ్రహ్మాండమైన ప్రాజెక్టులు వున్నాయని చెప్పి, ఇలాంటి schedule తెచ్చి మాముందుపెట్టి మమ్ములను అంగీకరించండంటే మమ్ములను మోసంచేయడానికా? లేకపోతే తమ్ముతాము మోసం చేసుకోడానికా? లేక తెలియక చేసిందా? తెలియక అంటే ఎట్లా నమ్మకం? ఇన్ని సంవత్సరాలు పరిపాలనలో వుండి అనంతపురం జిల్లాను ఎరుగనివారుకాదు ముఖ్యమంత్రిగారు! వారు నల్లగొండ జిల్లా గురించి తెలియకపోవచ్చు - అయినా ఏదో కొంత చదువుకుంటే Nalgonda జిల్లా గురించికూడా తెలుస్తుంది అక్కడ కూడా 25″, 28″ ల వర్షం కంటే ఎక్కువ వుండదని తెలియకుండా పోతుందా? అనంతపురంకు దగ్గరగా వుంటుందనేది తెలియకుండా పోతుందా? దూరము అయినంతమాత్రాన కూడా వాస్తవాలు తెలుసుకోవడం కష్టంకాదు - అయితే దానికి అవసరమైన నైపుణ్యం, పట్టుదల కావాలి ఆ నైపుణ్యంగాని, ఆ పట్టుదల గాని ఈ మంత్రివర్గానికి లేదు - ఎందువల్ల? పేదవారిని రక్షించాలనే దృష్టిగాని, ఈనాడు పేద ప్రజానీకాన్ని ఆదుకోవాలనే దృక్పథంగాని ఈ ప్రభుత్వానికి లేదు కాబట్టి, ఇటువంటి విషయాలపై కళ్లు మూసుకోవడం జరుగుతుంది ఇంకొక విషయం. మేము ప్రాజెక్టులు కట్టించలేదా? అని అంటారు. అయితే కట్టించిన ప్రాజెక్టులమీద బ్రహ్మాండమైన నీటితీరువా అదనంగా వేయనే వేశారు దానికి తోడు betterment charge వేశారు తుంగభద్ర దిగువకాలవ క్రింద ఇప్పుడు ఎంత పన్ను వుంది ఎంత పెరుగుతుందని లెక్కవేస్తే, వీరి కరుణాకటాక్షముల వల్ల 26 రూపాయలవరకు పెరుగుతుంది దీనికితోడు ఆరు అణాల సెస్సు కలుపుకుంటే అది రూ. 35-8 అణాలు అవుతుంది. ఇంకా దీనికితోడు betterment levy రూ. 15/- లు కలుపుకుంటే సంవత్సరానికి ఒక ఎకరానికి రూ. 50-8 అణాలు అవుతుంది. ఇదేమి న్యాయమని అడుగుతున్నాను కొత్తగా కట్టిన ప్రాజెక్టుల క్రింద రూ 26/-ల నీటిశిస్తు రూ 15/- ల betterment levy వేసికూడా సంతృప్తి పడక, దానికి కొద్దిగా తోక తగిలించారు ఈ తోక పెరుగుతూనే వుంటుంది రెండు అణాల నుంచి ఇప్పుడు ఆరు అణాలకు పెరిగింది ఇది ఇంకా ఎంత పెరుగుతుందో తెలియదు ఈ నాడు ఈ పన్నుల భారం ఈ రీతిగా మోపుతూ, రైతాంగాన్ని ఎక్కువగా పంట పండించండి, అమెరికానుండి ధాన్యం తెప్పించుకుంటున్నాము, బ్రహ్మాండమైన నష్టం వస్తుంది Foreign Exchange అంతా దెబ్బతింటుంది, దేశానికి అవమానకరంగావుంది, అప్పులపాలు అవుతున్నాము, రక్షించండి, నడుము కట్టండి అని పొలికేకలు పెడుతూ, నీతి బోధలు చేస్తున్న ప్రభుత్వము, దీనిని ఆపు చేయకపోతే రైతాంగం ఎక్కువ పంట ఎలా పండించేది? అని నేను అడుగుతున్నాను. క్రొత్తగా కట్టిన ఈ ప్రాజెక్టు క్రింద తగువైన విధంగా సాగు చేయటం ఎట్లా?

అని అడుగుతున్నాను. కాబట్టి ఈ నాడు అన్ని విధాలా చూసినప్పటికి ప్రభుత్వం ప్రజల మీద పన్ను వేయడానికి నైతికంగా అధికారంలేదు. చేసిన వాగ్దానాలను ఏ మోతాదులోకూడా అమలు జరుపని, కనీసం వాగ్దానాలు చేశామని జ్ఞాపకం లేక మతి మరుపులో వున్న ఈ ప్రభుత్వాన్ని ఇప్పుడు మేల్కొలప వలసిన అవసరం వుంది. రెండవది, ఈ ప్రభుత్వానికి ఆర్థికంగా ప్రజలు ఈ డబ్బును ఇవ్వవలసిన అవసరం లేదు. కారణం? అనవసరమైన వాటికి, నిరుపయోగమైన వాటికి schemes వేసి వాటిద్వారా డబ్బును ఖర్చు పెట్టి ఆంధ్ర దేశాన్ని అప్పులపాలుచేసి, ఈ నాడు ఆ అప్పులను తీర్చుకోడానికి పన్నులు వేస్తున్నామని, ఈ పన్నులు ఇవ్వకపోతే ఆ 17 కోట్ల రూపాయల అప్పు తీర్చుకోనేది ఎట్లా? ఆ అప్పులు మీ తరఫున చేశామంటున్నారు. దేని కొరకు? ఏమేమిటో కట్టామంటారు. నేను ఒక List చదివాను మంత్రిగారి జ్ఞాపకము వుండవచ్చు ఆ రూపంగా అప్పులు చేసి ఈ నాడు వాటిని చెల్లించుకోడానికి వేస్తున్న ఈ పన్నులు 7 కోట్ల నుండి 17 కోట్ల వరకు పెరిగాయి. ఆంధ్ర దేశాన్ని అప్పుల పాలుచేసిన ఈ ప్రభుత్వం ఆ అప్పులను తీర్చుకోడానికే ఈ నాడు వేస్తున్న 10 కోట్ల రూపాయల పన్నును, వినియోగిస్తుందిగాని ఆంధ్ర దేశంలో అభ్యుదయ కార్యక్రమాలను నిర్వహించడానికి కాదు—కాబట్టి ఈ పన్నులు ఇవ్వడం అక్రమం-ఈ పన్నులు వేయడం అక్రమం-ఈ ప్రభుత్వానికి ఈనాడు ఈ పన్నులు వేయ డానికి-మూడవ కారణంగా హక్కు లేదు సాధారణంగా ఆంధ్ర దేశములోనే గాక మొత్తం భారతదేశములోని రైతాంగపు పన్నుల యొక్క చట్టాన్ని 'అ' నుండి 'ఱ' వరకు మార్చివేస్తున్న ఈ చట్టాన్ని (ఒక నెలరోజులలోనే) ఎవరిని చదువ నీయకుండా ఏవరిని అడుగకుండా, ఎవరి సలహాలు పొందకుండా, ఈ ప్రభుత్వం ఆ చట్టాన్ని Road roller వలె తయారు చేసి అందరిని దాని క్రింద నలిపివేయాలనే దృష్టితో రెండు మూడు నెలల్లో అమలు జరుపాలనే ఆతురతతో వున్నది, కాబట్టి ఆ చట్టాన్ని ప్రజలందరు తప్పనిసరిగా వ్యతిరేకించవలసిన అవసరం వుంది అపహాస్య కరమైన మరి ప్రజాసామ్య వ్యతిరేకమైన ఈ పద్ధతివల్ల భారత దేశంలో ప్రజా స్వామిక వ్యతిరేక శక్తులు తల ఎత్తుతున్నాయి. ఈ పద్ధతివల్ల భారత దేశములో ఈ నాడు అణగారి పోతున్న రైతాంగం, నిరుత్సాహ పూరితులైన ప్రజానీకం అభివృద్ధి నిరోధక శక్తులవైపు పోతున్నాయి భారత దేశములో ప్రజా స్వామ్యాన్ని రక్షించాలంటే, రైతాంగాన్ని ప్రజాస్వామ్యంవైపు నిలబెట్టుకో వాలంటే ఈ నాడు ప్రతి పక్షాలు, ప్రజలు ఐక్యమై ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాన్ని నిరాటంకంగా వ్యతిరేకించవలసిన అవసరం వుంది. ప్రభుత్వం దానిని తప్పని సరిగా withdraw చేసుకోవలసిన అవసరం వుంది. పన్నులు వేయడానికి మేము వ్యతిరేకులము కాము. పన్నులు వేసేటప్పుడు తగు సూచ నలు ఇవడానికి సిద్ధంగా వున్నాము కాని, ఒక్క నెలలో-కట్టల మీద కట్టలు తెచ్చి మా tables మీద వేసి, ఇవి చదవండి, కూడండి, జాగ్రత్తగా పరిశీలించండి, ఆంధ్ర దేశముయొక్క Land Revenue ను అంతా మీరు ఒక్క రాత్రిలోనే

ఆకళింపు చేసుకొని మరునటి దినమే సలహాలు ఇవ్వమని చెబుతున్న ఈ ప్రభుత్వానికి నిజంగా వాస్తవం తెలియదా ? వారు చదువగలుగుతారా ? వారికి అర్థం అయిందా ? ఎందుకు ఈ అసహ్యాకరమైన ఆదుర్దా అని నా ప్రశ్న ఈ చట్టం ప్రజా వ్యతిరేకమైన చట్టం, తెచ్చినటువంటి పద్ధతి ప్రజా వ్యతిరేకమైన పద్ధతి—ఇట్లానే కొనసాగితే ప్రజాస్వామ్య లక్ష్యం నెరవేరదు, ఇది ప్రజాస్వామ్యాన్ని ఏనాడో ఒకనాడు ప్రమాద-పూరితమైన పరిస్థితుల్లోకి ఈడ్చుకుని పోతుంది. కాబట్టి ఆర్థికంగా రాజకీయంగా, నైతికంగా ఈ చట్టం చేయడానికి హక్కు లేదని ప్రభుత్వానికి జ్ఞాపకం చేస్తూ సెలవు తీసుకుంటాను.

* శ్రీ జె వెంగళరావు (వేంసూర్) —అధ్యక్షా, Select Committee report వచ్చినతరువాత మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి దానిని నేను బలపరుస్తున్నాను నేను కూడా Select Committee లో ఒక సభ్యుడనే గనుక ఎక్కువ వివరంగా, మీద్వారా, ఈ సభవారికి నేను కొన్ని విషయాలు చెప్ప దలచుకున్నాను ముఖ్యంగా పన్ను వేయాలా లేదా, పన్ను వేయడం అవసరమా అనే విషయాన్ని మొట్టమొదటగా చర్చించినప్పుడు, నాగిరెడ్డిగారు చెప్పినట్లుగా, మరి Select Committee లో నేను సభ్యుడుగా ఉండి తెలుసుకొన్నదాన్ని బట్టి చూస్తే, ఒక్క స్వతంత్రపార్టీ తప్ప వారి అభిప్రాయం కూడా dissent note ద్వారా తెలుసుకొన్నాము—అన్ని రాజకీయపార్టీలు పన్ను వేయాలి ఏదో రూపములో. ఈ అయిదుకోట్లు సేకరించాలి లేకపోతే యీ plan కార్యక్రమము అవదు అనే అభిప్రాయము కలిగిఉన్నట్లు నేను తెలుసుకొన్నాను.

శ్రీ కె ఎల్ నరసింహారావు —నేను మాత్రం స్పష్టంగా చెప్పాను ఒక నయాపైసా కూడా వేయడానికి వీలులేదని.

శ్రీ జె వెంగళరావు —నేను కె. ఎల్. నరసింహారావుగారు చెప్పారని చెప్పలేదు తెలుసుకొన్నానని చెప్పాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ .—వాదోపవాదాలు చేయకుంటె బాగుంటుంది ఉపన్యాసం తరువాత, తమకు అవకాశం వచ్చినప్పుడు దానికి reply చెప్పితే బాగుంటుంది

శ్రీ కె. ఎల్. నరసింహారావు ·—ఆయన Select Committee విషయం చెప్పినారు గనుక, నేను నిఖరంగా ఆ విషయం చెపుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ·—తమకు అవకాశం వచ్చినపుడు ఆ విషయం గురించి సమాధానం చెప్పితే బాగుంటుంది

శ్రీ జె వెంగళరావు —నేను పేర్లు చెప్పడంలేదు. Communist Party వారు యిచ్చినటువంటి dissent note ను ఒకసారి చదవమని అంటున్నాను. అంతే కాదు. Communist సభ్యులు Select Committee లో చెప్పినటువంటి మాటలు కూడా ఈ వేళ proceedings లో ఉన్నాయి. వారి dissent note లో

పన్నులు వేయవచ్చుగాని కనీసం పదిరూపాయలు శిస్తు కట్టేటటువంటి వారినైనా మినహాయించాలని, లేకపోతే ఒక ఎకరా పల్లము, 5 ఎకరాలు మెట్ట ఉన్నటువంటి వాళ్లను మినహాయించాలని ఉన్నది. ఆ విధంగా వారి dissent చెప్పుతున్నది నేను వేరే చెప్పనవసరంలేదు, ఈనాడు ఉపన్యాసములు చూచినా, ఊరేగింపులు చూచినా, వ్యవహారాలు చూచినా దీనికి వ్యతిరేకంగా ఉన్నటువంటి ధోరణి కన్పడుతున్నది. ఇందాకా నాగిరెడ్డిగారు చెప్పారు నిద్రపోతున్నటువంటి వారిని మేల్కొల్పవచ్చును గాని నిద్రపోతున్నట్లు నటిస్తున్నటువంటి వారిని మేల్కొల్పడం కష్టము అని నేనుకూడ అదే చెప్పుతున్నాను. పన్నులు వేయాలని అందరికీ తెలుసును పన్నులు వేయనిదే ఇక్కడ ప్రభుత్వము పరిపాలించడం కష్టము. మనకు రోజు రోజుకు పెరిగిపోతున్న కోర్కెలను నెరవేర్చుకొనడం కష్టము అనే విషయం అందరికి తెలిసినటువంటిదే. మాకన్న బాగా చదువుకొని అనుభవము గడించినవారు తెలియక చెప్పుతున్నారని నేను అనుకోవడంలేదు. కాని ఏదిచేసినా వ్యతిరేకించడము, తద్వారా రాజకీయ ప్రయోజనాలు సాధించుకోవడమే మార్గంగా పెట్టుకున్న ప్రతిపక్ష సభ్యులు ఈ విషయంగురించి పెద్దగా ఉపన్యాసాలు చెప్పుతారని నేను ఎప్పుడో expect చేశాను పేదవాళ్లమీద పన్నుల భారము ఎక్కువ అయిపోతున్నదని, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు ధనవంతులను ఉద్ధరించడానికి ప్రవేశ పెట్టబడిందని చెప్పారు కాని ధనవంతులపైన వేస్తే మాత్రం ఊరుకుంటారా అని నేను అడుగుతున్నాను Sales tax పెంచినప్పుడు వర్తకుల వద్దకు పోయి అదే చెప్పారు. ప్రభుత్వము వారిని పీడిస్తున్నదని. ఏ రూపములో పన్ను వేసినప్పటికీ, యదార్థంగా మంచి ఉద్దేశంలో ఆలోచిస్తే పెద్ద బాధలేదు. కనుక పది వేసినా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక రాజకీయ ఉద్యమంగా తీసుకొని పనిచేయాలని, ఈవేళ ప్రతిపక్ష పార్టీలు నడుము కట్టుకున్నట్లుగా ఈ ప్రదర్శనాలు, జిల్లాలలో సమావేశాలు, ఉపన్యాసాలు జరుగుతున్నాయని మనం వేరుగా అర్థం చేసుకోకుండానే అర్థం అవుతుంది ప్రభుత్వము ఈ శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఈ వేళ Select Committee report కు ఒకసారి పోల్చి చూచుకొమ్మని నేను చెప్పుతున్నాను. మొత్తానికి, ఎవరిమీద కూడ పన్ను వేయకుండా ఉండడం ఎవరితరం కాదు. అందువల్ల ఆవిధంగా ఉద్దేశించబడిందికాదు ఈ బిల్లు కూడా. ఎవరో ఒకరిమీద పన్నులువేయాలి రైతులమీద, భూములమీదవేసి ఒక అయిదుకోట్ల రూపాయలు సంపాదించాలి, ఏదైనా ఒక రూపములో, సాధ్యమైనంతవరకు కొంతవరకు బీదవాళ్లమీద, వెనుకబడిన ప్రాంతాలలో నీటివసరులు లేనటువంటి ప్రాంతాలలో పన్నుపడకుండా తప్పించాలని మేము ప్రయత్నం చేశాము. దాంట్లో కొంతవరకు సఫలీకృతులు అయ్యామని మాత్రం మనవి చేస్తున్నాను మనము ఏదో ఒక రూపంగా పన్ను సంపాదించి మన కార్యక్రమాలను నిరాటంకంగా సాధించుకోవాలి మంత్రిగారు ఇందాకా చెప్పినట్లుగా కొంతమంది మీద కొంత ఎక్కువగా పడిఉండవచ్చు, అది సహజమే. ఈ విషయమై ఇంత గగ్గోలు, ఇంత ఆందోళన, ఇంత ఉపన్యాసాలు జరుగుతాయని

వాటిని ఎదుర్కొనక తప్పదని మేము అనుకొన్నాము ఈరోజు పన్నులు వేయవద్దని పన్నులు ఎగ్గొట్టుమని చెప్పేవాడు దేవుడికంటె గొప్పవాడు. ఆవిధంగా పెద్ద ఉపన్యాసాలు చేయవచ్చు అది చాలా సులభం తాత్కాలికంగా దానికి value ఉంటుంది పన్నులు వేయాలి, కొద్దోగొప్పో మనంభరించాలి అని చెప్పేటటువంటి వారికి ఉపన్యాసము జోరుగా చెప్పడానికి సాధ్యంకాదు. అది కొంత బాధాకరంగా ఉంటుంది Select committee లో మేము ప్రయత్నం చేశాము, బీదవాళ్లమీద వెనుకబడిన ప్రాంతాలలో పడకుండా కొంతమందిని తప్పించడానికి. Clause 3 లో dry assessment కు cent per cent పెంచాలని బిల్లులో మొదట చేశాము. కాని select committee లో అది 75 per cent వరకు తీసుకొని రాబడింది. మెరకలో వున్నటువంటి రైతులకు, వెనుకటిది పోల్చిచూస్తే చాలా లాభమని మనవి చేస్తున్నాను. ఈ నాడు commercial work పోగాకు వేసినా, మిర్చి వేసినా, వేరు శనగవేసినా, ఇక వ్యాపార పంటలు వేసినా, వాటిమీద sur charge లేదు దాని వలన ఈనాడు వారికి ఎంతో లాభముగా ఉన్నది కాబట్టి ఈ 75 percent పెంచినందువలన వారికి నిజంగా భారము లేదని మనవిచేస్తున్నాను. కనుక ఏది వేసినా వ్యతిరేకించడం సరిఅయిన విధానమేమో ఒకసారి ఆత్మపరిశోధన చేసు కొమ్మనివారికి మనవిచేస్తున్నాను ఇందాక నాగిరెడ్డిగారు చెప్పారు మెరక మీద 0-8-0 వేయడం అన్యాయమని అది కప్పు కాఫీ వెలలేదు ఎకరాకు 0-8-0 వేస్తేఅది భారము అవుతుందా ? 1-0-0 ఉన్నదానిని 0-8-0 కి దించడమైంది. 0-8-0 కు తగ్గించడంలో ఘనత లేదని వారుచెప్పారు. రాయలసీమలో ఈనాడు assessment చూస్తే, 17 nP లు minimum ఉన్నది. ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్నప్పుడు, మనకార్యక్రమాలు రోజు రోజుకు పెరిగిపోతున్నప్పుడు, అర్ధరూపాయకూడ మెరకమీద వేయవద్దు అని చెప్పడంలో అర్థంలేదు. తరువాత తెలంగాణాలో, రాయలసీమలో మానావారి భూములు, ఆస్మాంతరీ అనేటటువంటి భూములు ఉన్నాయి. ఈ బిల్లులో వాటికి ఉద్దేశించబడలేదు. కాని వాటి విషయం చర్చించి వర్షం కురిసినటువంటి భూములలో తరి రేటు వేయడం న్యాయంకాదు దానిని మెరక క్రిందమార్చుకొని dry assessment గా తీసుకొని దానిమీద 75 percent enhancement ఉండాలని చెప్పితే, అక్కడ అంగీకరించడం జరిగింది. Clause 3 క్రింద దానిని కూడ చేర్చడం జరిగింది. ఇది అన్యాయమా అని అడుగుతున్నాను. ఆస్మాంతరీ rain-fed wet lands కు 5, 6 రూపాయలు శిస్తు కట్టేటటువంటి వాటికి రెండు రూపాయలు శిస్తు వేస్తే అన్యాయమా అని అడుగు తున్నాను నిజంగా బీదవారు అడవి ప్రాంతాలలో ఉన్నటువంటి కోయలు ఈ రకంగా జీవించేవాళ్లు ఎక్కువగా ఉన్నారు. వీరికి ఇంతకన్న మంచిమార్గం ఏమి టని అడుగుతున్నాను ఏదోకావాలని వ్యతిరేకిస్తే తప్ప ఇదిచాలా చక్కని బిల్లు అనిచెప్పక తప్పదు నేను ఒక వెనుకబడిన ప్రాంతం వాడినే, నాకూ పల్లెటూళ్ల సంగతి తెలుసు రైతుల విషయము నాకు బాగాతెలుసు అందువల్ల ఈ rain-fed lands ను dry category క్రింద fix up చేశాము. కనీసం దీనినైనా వారు

consider చేయక తప్పదు. ఇంత చక్కగా, న్యాయంగా చేసినప్పటికినీ వ్యతిరేకిస్తే, వారు సదుద్దేశంతో ఆలోచిస్తున్నారని అనుకోడానికి వీలులేదు.

(*Mr Speaker in the Chair*)

అందులో పెద్దభారం ఉందని వ్యతిరేకిస్తే అర్థంఉన్నది క్లాజు 4లో, క్లాజ్ 1 భూములమీద ఎక్కువ పడింది అంటే అది వ్యతిరేకిస్తే వప్పుకొంటాను సౌకర్యం కలిగించిన దాని మీద కూడ సంతృప్తి చెందకుండా వ్యతిరేకించి అర్ద రూపాయి వేయటం దండుగ, ఘోరాతిఘోరము అంటే అది ఎక్కడి న్యాయమో అర్థం కావటంలేదు. మంచి ఉన్నా చెప్పదలచుకొనుట లేదని అనుకొంటున్నాను. క్లాజు 3 విషయంలో సెలెక్టు కమిటిలో ప్రభుత్వం మావత్తిడివల్ల పట్టుదల వదలి ఎంతో దిగజారింది మేము ప్రత్యేకం ముద్ర కొట్టేవారం కాదు. మాకూ రైతులసంగతి తెలుసు వారు వోట్లు ఇచ్చి పంపిస్తేనే వచ్చినాము. వారి పస్థితులను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలి. మేము చేసిన సూచనలు ప్రభుత్వం అంగీకరించింది. మానావారి భూములు, ఆస్మాంతరీ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయంచక్కనిది వేల, లతుల, రైతులకు, బీదవారికి, అడవులలో ఉన్నవారికి చాల లాభం కలుగుతుందని చెబుతున్నాను. క్లాజు 4—మొట్టమొదట బిల్లులో ప్రవేశపెట్టిన దానినిబట్టి చూస్తే, ఆ బిల్లులో ఉన్నది ఉన్నట్లువస్తే ఇంకా ఎంతగోల ఉండేదో అర్థంకాదు Class 1- 8 నెలలు అంతకన్న ఎక్కువ నీరు సప్లైచేసిన చెరువులకు 20 నుంచి 28 వరకు వేయాలని బిల్లు ఉద్దేశం అది అన్యాయమని మేము తీవ్రంగా చెప్పాము 8 నెలలు నీరు వచ్చేవి చెరువుల విషయంలో కలెక్టరుకు అధికారం ఇచ్చి కలెక్టరు నోటిఫైచేసేట్లు చేస్తే రైతులకు అపకారం జరుగుతుందని చెబితే, మార్పుతేవాలని ప్రభుత్వంమీద వత్తిడితెస్తే, వారు అంగీకరించారు, కేపిటల్ అకౌంట్స్, రెవిన్యూ ఎకౌంట్స్ maintain చేసే major medium size project కు తప్ప మిగతా చెరువులను రెండవ కేటగరిక్రింద తీసుకురావటానికి ప్రభుత్వం సెలెక్టు కమిటీలో అంగీకరించింది దీనివల్ల రైతులకు లాభం కలిగిందా, నష్టం కలిగిందా, అని అడుగుతున్నాను 79 సోర్సెస్—నాగిరెడ్డిగారు చెప్పినట్లు కొన్ని నీరు లేనివి ఉన్నవి, ప్రభుత్వానికి అధికారం ఇచ్చాము. ప్రజలు రిప్రెజెంట్ చేసుకుంటే ఆ సోర్సెస్‌నుంచి తగ్గించే అధికారం, ఎక్కించే అధికారం, ప్రభుత్వానికి కల్పించబడింది. యదార్థముగా నీరు లేకపోతే ప్రభుత్వం అది సరైనది అనుకుంటే, ఈ షెడ్యూలు నుంచి తొలగించే అవకాశం ఉన్నది రెండవ కేటగరిలో, మొదట బిల్లులో లేకపోయినవి పెద్ద పెద్ద చెరువులు తీసుకురాబడినవి. కలెక్టరును నోటిఫైచేసే అధికారం ఉంటే రైతులకు నష్టం కలుగుతుందని, మేజర్, మీడియమ్ సైజ్ ప్రాజెక్టులుకాని వాటిని రెండవ కేటగరీగా తీసుకురావాలని 9 నుంచి 15 వరకు రేటువేయాలని నిర్ణయం తీసుకోబడింది. వెనకబడిన ప్రాంతాల వారయినప్పటికీ కనీసం రు. 9/- అయిన శిస్తుయివ్వలేకపోతే, ఎట్లా డబ్బువస్తుంది, ఎట్లా కార్యక్రమాలు చేసుకోగలం ? ఏ రకంగా లోటు పూడ్చుకుంటాము? ఇందాక ఉపన్యాసాలు చెప్పినవారు, బయట పేపర్సులో చేసే ప్రకటనలలో ఒక బస్తా పన్ను యివ్వవచ్చును అన్నారు కాని ½బస్తాయే వేశాము.

అన్యాయం జరగలేదు మంచి సోర్సెస్ ఉన్నవాటికి 9 నుంచి 15 వరకు రేటు పడింది. అంతమాత్రం పన్ను కట్టకపోతే న్యాయంలేదు 4 వ సెక్షన్‌లో ఇదివరకు బిల్లులో పొందుపరచబడనిది 3 వ కేటగిరి ఏర్పాటు చేశారు. 20 ఎకరాల కుంటలు అంతకు లోపు settled ఆయకట్టు ఉన్న చెరువులక్రింద ఈ కేటగిరీనుంచి తగ్గించి 6 minimum, 12 maximum enhancement 16 పెట్టాలో కొత్త క్లాజు పెట్టారు ప్రభుత్వం ఎంతో తర్జనభర్జన పడింది దీనివల్ల 1 కోటి రూపాయలు ఆదాయం తగ్గుతుందని అనుకొన్నా బీదవారికి వెనుకపడినప్రాంతం వారికి లాభం కలుగుతుందనే ఉద్దేశంతో చిన్న కుంటలక్రింద రేటు పెరగకుండ enhancement ఎక్కువ percentage పెరగకుండ క్లాజు పొందుపరచుకొన్నాము. ఇది పేదవారికి, వెనకపడినవారికి లాభం కలుగజేయటానికి చేశామా ? లేక జమీందార్లకు, జాగీర్దారకు, పెద్దపెద్దవారికి లాభం కలగజేయటానికి చేశామా?- ఆలోచించాలి. క్లాజు 4 లో 1 వ క్లాసు భూముల గురించి ఆందోళన ఆంధ్ర దేశంలో ఉన్నమాట నిజమే నాగిరెడ్డిగారు చెప్పారు—ఆంధ్ర ప్రజానీకం చైతన్యవంతమైనదని, ప్రభుత్వం ఎదుర్కొనటానికి తలక్రిందులు కావాలని చెప్పారు భారత దేశంలో అన్ని రాష్ట్రాలవారు పన్నులు వేస్తున్నారు పంజాబ్, మైసూరు, మద్రాసులలో వారుకూడా పన్నులు ఎక్కించకుండ కార్యక్రమాలు చేయుటలేదు ప్రత్యేకం ఆంధ్రదేశంలోని రైతులను పీడించుకు తినుటకు ఇవి వేయుటలేదు. ఇక్కడ ఉన్న అత్యధిక శాసన సభ్యులుగాని, మంత్రులుగాని-అందరూ రైతు కుటుంబం నుంచి వచ్చినవారే రైతులయొక్క మెడలు కోసి, సర్వ నాశనం చేయటానికి వచ్చినవారు కారు వ్యవసాయమే ముఖ్యమైన ఆధారం. రాజకీయాలమీద బ్రతికేవారం కాదు. ఎలెక్షన్సులో ఈ పన్నుల మాట చెప్పకుండా, ఎలెక్షన్సు అయిన తరువాత మోసము చేస్తున్నారని చెప్పుట సరైనది కాదు ఎలెక్షన్సుకు ముందే కాంగ్రెసువారు మూడవ ప్రణాళికా కార్యక్రమం రూపొందించారు ఈ రాష్ట్రములో ఇన్ని కోట్లు ఖర్చుపెట్టుతాము, ఇంత మొత్తం పన్నుల రూపంలో రావాలని నిర్ణయం చేసుకొన్నాము-అది రైతులమీదనా, మోటార్సుమీదనా, వర్తకులమీదనా, ఇంకెవరి మీద వేస్తాము అనేది చెప్పలేదుగాని ఏదో రూపములో వేసుకోవాలనుకున్నాము. అయినప్పుడు ఇది ఎట్లా మోసం అవుతుంది ? రాజకీయ ప్రచారంకోసం, ప్రభుత్వం ఎంత చేసినా వ్యతిరేకంగా మాట్లాడాలనే ధోరణిలో ముందుగా నిర్ణయించుకొన్న మాటలు తప్ప, ఇది ప్రభుత్వంవారు మోసం చేయటం ఎట్లా అవుతుందని అడుగుతున్నాను కాంగ్రెసువారుకూడ ప్రజలవద్దకు వెళ్ళవలసిన వారేననేది గుర్తుంచుకోవాలి.

క్లాజు 5 లో పర్రె కాల్వల క్రింద, spring channels క్రింద భూములు dry క్రింద treat చేసి dry assessment ప్రకారం 75% చేసి 5 రూపాయులు fixed water rate వేయాలని బిల్లుయొక్క ఉద్దేశం. దీనిలో సెలెక్టు కమిటీలో చాలా మార్పులు తీసుకురావటానికి అవకాశం కలిగింది. ప్రభుత్వం ఒప్పుకొన్నది.

Maximum రు 4 లు వేయాలి అంతకన్న ఎక్కువగా వేయటానికి వీలులేదని fixed గా గీతగీసి ఆపుచేయబడింది.

ఈ బిల్లు పరిశీలించేటప్పుడు, అడిగిన information సక్రమంగా అధికారుల నుంచి రాలేదన్నారు అది ఆశ్చర్యకరంగా ఉన్నది మేము కూర్చొన్న 6 సమావేశాలలోకూడ అధికారులు నిమిషాలమీద—కలెక్టర్లునుంచి, రెవిన్యూ బోర్డునుంచి, రెవిన్యూ సెక్రెటేరియట్ నుంచి మేము మోసుకుపోవటానికి వీలు లేనంత information తెప్పించి ఇచ్చారు నిర్మాణాత్మకమైన సూచనలు చేయాలని అడిగారు. కాని ఏవో ఆక్షేపణలు చేస్తూ ఆ రూపేణ కాలయాపన చేయాలని, బిల్లు తొందరగా అసెంబ్లీకి రాకుండ చేయాలని ప్రయత్నించారు. క్షమించాలి వారి అబ్జెక్షన్సు అదేరకమైనవి

శ్రీ జి లచ్చన్న — గౌరవసభ్యులు పాస్ చేసిన రిమార్కులలో క్షమించాలి అంటూనే క్షమించరాని పదాలు వాడుతున్నారు. గౌరవసభ్యులు తమ హద్దులు అధిగమించటం అవుతుందేమోనని నా మనవి. ప్రతిపక్షంవారు ఫిగర్సు అడగటం తెలుసుకోవటానికిగాదు, కాలయాపన చేయటానికే అడుగుతున్నారు' అని గౌరవసభ్యులు రిమార్క్ చేయటం - అది అధిక ప్రసంగం అవుతుందేమో - అది తమరు సరిదిద్దాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి — ఇప్పుడు లచ్చన్నగారి ప్రసంగంకూడ అధికప్రసంగం అవుతుందేమో! అదికూడ ఆలోచించవలసిన విషయము.

శ్రీ జె వెంగళరావు — అధ్యక్షా, ఎవరైనా హద్దుమీరితే అది అరికట్టే అధికారం మీకు ఉందిగాని, గౌరవసభ్యునికి లేదు కాబట్టి గౌరవసభ్యులు ఆ విధంగా భావించటం పొరపాటు సెలక్టుకమిటీ స్టేజ్‌లో యీ బిల్లుపై క్లాజు వారీ చర్చకూడ చాలా వివరంగా జరిగింది. తొందరపాటుగా, హడావుడిగా యీ బిల్లు పాస్ చేయకపోతే కొంపమునుగుతుందనే ఉద్దేశమేమీ ప్రభుత్వానికి లేదు ప్రభుత్వం కావలసిన టైమ్ ఇచ్చి, అందరికీ నచ్చచెప్పి, ఇందులో ఉన్న మంచిచెడులను పరిశీలించి నిర్ణయాలు తీసుకొనుటకు ప్రయత్నం చేశారు. ప్రభుత్వం సెలక్టుకమిటీలో కూడ మెంబర్స్ చేసిన సూచనలన్నీ చాలా శ్రద్ధతో, ఓపికగా వినటానికి ప్రయత్నం చేశారు కాని దురదృష్టవశాత్తు స్వతంత్రపార్టీ వారి అభిప్రాయాలు సెలక్టుకమిటీలో సభ్యులు వినటానికి అవకాశం లేక పోయింది. వారిచ్చిన డిసెంట్ నోట్ ద్వారా వారి అభిప్రాయాలు తెలిసినవి. సెలక్టుకమిటీలో సుందరయ్యగారు - కమ్యూనిస్టుపార్టీవారు చాలా ఓపికగా కూర్చుని చర్చలు జరిపారు. ఇప్పుడిక్కడ ఒప్పుకోకపోయినా, అప్పుడక్కడ వారు కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు చేశారు సామాన్య రైతులపైన పెద్ద భారం పడకుండా, కొద్దో గొప్పో ఉన్నవారిపై కొద్దిగా పన్నువేసి ఆదాయం సంపాదించి యీ ప్లాను కార్యక్రమాలు నిర్విఘ్నంగా సాగించాలనే ఉద్దేశ్యంతో సెలక్టుకమిటీ సభ్యులు అధికసంఖ్యలో యీ రిపోర్టును ఆమోదించటం జరిగింది కాబట్టి ఏదో తొందర తొందరగా ఇది పాస్ చేసుకోవాలనే ఉద్దేశ్యంకాదు. ఈ

విషయం ప్రతిపక్షాలకు తెలియనటువంటివి కాదు. అయితే యీ అవకాశాన్ని ఉపయోగించుకొని, ప్రజలలో రాజకీయ ప్రాబల్యం, బలం సంపాదించుకోటానికి ప్రతిపక్షంవారు ప్రయత్నిస్తున్నారు అంతేగాని ప్రతిపక్షంవారే ఇప్పుడు అధికారంలో ఉంటే, ఇప్పుడు మేము సూచించినదానికన్నా ఎక్కువ పన్నే వేశేవారు. "ఎక్కువపన్నులు వేయాలి, డబ్బు సంపాదించాలి పన్నులు వేయకపోతే, అధికంగా ధనం సేకరించకపోతే యీనాడు అభివృద్ధి కార్యక్రమాలు మనం చేయలేము" అన్నది వారికి తెలియందికాదు మనం ప్రతి బడ్జెట్ డిమాండ్‌లోను కేటాయించబడిన మొత్తం చాలదని, ఇంకా హెచ్చు డబ్బు ఖర్చుపెట్టాలని చెప్పి ఉన్నాము. ఒక్క విద్యాశాఖమీదనే 20 కోట్లు ఖర్చుపెడుతున్నప్పుడు - అది చాలదు, ఇంకా హెచ్చు ఖర్చుపెట్టాలని మనం అధ్యక్షులవారిద్వారా ప్రభుత్వానికి విన్నవించుకొన్నాము అటువంటప్పుడు యీ డబ్బు అంతా ఎక్కడనుండి తేవాలి ? ఎవరితో పోట్లాడితే డబ్బు వస్తుంది ? డబ్బు డైరెక్టుగాగాని, ఇండైరెక్టుగా గాని టాక్సువేస్తే వస్తుందా ? ఎట్లా వస్తుంది ? అన్నది ఆలోచించమని అడుగుతున్నాను ఇవాళ ప్రభుత్వం పన్నులువేస్తున్నారు కాబట్టి, ప్రభుత్వంమీద గాలిదుమారం లేవదీయాలి, దుమ్మెత్తిపోయాలి, ప్రజలలో ప్రభుత్వము ఎడల వ్యతిరేకభావం తీసుకువచ్చి తద్వారా మనం బాగుపడాలి - అనేవిధంగా ఆలోచిస్తే లాభంలేదు ఈ ప్రభుత్వం అందుకు భయపడదని నేను అనుకొంటున్నాను. పన్నులు వేసినపుడు - ఆ ధైర్యం ప్రభుత్వానికి ఉంది, ఉండితీరాలి జండాలు పట్టుకొని ఊరేగింపులు చేసినంతమాత్రమున ప్రభుత్వము భయపడి యీ బిల్లును ఉపసంహరించుకొంటారని అనుకోవటం పొరపాటు. పన్నులువేయటం ప్రజావ్యతిరేకత, ప్రభుత్వం చేస్తున్నది ప్రజావ్యతిరేక కార్యక్రమం - అని అనుకొంటే అది పొరపాటు ఆంధ్రప్రజానీకం ప్రతిపక్షంచేసే ప్రచారానికి మోసపోయేది కాదని చెబుతున్నాను. "ఆంధ్రప్రజానీకం చాలా ఉత్తేజకరమైనటువంటిది, అగ్నిగుండంలాంటిది, పేలిపోతుంది" అని చెప్పారు ఆంధ్రప్రజానీకం ఇంత అజ్ఞానంగా ఉద్రేకపరిస్తే ఉద్రేకపడేది కాదు వారు యదార్థమైన విషయాలు ఆలోచిస్తారు, ఆలోచించగలరు మన రాష్ట్ర అవసరాలు తీర్చటానికి డబ్బు కావాలా ? లేదా? మనయొక్క కార్యక్రమాలు ఏమిటి ? మన టార్గెట్స్ ఎట్లా పెట్టుకొన్నాము ? వాటిని ఎట్లా సాధించాలి అన్నది ఆలోచించవలసిన అవసరం ఉంది అన్నది ఆంధ్రప్రజానీకానికి తెలియందికాదు. ఆంధ్రప్రజానీకంలో మధ్యతరగతివారు చాలా తెలివిగలవారు. వారు బాగా ఆలోచిస్తారు ఏదో చౌకబారుగా రెచ్చగొడితే రెచ్చిపోయేవారు కాదు తప్పనిసరి అయితే ప్రభుత్వం రైతులపైన పన్ను వేస్తున్నదేగాని, ఏదో దురుద్దేశంతోగాని, కక్ష సాధించాలనిగాని యీ పన్ను వేయటం లేదని, ప్రజలు తెలుసుకొంటారనే ఆశ ఉంది. ప్రభుత్వం యీ బిల్లును సదుద్దేశంతో ప్రవేశపెట్టారు. రైతులకు అనేకవిధాల సౌకర్యాలు కల్పిస్తూ సెలక్టు కమిటీ రిపోర్టు ఇవ్వబడింది తొందరపడి, యీ బిల్లు పాస్‌చేసి బయటపడాలనే ఉద్దేశ్యం యీ ప్రభుత్వానికి లేదని మనవిచేస్తున్నాను ఈ బిల్లును నేను బలపరుస్తూ, యీ బిల్లును ప్రవేశపెట్టటంలో ప్రభుత్వానికి ఉన్న సదుద్దేశాన్ని ప్రతిపక్షం

గ్రహించి, ఇప్పటికైనా తమ పంథాను మార్చుకొని యీ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించేటట్లు చేయాలని మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న — అధ్యక్షా, ప్రభుత్వం పన్నులు వేయకూడదనే సిద్ధాంతాన్ని దృష్టిలో పెట్టుకొనిగాని, ప్రభుత్వం పనులు చేయటానికి డబ్బు అవసరం లేదనే అభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొనిగాని యీ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నామనే గౌరవసభ్యునియొక్క భావము అర్థరహితము, ఆధారరహితమైనదని మనవిచేస్తున్నాను ఈనాడు అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెసు పెద్దలు "రైతుకు భూమిపైన ఎంతో లాభం వస్తున్నది, భూములు బలపడినవి, రైతులు బాగా బలిసినారు, కాబట్టి వారిపైన ఇంకా పన్నువేయాలి" అని చెబుతున్నారు స్వాతంత్రపోరాట సంగ్రామ సందర్భంలో "రైతుపైన పన్ను విధించే విధానం చాలా అన్యాయమైంది, మిగతా వృత్తులవారిపై విధించే పన్నుల విధానానికి, రైతులమీద విధించే భూమిశిస్తు విధానానికి తేడా ఏమిటి? పంట పండినా ఎండినా, ఎకరానికి పదిరూపాయలు - సెంటుకు రు 0-8-0 కట్టాలనే సూత్రం నిరంకుశమైనది, ఇది బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తెచ్చిపెట్టినటువంటి దుర్మార్గమైన పద్ధతి, ఈ పద్ధతిని మనం ప్రతిఘటించాలి, మనకు స్వరాజ్యం వస్తేగాని యీ పద్ధతి పోవడానికి సావకాశం ఉండదు" అని భూమి ఆకాశం బ్రద్దలయ్యేటట్లుగా, రైతులు ఉబ్బి తబ్బిబ్బులయ్యేట్లుగా మనమందరం ప్రచారాలు, ప్రసంగాలు, ప్రకటనలు చేసినవారమనే సంగతి కాంగ్రెస్‌లో ఉన్న పాతవారికి జ్ఞాపకం ఉంటుంది, కొత్తవారు యీ విషయం తెలుసుకొంటారని నా మనవి. పన్ను దేనిమీద వేయాలి? పన్ను దేనికి? లాభంమీద పన్నువేయాలి లాభం వచ్చేదానినిబట్టి పన్ను వేయాలి. వ్యవసాయవృత్తిలో ఇంతలాభం వచ్చేవారిపై ఇంతపన్ను, నూరు రూపాయలు లాభం వచ్చేవారిపై ఇంతపన్ను, రెండొందలు లాభం వచ్చేవారిపై ఇంతపన్ను - అని విధించాలి ఆ సూత్రం అవలంబించాలి; ఆ పద్ధతి పరిశీలించండి - అంతవరకు యీ బిల్లు వాయిదా వేయండి అని మేము కోరుతున్నాము. "మేము పరిశీలించవలసిన పనిలేదు, ప్రజాభిప్రాయం మాకు తెలుసు, మా ప్రక్క ప్రజలు ఉండబట్టే మాకు పెద్ద మెజారిటీ వచ్చింది; కాబట్టి మేము ఆలోచించవలసిన పనిలేదు" అని యీనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ అనుకొంటే దానివల్ల ప్రయోజనంలేదు వ్యవసాయవృత్తిలో ఏ ఏ కమతాలవారు ఎంతెంత ఆదాయాలు పొందుతున్నారు అన్నది ఆలోచించాలి. ఏ తరంలో రైతు ఎంత ఆదాయం సంపాదిస్తున్నాడు? ప్రభుత్వం నిర్ణయించిన సీలింగ్ భూవసతిగల రైతుకు ఎంత ఆదాయం వస్తుంది? ఎంత ఖర్చు అవుతుంది? ఎంత మిగులుతుంది? — అన్నది పరిశీలించండి. ఆ మిగిలినదానిపై పన్ను వేయండి, అని చెబుతున్నామేగాని - పన్నులకు వ్యతిరేకం స్వతంత్రపార్టీ అన్న ప్రచారం ప్రజలను మభ్యపెట్టడానికి చేస్తున్నటువంటి ఉక్కుతంత్రమని మనవి చేస్తున్నాను ప్లాను అనే ప్రిన్సిపుల్‌కు కాదు స్వతంత్రపార్టీ వ్యతిరేకము ఈనాడు తయారుచేయబడిన ప్లానుయొక్క రూపము, విధానానికే స్వతంత్రపార్టీ వ్యతిరేకము. ప్లాను అన్నది ఏవిధంగా ఉండాలి? తన శక్తికి సరిపోయిన ప్లాను వేసు

కోవాలి. తనయొక్క ఆదాయాన్ని పెంచడానికి ప్లాను వేసుకోవాలి. మనకు స్వతంత్రంవచ్చి 15 సంవత్సరాలైంది ఇంతవరకు పల్లెటూళ్ళలో మంచినీటి వసతులు కల్పించలేకపోయాము పాఠశాలల ప్రారంభోత్సవాలు జరిపిస్తున్నాముగాని, ఉపాధ్యాయులుమాత్రంలేరు మన ప్లానుయొక్క పరిణామం యీ విధంగా ఉంది. ఇది plan అని నమ్మమంటారా? ఇది దుబారా అని మనవి చేస్తున్నాను వచ్చిన ఆదాయాన్ని సక్రమంగా వినియోగించుకున్నట్లయితే యిప్పటికంటె ఎక్కువ పనులు సవ్యంగా చేసుకోడానికి అవకాశం ఉన్నది అయితే నిర్మాణాత్మకమైన సలహాలు యివ్వమంటున్నారు ఇవ్వడానికి అవకాశం యివ్వరు. మాకు majority ఉన్నదికాబట్టి మా యిష్టంవచ్చినట్లు వెళ్ళిపోతున్నాం అని ప్రతిపక్షంలో ఉన్నవారికి ప్రభుత్వాన్ని నిందించడమే ఉద్దేశ్యం కాబట్టి అంటున్నారు అని వ్యాఖ్యానిస్తున్నారు ఎక్కడైన ప్రపంచ చరిత్రలో పార్లమెంటరీ హిస్టరీలో budget సమావేశంలోనే పన్నులువేసే బిల్లును ప్రవేశపెట్టి చట్టం చేసుకున్నది ఉన్నదా? Public opinion కు refer చేయకుండా కనీసం public memorandumsను receive చేసుకోడానికి date యివ్వండి మీరు అనుకున్న తేదీలోగా, ప్రజలు వారి యిబ్బందులు, దీనివల్ల ఏదైన కష్టం ఉన్నదేమో చెప్పుకోడానికి హైదరాబాద్ వచ్చి దరఖాస్తులు దాఖలు చేసుకోడానికి date యివ్వండి అంటే—వల్లకాదు అని నిరాకరించి ప్రజాభిప్రాయాన్ని విపులంగా పరిశీలించడానికి మేము అవకాశం యిచ్చామని చెపితే అది అతిశయోక్తి అవుతుందో, కాదో తమరే పరిశీలించాలి. స్వతంత్రపార్టీ సెలక్టు కమిటీలో 4 సమావేశాలవరకు పాల్గొన్నది వారు యిచ్చినటువంటి అనంతరామన్ కమిటి report యిప్పుడు అందరి యెదుట ఉన్నది. ఒక న్యాయవాదిని వేసి అనంతరామన్ కమిటి report యొక్క findings కు recommendations కు సందర్భశుద్ధి ఉన్నది, న్యాయం ఉన్నది, base ఉన్నది అని చెప్పగలిగితే సంతోషిస్తాము ఆ recommendations కు, అందులో ఉన్న findings కు ఏమాత్రం సంబంధం లేదు. వారు అనేక విషయాలు సేకరించి ప్రకటించి ఉన్నారు సేకరించినవాటికి సిఫార్సులకు సంబంధం లేదు. పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. తప్పనిసరిగా ప్రభుత్వానికి ఏదో సిఫారసు చేయాలనే పద్ధతిలో జరిగింది అని భావించడానికి అవకాశం ఉన్నది ఆ విధంగా వ్యవహారం జరుగుతున్నప్పుడు plan, plan అంటే—దేనికి మన plan? మన అవసరాలు తీర్చడానికి అవకాశం లేనటువంటి plan దుబారా ఖర్చులు చేసే plan. దుబారా ఖర్చులు అవునా కాదా అనేది వందన్నర నిదర్శనాలు ఉన్నాయి నేను భక్రా నంగాల్ డామ్‌యొక్క ప్రమాదంగురించి మాట్లాడడంలేదు. ఇక్కడ మన కడెం ప్రాజెక్టు, సంకిలి బ్రిడ్జి ఉన్నాయి సంకిలి బ్రిడ్జి బ్రహ్మాండంగా కట్టాము అన్నారు. ప్రారంభోత్సవం చేయడానికి మంత్రిగారియొక్క తేదీ నిర్ణయం అయితే వరద వచ్చి ముందుగా ప్రారంభోత్సవం చేసినది మొత్తం బ్రిడ్జి క్రొత్త బ్రిడ్జి కొట్టుకుపోయింది ఇదంతా దుబారా కాదంటారా? సరైన పద్ధతులలో డబ్బు వినియోగించుకొని ఉన్నడబ్బు జాగ్రత్త పెట్టుకొనేబదులు ఈవిధంగా దుర్వినియోగం జరుగుతుందంటే దీనిని దుబారాకాక మరేమంటారు? ఇంటికి ఆదాయం 10(

రూపాయలు ఉంటే 2 వేలరూపాయలు plan వేశాము, మిగతా 1900 రూపాయలు అప్పు చేయడమో, ఆస్తులు అమ్మడమో, ఎవరిమీదోపడి కొట్టుకురావడమో, దోచుకురావడమో చేద్దాము అనే ప్రయత్నం కలిగినటువంటి ఈ స్వరూపంలో ఉన్న బిల్లును సమర్థించడానికి విజ్ఞత కలిగినవారెవ్వరూ అవకాశం యివ్వరని మనవి చేస్తున్నాను ఇందులో schedule ప్రకటించారు First item తమరు పరిశీలించారంటే శ్రీకాకుళం minor river system Schedule లో చేర్చారు. దీనికి ఏమైన అర్థం ఉన్నదా? ఈ నిర్వచనానికి తల తోక ఏమైన ఉన్నదా? శ్రీకాకుళం minor river system షెడ్యూలట ఇది No (1) category క్రింద వచ్చినది ఇది single crop కాదు మా revenue record లో double crop గా ఉన్నది కాబట్టి నువ్వు double crop శిస్తు కట్టు, లేకపోతే జప్తు, కబడదార్ అనే ఈ విధానం ప్రజాస్వామ్య విధానం అంటారా? ఈనాడు శాసనసభలో యిదే ఆమోదిస్తారు శ్రీకాకుళం minor river system అనేది ఒక schedule క్రింద శాసన సభ ఆమోదించాలనే ప్రతిపాదనలో సబబు ఉన్నదా అని నేను అడుగుతున్నాను. నాగావళి river system అన్నారు. దానికి కొంత అర్థం ఉన్నది శ్రీకాకుళం minor river system అంటే—collector గారు ప్రతి సెలయేరు minor river system క్రింద Gazette లో notify చేస్తారు. అది అసెంబ్లీకి రానక్కరలేదు ఫలానా సుగణ్ణముఖి తాలూకా, వేగావతి తాలూకా ఫలానా ఆయకట్టు minor river system క్రింద notify చేసుకుంటారు కలెక్టరుగారు notify చేసుకుంటే No (1) Schedule క్రింద వెళ్ళిపోతుంది ఇది చట్టం ఈ రోజు శాసన సభలో ఆమోదించమని పెట్టింది. ఇందులో ఏమైనా సందర్భ శుద్ధి ఉన్నదా అని అడుగుతున్నాను చాల తెలివైన పని చేశారు ఈ బిల్లు మూడు భాగాలుగా భాగించాము అన్నారు (1) షెడ్యూలు (2) (1) 3 క్రింద రానివి రెండవ రకం 3 వర్షాధారం కలిగినటువంటి చెరువు క్రింద 20 ఎకరాలకంటె లోపుగా సాగవుతున్నవి. మూడవ రకం అన్నారు. చెరువు క్రింద 21 ఎకరా అంటే అది రెండవరకం అవుతుంది. 21 ఎకరా 1 సెంటు ఉంటే అది రెండవ రకం అవుతుంది. 20 ఎకరాలలోపు అయకట్టు ఉన్నది మూడవ రకం క్రింద లేకుండా ఉండి, షెడ్యూలులో లేనటువంటివన్నీ రెండవ తరగతిలో పడేశారు. దేశం మొత్తం మీద ప్రతి తాలూకాలో విచారించినా నూటికో, వెయ్యికో ఒకటి 20 ఎకరాల లోపు ఆయకట్టు కలిగిన వర్షాధారపు చెరువు ఉండదు లోపమనేది చాల అరుదు మూడవ తరహాకూడా ఉంచామని ప్రజలను మభ్యపెట్టడానికి తప్ప practical గా దానివల్ల benefit పొందేవారు లక్షకు ఒకరు యిద్దరు ఉంటారో లేదో తెలియదు మొత్తంమీద రెండు భాగాలుగా చేశారు Section (5) క్రింద మరొకటి సూచించి ఉన్నారు మెట్టగా register అయి ఉండి, ఎవరైనా రైతు బావి పెట్టుకొని పల్లపు పంట పండిస్తే మెట్ట భూమిలో పల్లపు పంట పండించాడు కాబట్టి ఆ మెట్ట శిస్తు 75% మూడవ సెక్షన్ క్రింద పెరుగుతూ అదనంగా మూడవన రూపాయలు యిచ్చుకోమన్నారు. పొరపాటో, గ్రహపాటో

యిది అలవాటు క్రింద మారుస్తాము అన్నారు ఈ విధంగా 5 వ సెక్షన్‌లో పెట్టి ఉన్నారు ఏ రైతు అయినా స్వంత పెట్టుబడి పెట్టి కష్టపడి తాను ఏదో బాగుపడతాను అనో, నా కడుపుకు గంజి త్రాగి నా బిడ్డలను చదివించుకోడానికి అవకాశం ఉంటుందేమోనని ప్రయత్నించి పల్లపు వ్యవసాయపు చేస్తే ఎకరాకు 4 రూపాయలు పెనాల్టి ఇది ప్రజా స్వామ్యమని చెప్తున్నారు ఈ రోజు ఉద్యోగస్థులకు ఎన్ని వందలు జీతం ఉంటే Government tax వేస్తున్నది. ఎన్ని వేల రూపాయలు ఆదాయం వస్తే profession tax వేస్తున్నారు ఆ సూత్రం ఈ వ్యవసాయ వృత్తికి ఎందుకు అన్వయించదు 100 రూపాయలు లాభం ఉన్నదానికి 10 రూపాయల tax అంటారా వేయండి నాకేమి అభ్యంతరం లేదు. 2 ఎకరాల మాగాణి రైతు ఉంటే ఆయనకు 100 రూపాయలు లాభం ఉంటుందని లెక్క వేస్తారా, లెక్క వేసి చూపించండి 10 రూపాయలు పుచ్చుకోండి ఆదాయంలో లాభం చూపించకుండా, నీవు బ్రతుకుతున్నావు ఈ దేశంలో, నీ భూమిని సాగు చేస్తున్నావు గాబట్టి నీకు పన్ను వేస్తున్నాము యిది నీకు ప్రాయశ్చిత్తం అని చెప్పే ఈ సిద్ధాంతం తప్పు, తప్పు దుర్మార్గమైనదని భూమి ఆకాశం ...

మిస్టర్ స్పీకర్ —'దుర్మార్గం' అనే మాటను withdraw చేసుకోండి

శ్రీ జి. లచ్చన్న —క్షమించాలి. I withdraw .

మిస్టర్ స్పీకర్ —ఇంతకుముందు మీరు వెంగళరావుగారికి హితవు చెప్పారు. Please be restrained in your speech.

శ్రీ జి. లచ్చన్న —అధ్యక్షా, నేను యిప్పుడు చేసిన 'దుర్మార్గం' అనే పద ప్రయోగం, ఇదివరకు స్వరాజ్య పోరాట సందర్భంలో కాంగ్రెసు వారు అందరు ఉపయోగించిన మాటను జ్ఞాపకానికి తీసుకువచ్చాను.

మిస్టర్ స్పీకర్ —Election speeches లో out-side ఉపయోగిస్తే నేను ఏమి చెప్పలేను గాని House లో మాత్రం అటువంటి allegations దయచేసి చేయవద్దు.

శ్రీ జి. లచ్చన్న —ఇప్పుడు చేస్తున్న చర్య దుర్మార్గం అని నేను...

మిస్టర్ స్పీకర్ —ఇప్పుడేకాదు ఇదివరకు ఒకసారి మీరు ఉపయోగించారు, మరల అదే పదం ఉపయోగిస్తున్నారు Ofcourse, I had it in mind Please don't use strong language and unparliamentary language You might use strong language, I don't object; but please don't use unparliamentary language

శ్రీ జి లచ్చన్న —Unparliamentary అయితే withdraw చేసుకుంటాను స్వరాజ్య సంపాదన కాలంలో ఆనాడు మనం అందరముకూడ ఉన్నాము, కాంగ్రెస్ వాదులకు అందరికి తెలిసినటువంటి సత్యం యిది. రైతుకు సెంటు భూమి ఉన్నా శిస్తు వసూలు చేయడం చాల అన్యాయం. యి

సహించడానికి వీలులేదు దీనిని ప్రతిఘటించాలి. ఈ బ్రిటిష్ సామ్రాజ్య వాదంలో మనకు అవకాశంలేదు స్వరాజ్యం వస్తేనే మనకు అవకాశం ఉన్నదని పదేపదే ప్రకటించిన విషయాన్ని నేను యిప్పుడు తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను తక్కిన వృత్తులలోవలెనే యిదిగో రైతుకుకూడ యీ విధంగా యింత ఆదాయం అదనంగా వస్తున్నది, కాబట్టి వేస్తున్నాం అని లెక్క చూపించి వేయండి అప్పుడు సబబుగా వుంటుంది, న్యాయంగా వుంటుంది ఈ బిల్లులో అటువంటి సూత్రమేమి గమనించినట్లు కనబడడంలేదు. రూల్సుప్రకారం రెండణాలకంటే తక్కువపంట పండితే గ్రామమునసబు తహసిల్దారుకు, తహసిల్దారు ప్రభుత్వానికి రెమిషన్‌కూడా రెకమెండు చేయడానికి హక్కు దొరుకుతుంది. అంతేగాని, రైతు తప్పకుండా రెమిషన్ పొంది తీరుతాడని ఎక్కడాలేదు. రైతు పరిస్థితి ఎంతో మారిపోయిందిగాని, రెవిన్యూ కోడ్‌లోని ఒక్క అక్షరంకూడ మారలేదు. వ్యాపారంలోగాని, యితర వృత్తులలోగాని నాకు నష్టం వచ్చింది అని అతను ఋజువుచేస్తే అతనిపై టాక్సు రద్దుచేయడానికి, తగ్గించడానికి అవకాశం కలిగిస్తున్నారు. ఆ సూత్రాన్నే వ్యవసాయదారుడి పట్ల ఎందుకు వర్తింప జేయరు? అసలు యీ పన్నులను ప్రజలు యెంతవరకు భరించగలరనే విషయం పరిశీలన చేయమంటే చేయరు. పోనివ్వండి, ప్రజాభిప్రాయానికి పంపనక్కరలేదు, సెలక్టు కమిటీ తిరగనక్కరలేదు ఒక రోజు నిర్ణయించండి సెలెక్టు కమిటీకి ఎన్ని దరఖాస్తులు వస్తాయో చూడండి, దానిపై నిర్ణయం చేయండి! అని కోరినప్పటికి వినిపించు కోవడంలేదు. ఊరేగింపులు చేసినా, ఏమి చేసినా మేము పాస్‌చేస్తాం అంటున్నారు అధ్యక్షా ఒక విషయంమాత్రం నాకు సంతోషాన్ని కలిగించింది మొన్న మేము తెచ్చిన procession కు లౌడ్‌స్పీకర్ పెట్టుకొనడానికి పర్మిషన్ యివ్వమని దరఖాస్తు పెట్టుకున్నా తమకు ఉత్తరం వ్రాసినప్పటికి, గవర్నమెంటు ఆర్డరు ప్రకారం అడుగు దాటడానికి వీల్లేదని అటకాయించారు పోలీసులు. ఈరోజు వుత్సవానికి ముఖ్యమంత్రిగారున్నారు. లౌడ్‌స్పీకరు పెట్టుకోవడానికి అవకాశం యిచ్చారు. అందుకు వారిని అభినందిస్తున్నాను. ప్రతిపక్షంతో అన్యోన్యంగా వుండడానికి ప్రయత్నించడం సంతోషకరమైన విషయం. సుందరయ్యగారు, రాజశేఖరరెడ్డిగారు- ప్రతిపక్షం నడిపిన దానిని సంజీవరెడ్డి గారు బలపరుస్తున్నారని నేను చెప్పడంలేదు ప్రతిపక్షంతో ఏకీభవించి వ్యవహరించినందుకు మాత్రం సంతోషాన్ని వెలిబుచ్చుతున్నాను కాని, కొంతలో కొంత అయినా లౌడ్‌స్పీకర్ పెట్టుకొనడానికి...

శ్రీ ఎన్. సంజీవరెడ్డి —లచ్చన్నగారు గనుక అడిగివుంటే నేను తప్పకుండా ఏర్పాటుచేసి వుండేవాడిని ఒక్కమాట చెప్పివుంటే నేను తప్పకుండా వచ్చి వుండేవాడిని నాకు ఆవిషయమేమీ తెలియదు సుందరయ్యగారు మూడు రోజుల ముందుగా తెలియజేశారు. సంతోషించాను. 'తప్పకుండా ఏర్పాటు చేద్దాం' అన్నాను. లచ్చన్నగారు ఒక గంటముందు తెలియజేసినా వచ్చివుండే వాడిని, అందులో discrimination చూపాలని ఏమీలేదు.

శ్రీ జి. లచ్చన్న —అధ్యక్షా, లౌడ్ స్పీకర్ కొరకు ముఖ్యమంత్రితో వచ్చి చెప్పుకోవాలంటే యింక అదేమి ప్రజాస్వామ్యమో నేను అర్థం చేసుకోలేక పోతున్నాను రేపు పొద్దున్న బీడీ తాగడానికి కూడా ముఖ్యమంత్రి పర్మిషన్ కావాలేమో నాకు తెలియడంలేదు. ప్రతిదానికి వీరినొచ్చి appeal చేసుకోవాలా? లౌడ్ స్పీకర్ పెట్టుకొనడానికి పర్మిషన్ కొరకు కూడా ముఖ్యమంత్రి వద్దకు వచ్చి అపీల్ చేసుకోవాలా? అని అడుగుతున్నాను అయితే, ఈరోజునైనా ఒక ముఖ్యమైన విషయంలో స్నేహభావంతో వ్యవహరించినందుకు సంజీవరెడ్డిగారిని అభినందిస్తున్నాను ఈ జండాలకు, ఊరేగింపులకు వారు భయపడరని తెలుసు అయితే కాలం ఎప్పుడూ ఒకేవిధంగా వుండిపోదు. ఏవిధంగాచేస్తే వీరికి బుద్ధివస్తుందో ఆపద్ధతి తప్పక అవలంబిస్తాను.

మిస్టర్ స్పీకర్ —మీకు మొట్టమొదట్లోనే నేను మనవిజేశాను ఈ సమయంలో జనరల్ డిస్కషన్ పైవలె మాట్లాడడానికి వీలులేదు. సెలెక్టు కమిటీ రిపోర్టుపై మాత్రమే మాట్లాడాలి లౌడ్ స్పీకర్లు పెట్టుకొనడానికి పర్మిషన్ యివ్వలేదు, మొదలైన విషయాలు irrelevant అవుతాయి సెలెక్టు కమిటీ రికమెండేషన్స్‌పై మీ అభిప్రాయాలు చెబితే బాగుంటుంది. పదాలు వుపయోగించడంలో హద్దుమీరకుండా మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి లచ్చన్న — అధ్యక్షా, మీరు నిర్ణయించిన హద్దులలో మాట్లాడవలసిన బాధ్యత మాపై వుంది. అది మేము విధిగా గమనిస్తాము అయితే ఉచ్చారణలో, కొంచెం గాత్రం పెద్దదిగా వుంటే హద్దుమీరినట్లుగాను, తక్కువ స్థాయిలో పెద్దమాటలు మాట్లాడినప్పటికి అది స్వయంగా హద్దుమీరకుండా మాట్లాడినట్లుగాను అనుకుంటే, బహుశ అందులో నేను ట్రయినింగ్ పొందవలసి వుంటుంది. తప్పకుండా ట్రెయినింగ్ పొందడానికిప్రయత్నిస్తానని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ —మీరు ఎంత గట్టిగా మాట్లాడినా ఫర్వాలేదు పదాలు వుపయోగించడంలో మాత్రం కొంచెం జాగ్రత్తగా వుండమని నేను చెప్పాను

శ్రీ జి లచ్చన్న — తప్పువుంటే మీరు తప్పకుండా చెప్పవచ్చు, మేము దిద్దుకొనవచ్చు నేనేమీ వుత్త విషయాలు చెప్పడంలేదు. గౌరవ సభ్యులు వెంగళరావుగారు చేసిన రిఫరెన్సుకు సంబంధించిన భాగాలు మాత్రమే మనవి చేస్తున్నానని అనుకుంటున్నాను తప్పు వుంటే దిద్దుకొనడానికి నాకు ఎప్పుడూ అభ్యంతరంలేదు

మిస్టర్ స్పీకర్ — వెంగళరావుగారికి ఏ విషయం చెప్పానో దానిని తక్కినవారుకూడా గుర్తించవలసిందిగా కోరాను

శ్రీ జి లచ్చన్న — హద్దుమీరి నేను వ్యవహరించలేదని భావిస్తున్నాను. నేను హద్దుమీరానని మీరు అనుకుంటే తప్పకుండా దిద్దుకుంటానని మనవిచేశాను.

ఈ ఊరేగింపులుచూసి వారు భయపడరని మాకు తెలుసు. ఆ విషయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారుకూడా. సెలెక్టు కమిటీలో గౌరవ సభ్యులు

వెంగళరావుగారు ప్రభుత్వ పక్షంనుండి సవరణను తీసుకువచ్చారు ప్రతిపక్షం విమర్శించడమే పనిగా పెట్టుకున్నదని వారి భావం. అయితే 'రాజుగారు చేసిందల్లా న్యాయమే' అనే సూత్రం యీ ప్రజాస్వామ్యంలో చెల్లదని మనవి జేస్తున్నాను ప్రజలు కనీసం మెమొరాండములు పంపించుకోవడానికి ఒక్క రోజు అయినా యివ్వండని సెలెక్టు కమిటీలో కోరడం జరిగింది. వారు ఏ మాత్రం ఒప్పుకోలేదు ఇది ప్రతిపక్షంతో ఏ విధంగా సహకరించడమో నాకు అర్థం కావడంలేదు ఈ కనీస కోర్కెనే ఒప్పుకోనప్పుడు ఇంక మేము చర్చలలో పాల్గొనడం దండగ అని మూడు సమావేశాల తరువాత విరమించుకోవడం జరిగిందని మనవి జేస్తున్నాను అంతేగాని, శాసన సభ నిర్ణయించిన బాధ్యతలు నిర్వర్తించకూడదని కాదు అసలు శిస్తులు ఏమాత్రం వేయకూడదనే సూత్రానికి మేము వ్యతిరేకంకాదు 'వికృతంగా విమర్శిస్తున్నారు' అనడం పొరబాటు. వారు పొందుతున్న లాభాన్ని చూసి పన్నులు విధించమని చెబుతున్నాం. వ్యవసాయ కూలీకి వ్యవసాయ తరుణములో రోజుకు రెండు రూపాయిలు సంపాదించినా అది దినభత్యానికి చాలడంలేదు ఈ బిల్లు శాసనం అయినప్పుడు ఒక్క రైతుకే దేశంలోని మొత్తం ప్రజానీకానికి నష్టదాయకంగా యిది తయారవుతుంది. పంట కళ్లంలో వుండగానే షావుకారు మొత్తం పంటను తన్నుకుపోయే పరిస్థితి నూటికి 90 మంది రైతులకు వుంది. రోజువారీ బియ్యాన్ని కొనుక్కునే రైతులు కోటానుకోట్ల మంది వున్నారు ఈ బిల్లు వారినందరినీ మరింత బాధలకు లోనుజేస్తుందని మనవి జేస్తున్నాను. ఈ విధంగా సమాజాన్నంతనూ కష్టపెట్టేదీ, నష్టపెట్టేదిగా వున్నది యీ బిల్లు ఇందులోని మూడవ క్లాజులో dry land కు 75 % పెంచుతామని తమాషాగా పెట్టారు రూపాయికి అర్ధరూపాయి తగ్గించమన్నారు చాల గొప్పపని చేశారు. దీనినిబట్టి 2 అణాలు రేటువున్న dry lands వారు తప్పకుండా 1/2 రు లు కట్టవలసివుంటుంది. అయితే యిది 73 % పెరుగుదలా, లేక 40 % పెరుగుదలా అనేది తమరు గమనించాలి. తప్పకుండా యిది 40 % పెరుగుదల అవుతుంది ఒక భూమిశిస్తూ కాదు, proportionate గా, కట్టవలసిన land cess కూడ పెరుగుతుంది. ఇది ఆంధ్రలో 6 అణాలు, తెలంగాణాలో 4 అణాలు అని ప్రతిపాదన చేశారు. వీటిని 8 అణాలకు, 5 అణాలకు ఎన్నికలముందే పెంచారు Election frauds ఏమీ commit చేయము అని చెప్పినప్పటికీ ఆంధ్రలో 8 అణాలు land cess అనేది ఎన్నికలముందే పెంచడం జరిగినా అప్పుడు వసూలు చేయవద్దని instructions యిచ్చారు. ఎలక్షనులు అయిన మరుక్షణమే జబర్దస్తీగా వసూలు చేయమన్నారు తెలంగాణాలో రెండణాలు పెంచి ఒక అణా తగ్గించామని చెబుతున్నారు. అయితే, అణా పెరిగిందో, తరిగిందో తమరే పరిశీలించాలి దీనిని బట్టి డ్రైలాండులోని వారు 8 అణాలు, రెండణాలు కలిపి 10 అణాలు చెల్లించుకోవాలి. 2½, 3 అణాలు కట్టేవారు కూడ 10 అణాలు కట్టబోతున్నారు. 75 % అనే principal క్రిందని చెప్పినా మెట్ట భూములకు సాధారణంగా 100 కి 100 పెరుగుతూ వుంటుంది.

4 అణాలు రేటున్న వారు 8 అణాలు యివ్వాలి - మెట్ట భూములలో 2, 3, 4, అణాలు రేటున్న వారు ఎక్కువగా వున్నారు వారందరికీ 75 % పెరుగుదతే అని చెప్పడం వారిని మభ్య పరచడానికేనని నా మనవి. ఇందులోని 4 వ క్లాజులో maximum limit పెట్టలేదు. ఈనాడు dry land లు రికార్డులలో వుంది 3, 4 రూపాయల రేటు వుంటే 7 రూ॥ లు కట్టుకోవలసి వస్తుంది అందువల్ల అర్ధరూపాయ వేస్తున్నామనే మాట నిజాన్ని కప్పిబుచ్చి అమాయక ప్రజలకు మభ్యపరచడం అవుతుంది. Maximum limit లేనందువల్ల 75% కు పైగా పెంచడం జరుగుతోంది. మెట్ట ప్రాంతంలోని రైతులందరికీ తీరని అధికారం, నష్టం జరుగుతోందని మనవి చేస్తున్నాను.

Assessment rates— రెవిన్యూ రికార్డులకు సంబంధించి 'whichever may the case' అన్నారు దీనివల్ల ప్రమాదం వుంది Taken over estate అన్నిటిని మొన్న settlements అయినాయి మొన్ననే వాటి rates declare చేశారు. ఈ రెండు దీనిమీద యీ enhancement? వీటిమీద 100 కి 100 పెంచబోతున్నారు వల్లపు భూములకు maximum, minimum నిర్ణయించబోతున్నారు అందువల్ల 'whichever may be the case' అంటే యిష్టం వచ్చినట్లు వుపయోగించుకోడానికి వీలుంటుంది తప్ప మరేమీ లేదు. Land assessement నే base గా తీసుకుంటే ఒకదారి వుండేది అది కూడ లేదు. ఎక్కడ ఏది లాభదాయకంగా వుంటే అక్కడ దానిని వుపయోగించు కుందామనే దృక్పథంలో యీ పదాలు ప్రయోగించి ప్రతిపాదనలు చేశారు షెడ్యూలు క్రింద యిచ్చినవాటిలో మొదటి తరం భూమికి minimum 20 రు॥ లు అందులో ఏమీ మార్పు లేదు Maximum 26 రు॥ లు అంటున్నారు. ఈ నాడు రు॥ లు 9/- రేటున్న వారు లేకపోలేదు. Agricultural double crop wet land అని రికార్డులలో వ్రాసి రెవిన్యూ వారు ధర్మం కట్టుకుంటే మినిమం 30 రు॥ లు అవుతుంది. ఇది ఎన్నివందల రేట్లు పెరగడమో తమరే పరిశీలించాలి 9 రు॥ లు 30 రు॥ లు అయినప్పుడు యిది 35 % పెరుగుదల అవుతుంది అందువల్ల 100 % పెరుగుదల అనేది మభ్యపరచడానికి చెప్పేది అవుతుంది అనంతరామన్ కమిటీ రిపోర్టునే ప్రాతి పదికగా తీసుకుంటే రెవిన్యూ రికార్డులలో 9 రు॥ ల రేటున్న భూములు పొరపాటునో, గ్రహపాటునో double crop land గా record అయితే మినిమం 30 రు॥ లు అవుతుంది. Single లో అయితే 20 రు॥ లు అవుతుంది 9 రు॥ లు 20 రు॥ లు అయినా 24 % పెరుగుదల అవుతుంది అందువల్ల 100 % పెరుగుదల అని చెప్పడం న్యాయం కాదు గోదావరి, కృష్ణా జిల్లాలలో regular settlement basis గా వుండవచ్చు ప్రస్తుతం తెలంగాణాలో నాకు తెలిసినంతవరకు డబుల్ క్రాప్ వెట్ లాండుకు ఎకరానికి 16 రూ.ల కంటె ఎక్కువ రేటు లేదని నేను భావిస్తున్నాను నేను స్టడీ చేసినంతవరకు యింతకంటె ఎక్కువ వున్నట్లు నాకు కనబడలేదు ఈనాడు మినిమం 30 రూపాయలు, మాక్జిమం 39 రు లు అవుతున్నది 16½ రూపాయలు కట్టేవారు 33 రూపాయలు కట్టితీరాలి, ఇది వంద పర్సెంట్ పెంపుదల అయితే

కావచ్చు. తెలంగాణాలో కృష్ణా, గోదావరి వంటి నదులు, ఆనకట్టలు లేక పోయినా 16 రూపాయల రేటు మాత్రం వున్నది నేను యీమధ్య వారం పదిరోజులు యీ పరిసర ప్రాంతాలు చూచాను వర్షాధారమైన చెరువుల క్రింద వున్న భూములుకూడ వున్నాయి బిల్లులోని షెడ్యూల్సు క్రింద వచ్చే చెరువులు ఏమి వుంటాయో, వాటి పేర్లు నాకు సరిగా తెలియవు కాని ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూలు ననుసరించి ఫలాని గ్రామంలో ఫలాని చెరువు క్రింద భూములకు ప్రమాదం సంభవించబోతున్నదని చెప్పడానికి, విచారించడానికి తగిన వ్యవధిలేదు ఒక్కరోజైనా అవకాశం యివ్వండి అంటే యివ్వడానికి వీలు లేదనే ధోరణిలో యీ ప్రభుత్వం నడుస్తున్నది.

ఒకటి, మూడు తరములు కానివన్నీ రెండవతరం అన్నారు అంటే షెడ్యూలులో లేని పల్లంభూములన్నీకూడ రెండవతరం క్రింద వస్తాయి. దీనివల్ల ప్రజలకు రేప్రొద్దున ఎక్కువ నష్టం వస్తుంది రెండవతరం రేట్సు 9 రు ల నుంచి 15 రు ల వరకు వున్నాయి ఇది ఒకేపంట పండేభూములకు సంబంధించి దో ఫసలీ భూములకు 13½ రు ల నుంచి 22½ రు ల వరకు పెట్టారు దో ఫసలీ, ఏక్ ఫసలీ అని నిర్ణయించాము ఒక పంట పండితే ఒక పన్నే వేస్తాము అనడం జరుగుతోంది ఉదాహరణకు 8 మాసాల నీటి సప్లయి వున్న వాటికే సర్చార్జి 6 అణాలు వేస్తున్నాము అన్నారు. పొరపాటునో, గ్రహపాటునో నేను మంత్రిగా వున్నప్పుడు కూడ చెప్పిన సమాధానమే యిది. నేను మంత్రిగా వున్నకాలంలోకూడ వసూలు కాలేదని మనవి చేస్తున్నాను ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాత, ఆక్టు ప్రకారం వున్న అధికారం వుపయోగించుకొని గెజిట్ నోటిఫికేషను చేయడం అయిపోయింది. సెలక్టు కమిటీలో వచ్చిన ఫిగర్సు ప్రకారం సాలులో 8 మాసాలు నీటి సప్లయివున్న వాటి సంఖ్య 3,427 అని చెప్పారు. ఈనాడు శ్రీకాకుళం జిల్లా మొత్తంమీద నాగావళి రెగ్యులేటర్ ప్రాజెక్టుక్రింద వున్న ఒక్క ఎకరం భూమికైనా 8 మాసాల నీటి సప్లయి—జూన్ నెల నుంచి ఫిబ్రవరివరకు యిచ్చామని చెప్పగలిగితే నేను నా అపోజిషన్ అంతా విత్‌డ్రా చేసుకుంటానని మనవిచేస్తున్నాను ఈ లెక్కలమీద ఆధారపడి బిల్లు పాస్‌చేయాలంటున్నారు. రెవిన్యూ రికార్డు దయా దాక్షిణ్యాలకు కోటానుకోట్ల ప్రజల బ్రతుకులు బలిచేయడం కాదా అంటున్నాను ఇదివరకు జె వి నరసింగరావుగారు మంత్రిగాను, ఎం టి. రాజుగారు రెవిన్యూబోర్డు మెంబరుగాను వున్నప్పుడు వారిద్దరు కలిసి కలెక్టరు జరిపిన డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ కాన్‌ఫరెన్సులో ఇది తప్పే, దిద్దుతాము అని ప్రకటించడం జరిగింది. కానియీనాటి వరకు జరగలేదు. ఈ షెడ్యూలు మీద ఆధారపడి ఈ బిల్లును ఆమోదించాలంటే ఏవిధంగా ఆమోదించాలో తమరు పరిశీలించాలి. ఇప్పుడు existence లో పది రకాలైన నీటి తీరువలున్నాయి. వాటినన్నింటిని రెండింటి క్రింద బిగించారని మనవి చేస్తున్నాను. 5 వ సెక్షన్‌లో మెట్టను మాగాణి క్రింద చేసుకున్నదివేరు. 20 ఎకరాలు ఆయకట్టుకంటె లోపు ఉన్నది మూడవ తరం అన్నారు. అటువంటివి

నూటికో వెయ్యికో కోటికో ఒకటి ఉంటుంది తప్ప— జిల్లా మొత్తానికి పదికంటే ఉండవని నా నమ్మకం, మిగతా వాటికి నీటితీరువను విడదీసి ఒకటి maximum కు తీసుకువెళ్లి 22 రూపాయిలు వరకు మరొకటి రు. 39 లు వరకు తీసుకువెడు తున్నారు ఒక బస్తా ధాన్యం ఇస్తే సరిపోతుందికదా అంటున్నారు. ఈ 16 బస్తాల ధాన్యం పండించడానికి ఎంతమంది కష్టపడతారో, కూలివానికి ఎంత ఇవ్వాలో, స్త్రీలు పురుషులు ఎన్నిగంటలు పొలంమీద పని చేస్తారో, దానిని లెక్క వేస్తున్నామా, కూలి కిమ్మత్తు వేస్తున్నామా—లెక్కలు చెప్పండి మహా ప్రభో అంటే దానికి సమాధానంలేదు. 16 బస్తాలు పండితే ఒక బస్తా ఇవ్వడానికి రోగమా అంటున్నారు. ఇది న్యాయమైన ధోరణికాదని మనవి చేస్తున్నాను. రైతుగా ఉండేవారు నాలుగు రూపాయిలు మిగుల్చుకుని బిడ్డలను చదివించుకొని వారుకూడా మర్యాదగా గౌరవంగా బ్రతకడానికి అవకాశం లేదా ? అలా అంటే ఈ నాటి మంత్రులు మాత్రం రైతులు కారా అంటారు. రైతులే రైతులు కాబట్టి వారికి అటువంటి అవకాశం ఉండబట్టే పెద్దవారైనారు, ప్రజానాయకులైనారు, మంత్రులైనారు, భూమిమీద ఆదాయంతో నిమిత్తం లేకుండా వ్యవసాయం చేసుకునేవారి సంగతి నేను చెప్పను. భూమిమీదనే ఆధారపడేవారి విషయంలో వారి బిడ్డలకు ద్రోహంచేసిన వారవు తారని చెప్పకతప్పదు. నాకు భూములమీద ఆదాయంతో నిమిత్తం లేదు, లైసెన్సు వస్తే వెయ్యి రూపాయిలు వస్తాయనే వారికి నష్టం లేకపోవచ్చును. కాని భూమినే నమ్ముకున్నవారికి ఏమైనా అవకాశం ఉన్నదా ? ఈ నాడు స్కూలుఫైనల్ చదివించాలంటే ఎంత ఖర్చు అవుతోంది, ఇంటర్మీడియట్ చదివించాలంటే ఎంతఖర్చు అవుతోంది. రైతులు నాలుగు దమ్మిడీలు చేరవేసు కోవడానికి అవకాశం ఇస్తారా, లేదా అంటే అటువంటి ఆశలను వమ్ము చేసే బిల్లు ఇది. రైతుగా పుట్టినవాడు పొలంమీద పేడ చేసుకునే ఉండాలి స్వతంత్ర పార్టీ ఒక పాలసీ ప్రకారం తిడుతోంది అంటారు పేదవారి చేత భూములు వద్దు అని అనిపించి సహకార వ్యవసాయం నడిపించడానికి జరుగుతున్న మరొక ప్రయత్నం ఇది అని అనుకోవడానికి ఆస్కారం ఉందా లేదా ? ఈ విధంగా శిస్తులు దస్తులుకట్టి రైతులు బ్రతికే అవకాశ ఉంటుందా ? ఇవన్నీ పరిశీలించ వలసి ఉంది. నాలుగవ క్లాజు చాలా శోచనీయమైనక్లాజు. ఒకసారి దేశంలోని అన్ని భూములు రెండు ముక్కలుగా చీల్చారు మూడవదానిగా చెప్పిన, 20 ఎకరాలులోపు ఉండే sources అనేది వట్టి బూటకం. భూములన్నింటిని రెండు భాగాలుగాచేసి ప్రతివారి నెత్తిపై రు 22 లు—రు 39 లు వేసి డబ్బే ప్రధానం, తరువాత చూస్తామని, ఏమైనా కావాలంటే మీచుట్టూ ప్రదక్షిణాలు చేసి జనం తిరగాలని, 1962 సంవత్సరంలోని పన్నుల బిల్లు 1967 సంవత్సరానికి ఎక్కడ జ్ఞాపకం ఉంటుంది, అప్పుడు 'పప్పన్నాలు' ఎవరు పెడితే వారి చుట్టూ తిరగరా అనే ఉద్దేశం కావచ్చు కాని ఇది న్యాయమైనది కాదు, ప్రజాస్వామ్య విధానంకాదు, సబబైన ఆలోచన కాదని మనవిచేస్తున్నాను దానిని ఏమాత్రం అంగీకరించడానికి వీలులేదు. 5 వ సెక్షన్ చాలా చిత్రమైన సెక్షన్. మెట్ట

భూమిని ఎవరైనా పొరపాటునో గ్రహపాటునో పల్లంచేసుకుంటే పెనాల్టీ రు 4 లు వేస్తారు నాకు అంతవరకే అర్థం అవుతోంది; పొరపాటు వుంటే దిద్దవచ్చును మెట్టభూములలో పల్లం పంట పండిస్తే రు 4 లు అదనంగా ఇవ్వాలన్నారు రు 7 లు కంటె ఎక్కువ శిస్తువేయము అని అన్నారు. పల్లపు పంట పండించకపోయినా పండించినట్లు కరణంగారు వ్రాసి తహసిల్దారు సంతకం పెడితే రివెన్యూ రికార్డులలో ఉంది కాబట్టి రు 4 లు పెనాల్టి చెల్లించ మంటారు. ఇది చాలా ఘోరమైన విషయం తమరు ప్రత్యేకంగా పరిశీలించవలసి ఉంటుందని మనవి చేస్తున్నాను Power to make rules సెక్షన్ 7 లో ఇచ్చారు. షెడ్యూలులో ఏమార్పు చేసినా ఈ శాసనసభముందుకు వస్తుందని అంటున్నారు. ఆ principle కు సంతోషం. ఏవిధమైన మార్పు రావాలన్నా ఇది అన్యాయం అని మొరపెట్టుకుంటే అధికార పక్షంలోని 200 మంది మెజార్టీ గవర్నమెంటు లీడరు ఒప్పుకుంటే ఈ సభలోనికి రావాలి, లేకపోతే గోవిందా! అది కాదంటారా! Principle బాగానే ఉంది అధ్యక్షా, ఈ షెడ్యూలులో నెంబరు I శ్రీకాకుళం మైనర్ రివర్ సిస్టమ్ అన్నారు ఏమిటీ యీ system? శ్రీకాకుళం అంతా మైనర్ రివర్ సిస్టమ్ పెట్టి సముద్రంలో కలపాలని ప్రయత్నమా? పేరు, ఊరు లేదు—మైనర్ ఇరిగేషన్ సిస్టమ్ అంటే ఏమిటి? ఇటువంటిది షెడ్యూలుగా అంగీకరించడం చాలా అన్యాయం అవుతుందని మరొకసారి వినయపూర్వకంగా ప్రాధేయపడి ప్రార్థిస్తున్నాను. ఫలానా జిల్లాలో ఫలానా చెరువు ఆయకట్టు మైనర్ ఇరిగేషన్ క్రింద 200 ఎకరాలని అంటే—ఒక గడ్డక్రింద 10 ఎకరాలు పండించుకున్నా మైనర్ ఇరిగేషన్ సిస్టమ్ క్రిందనే వస్తాడు క్లాసు I లో ప్యాసైపోతాడు! First class రైతు అవుతాడు! Public opinion కు refer చేయడానికి వీలులేక పోవచ్చును ఏదో ఒక్క రోజు నిర్ణయించి ఆరోజునకు public opinion receive చేసుకోవడానికి మెమొరాండములు పంపుకోవడానికి అధ్యక్షులవారికి తమబాధలు తెలుపుకోవడానికి అవకాశం కల్పించి అంతవరకు ఈ బిల్లును పాస్ చేయడం నిలపాలని కనీస ప్రార్థనగా మెజార్టీ ప్రభుత్వానికి మనవి చేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్ బాగారెడ్డి (జహీరాబాదు)—అధ్యక్షా, ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను. ఈ బిల్లులో కొన్ని అదనపు పన్నులు సూచించబడ్డాయి సెలక్టు కమిటీ stage లో ఈ బిల్లులో కొన్ని concessions సూచించారు. ప్రచారంలోనికి అదనపు పన్నులు వేసారని మాత్రమే వచ్చింది కాని concessions విషయమై రాలేదు మాట్లాడిన వారందరు ఆ విషయం తెలిసినా తెలియనట్లు ఊరుకుని అదనపు పన్నులు విషయమై మాట్లాడడంజరిగింది. నిజానికి అవసరమైన కొన్ని concessions ఇవ్వబడ్డాయి తెలంగాణాలో ఆ సమాన్ తరి-వర్షం ఉంటే పండించే దానిపై తరి ధర వేసేవారు. ప్రభుత్వం దానిపై ఎటువంటి ఖర్చుపెట్టుకునే అవకాశం లేకుండె అటువంటిది ఇప్పుడు abolish చేసారు. Cash crops విషయంలో పటేలు పట్వారీలు రైతులనుంచి వసూలుచేసుకుని తమ జేబులోనికివేసుకుంటున్నారని ఆడబ్బుప్రభుత్వానికిరావడం

లేదని చాలా విమర్శ ఉంటున్నది. దానిని ఇపుడు abolish చేయడం చాలా మంచి విషయమని మనవి చేస్తున్నాను ఈ పన్నుల బిల్లు ఏ తీరుగానైనా పాసవుతుందని అందరికి తెలిసినదే కొందరు ఈ విషయాన్ని తమ పార్టీకి బలం సంపాదించుకోవడానికి ఉపయోగపడుతుందని ప్రచారం జరపడం సహజమే. ఇపుడు అదనంగా కలెక్టు చేసే డబ్బు rural area లోనే ఖర్చు పెట్టబడుతుందని ఆర్థిక మంత్రిగారు అప్రాప్రియేషన్ బిల్లు చర్చ సందర్భంలో చెప్పనే చెప్పారు అటువంటప్పుడు వ్యవసాయదారులపైన ఖర్చు పెడితే వారి ఆదాయము పెరుగ వచ్చు. శ్రీ లచ్చన్నగారు మాట్లాడుతూ land cess acreage మీద పెట్టకుండా భూమి మీద వచ్చే ఆదాయం మీద వేస్తే మంచిగా ఉంటుందని సూచన యిచ్చారు. ఆ విధముగా చేస్తే ఆదాయం flexiable గా ఉంటుంది. ధరలమీద, మార్కెట్టుపైన, natural climate పైన ఆదాయం ఆధారపడి ఉంటుంది అయితే యిదే కాకుండా అంతకన్న ఎక్కువ ఆదాయం ప్రభుత్వం యిచ్చే facilitiesపైన ఆధారపడి ఉంటుంది. వ్యవసాయదారులకు హెచ్చుగా facilities ప్రభుత్వం యివ్వాలని ప్రతిపక్ష సభ్యులు సలహా యిచ్చినట్లయితే చాల మంచిగా ఉండేది. వ్యవసాయదారులకు సదుపాయాలు యిస్తే వారి ఆదాయం automatic గా పెరుగుతుంది అటువంటి పరిస్థితిలో ఎంత ఎక్కువ చేసినా కష్టంగా ఉండదు మహారాష్ట్ర స్టేటులో అహమదునగర్ తాలూకాలో బేలాపూరు తాలూకాలో ప్రవారానగర్ ప్రాజెక్టు, గోదావరి ప్రాజెక్టు అని రెండు చిన్న ప్రాజెక్టులున్నాయి ఆ ప్రాజెక్టుల క్రింద ఉన్న భూములపైన ఎకరానికి 160 రూపాయలు water cess ప్రభుత్వం వసూలు చేస్తున్నది. 160 రూపాయలు water tax, 1½ రూపాయలు రివిన్యూ యీ రెండూ వేరేవేరే collection అవుతోంది. అక్కడ ప్రజలను కొందరిని అడిగాను. 160 రూ॥ అంటే చాలు ఎక్కువగదా ప్రజలు ఎట్లా భరిస్తారు అని అడిగాను. వారు చెప్పిన మాటలు యివి. 160 రూపాయలు యిచ్చినాగాని ప్రభుత్వం యిచ్చే సదుపాయాలనుబట్టి 160 రూపాయలు ఎక్కువగా కనిపించడంలేదు అది sugar cane area. Co-operative Sugar Factory పెట్టినారు, Credit విషయంలో చూస్తే ఎకరానికి 1400 రూపాయలు credit యిస్తారు Without mortgaging any land, డిక్లరేషనుమీద సంతకం చేసినంతమాత్రాన ఎకరానికి 1400 రూపాయలు యిస్తున్నారు. ఎరువులు, ట్రాక్టర్లు మొదలగు వస్తువులు ప్రభుత్వంవైపునుండి వచ్చినందువల్ల 160 రూపాయలు ఎక్కువ అనిపించడంలేదు. Land revenue చేసినంత మాత్రాన ప్రభుత్వం వైపునుంచి రైతులకు మైనరు ఇరిగేషనుకు ఎలక్ట్రిసిటీకి అవకాశాలు కలిగించితే వారి ఆదాయము పెరిగితే అది ఏమీకష్టంగా కనిపించదు. నేటియుగంలో intensive cultivation కావాలని ఎక్కువ పండించాలని రైతులలో ఒకవిధమైన ప్రోత్సాహం, ఉత్సాహం కలిగించితే ఎక్కువ పండించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఒక ఎకరానికి ఎక్కువ పండించుతారు. ఈ కాలంలో అటువంటి ప్రయత్నం చేసే రోజులలో ఎకరానికి ఎనిమిదణాలు పెంచితే చాల ఎక్కువవుతుందని, ఎనిమిదణాలు లేకుంటే బాగుంటుందని అంటే

అభివృద్ధి ఎట్లా జరుగుతుంది. నిజంగా ఆ విధముగా వ్యవసాయం చేస్తే మన దేశం ఎన్ని రోజులలో ముందుకు పోజాలుతుందో చెప్పడానికి విచారకరంగా కనిపిస్తుంది. ఈ రోజులలో తొందరతొందరగా అభివృద్ధి కావాలి. తెలంగాణాలో వెనకటి రోజులలో హైదరాబాదు నగరాన్ని develop చేయడానికి చాల ప్రయత్నం చేసి గ్రామాలను backward గా ఉంచేశారు. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఖర్చుపెట్టారు విద్యుచ్ఛక్తి, స్కూల్సు యివ్వబడ్డాయి ఒక గ్రామానికి విద్యుచ్ఛక్తి యిస్తే పది గ్రామాలు మాకుకావాలి, మాకు కావాలి అని డిమాండు చేస్తున్నారు మన గ్రామాలలో మైనరు ఇరిగేషను కావాలి, ఎలక్ట్రిసిటీ కావాలి, స్కూల్సు కావాలి, కావద్దని అనడానికి వీలులేదు ఈ రాష్ట్రం వ్యవసాయ రాష్ట్రంగా ఉండి విద్యుచ్ఛక్తి యిస్తే వ్యవసాయం బాగుంటుంది. అభివృద్ధి వద్దంటే పన్నులు వద్దనవచ్చు, కాని పన్నులు లేకుండా అభివృద్ధి కావాలంటే అది అయేమాట కాదు Taxation ఉండి development కూడా ఉంటేనే గ్రామాలకు ఎక్కువగా ఎలక్ట్రిసిటీ యిచ్చుకోవచ్చు స్కూల్సు యిచ్చుకోవచ్చు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకొనవచ్చు. ఒక విషయంమాత్రం నేను మంత్రి గారి దృష్టికి తేదలచుకున్నాను హైదరాబాదు ప్రాంతంలో పాయిగా జాగీరు గ్రామాలలో యింతకుపూర్వం dry assessment చాల ఎక్కువఉంది. దానిని వారు దృష్టిలోపెట్టుకుని యిప్పుడు చిన్నచిన్న చెరువులక్రింద wet assessment అవు తుంది, దానిని 9 రూపాయల వరకు కావచ్చును. దానిని reconsider చేస్తే బాగుంటుందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. చిన్న చెరువుల విషయంలో కొన్ని జిల్లాలలో చూస్తే యింతకుముందు చాల ఎక్కువ రేటుఉంది. అది తగ్గిపోయే అవకాశం ఉందని శ్రీ కె. ఎల్ నరసింహారావు గారికి మంత్రిగారు హామీ యిచ్చారు ఇంక మంచినీటి బావుల విషయం ప్రతిపక్ష నాయకులు మరి కొందరు మాటలాడుతూ ఇన్నిరోజులైనది మంచినీటి బావులు లేవంటూ చెప్పారు. లక్షలకొలది మంచినీటి బావులను జిల్లా పరిషత్తులకు, పంచాయతీ సమితుల ద్వారా త్రవ్వించినప్పటికీ కొన్ని గ్రామాలలో లేకపోవచ్చు అయితే ప్రభుత్వం గాని ఇంక ఎవరూకాని అల్లాఉద్దీన్ లాంపు కలిగినవారుకాదు. ఒకవారం రోజులో అన్ని గ్రామాలలోను తెల్లవారేసరికి మంచినీటి బావులు వచ్చేటట్లు చేయడం సాధ్యంకాదు నేను ప్రభుత్వాన్ని అభినందించదలచుకున్నాను. ఎలక్షను ముందు సెస్సు 5 అణాలు ఉంటుందని చెప్పి ఎలక్షను అయిన తరువాత నాలుగు అణాలు మాత్రమే ప్రభుత్వం collection చేసినది ఈ కొన్ని సూచనలతో నా ఉపన్యాసమును ముగిస్తున్నాను.

* శ్రీ కె. లక్ష్మినరసింహారెడ్డి(వర్ధన్నపేట) —అధ్యక్షా, ప్రస్తుత పరిస్థితిలో భూమిశిస్తు పెంచకూడదని మనవి చేస్తున్నాను. సర్వే ఎసస్మెంటు చేయడం ద్వారా ఏమయినా పెరిగితే పెరగవచ్చు. అట్లాచేస్తే సమంజసముగా ఉంటుంది. టూకీగా యింత percentage పెంచడం సమంజసముగా లేదని భావిస్తున్నాను. 30-40 సంవత్సరాల క్రితం సర్వే సెటిల్మెంటు అయినది, ఇప్పటి పరిస్థితులు వేరు.

ఎన్నో మార్పులు వచ్చాయి. పరిసర ప్రాంతాలలో వాతావరణం, నీటి వనరులు, భూసారం చూసి కొంత కొంత నిర్ణయంచేసి ఉన్నారు ఇప్పుడు అది వేరయి పోయింది అప్పుడు మంచిది అనుకున్నది యిప్పుడు మంచిది కాకపోవచ్చు, పూర్వం సేద్యానికి అనుకూలం కానిచోట యిప్పుడు అనుకూలం కావచ్చు. సర్వే సెటిల్మెంటు చేసిన దానిలో న్యాయంగా సక్రమ పద్ధతిగా ఏదయినా కొంత శిస్తు ఎక్కువ కావచ్చు అట్లాచేస్తే బాగుంటుంది ఒకే గ్రామంలో 20 ఎకరాలకంటే తక్కువ ఉండే కుంట లెక్కువ ఏర్పాటు చేశారు. 20 ఎకరాల కంటె ఎక్కువ ఉన్న దానిని ఎక్కువ చేసినారు. ఈ రెండు చెరువులు వర్షం మీద ఆధారపడిన చెరువులు. పెద్ద చెరువులు ఎక్కువ capacity ఉన్నందువల్ల ఎక్కువ భూమి సేద్యం అవుతుందని నిర్ణయం చేసినారు కాని భూమి గుణం నీరు ఎక్కువ కావడంవల్ల వృద్ధికాదు 20 ఎకరాలు వారే దానికి ఎక్కువ రేటు వేశారు 20 ఎకరాలలోపల వాటికికూడా రూ 6-12 వరకు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

మెట్టభూములకు 75% ఎక్కువ చేశారు. Cesses కలుపుకొంటే ఎకరానికి రూ 2-8-0 అవుతుంది పొగాకు, మిరపకాయలు వేసే భూముల విలువ చాల పెరిగినది అని అంటున్నారు కాబట్టి 75% పెంచినాము అని అంటున్నారు పెంచవద్దని అనడము లేదు. సర్వే సెటిల్‌మెంటు జరిగిన తరువాత ఏ భూములు మంచివి, ఏ భూములలో పొగాకు, మిరప పండుతుంది అనేది చూసి హెచ్చించ వచ్చు చిన్న పెద్ద రైతులందరికి 75% పెంచడము చాల అన్యాయము. కొన్ని చోట్ల 30 అడుగులలోతున నీరు పడవచ్చు కొన్ని చోట్ల 60, 70 అడుగుల లోతున నీరు పడవచ్చు. ఈ బావులు త్రవ్వడానికి చాల డబ్బు ఖర్చు అవుతుంది. ఈ బావులలో నుంచి నీరు బయటకు తీయడము, సాగు చేయడము చాల కష్టము అవుతుంది ఇటువంటి భూములకు కూడ రు 41-00 అదనముగా తీసుకొనడానికి Propose చేశారు అది చేయకూడదని మనవిచేస్తున్నాను. Agricultural income tax వల్ల లాభము లేదని లెక్కల వల్ల తేలినది. అందుచేత విరమించు కొన్నాము అని ఇప్పుడు మంత్రిగారు శలవు ఇచ్చారు దీని వల్ల రైతులకు ఏమీ లాభాలు రావడములేదని తేలుతున్నది. లాభాలున్నప్పుడు tax వేసినప్పటికి ఇచ్చుకోగలరు చాల మంది రైతులు ఒక్క పూటతిని గడుపుతున్నారు ఈ శిస్తులు పెంచడము వల్ల వ్యవసాయాన్ని విడిచిపెట్టి వేరే మార్గము చూసుకొన వలసిన పరిస్థితి వస్తుందని మనవిచేస్తున్నాను. ఒక ఆవు నుంచి పాలు తీసుకోవా లనుకొన్నప్పుడు దానికి సరియైన మేత పెట్టి, నీరు త్రాగించి, ఎండ తగలకుండా కాపాడినప్పుడే పాలు తీసుకోగలుగుతాము కాని ఏమీ చేయకుండా పాలు ఇవ్వమంటే ఇవ్వదు, పిండబోతే తన్నుతుంది. అదే మాదిరిగా రైతుల ఆర్థిక పరిస్థితి మంచి అయిన తరువాత పన్నులు వేస్తే సంతోషముగా ఇస్తారు. మా గ్రామాలలోవున్న చెరువులు, కుంటలు ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసినవి కావు. ప్రాజెక్టుల

క్రింద వున్న మెట్ట భూములు పల్లపు భూములుగా మార్చివేస్తున్నారు. అటువంటి వాటికి కొంత betterment charge వేసినా బాగానే వుంటుంది. పెద్ద ఖర్చులు లేకుండా కుంటలవల్ల చెరువులవల్ల నీరు ఉపయోగ పడే భూములపైన పన్ను వేయడం సమంజసముగా లేదు పరోక్షముగా వేస్తున్న sales tax మొదలైనవి రైతులమీదనే పడుతున్నవి అని మనవి చెస్తున్నాను

శ్రీ ఎల్. లక్ష్మణ్‌దాసు (పాతపట్నం)—అధ్యక్షా, ఇవాళ తీసుకుని వచ్చిన బిల్లును సమర్థిస్తూ కొన్ని విషయాలు మనవి చేస్తాను ఈ అవకాశము తీసుకొని కమ్యూనిస్టు పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు నాగిరెడ్డిగారు parliamentary democracy గురించి, రైతుల గురించి, కాంగ్రెసువాదులకు ఆయన చెపుతున్నారు అంటే చాల ఆశ్చర్యము కలిగినది parliamentary democracy కి వారు వున్న పార్టీకి ఎంత దూరము వున్నదో వారికి తెలుసు. కాంగ్రెసు ప్రభుత్వము ఈ democracy ని నిలబెట్టుకోవాలని దీనిపట్ల సంపూర్ణమైన విశ్వాసముతో తన కార్యక్రమాలు సాగిస్తున్న విషయము వారికి తెలుసు. హృదయము ఎక్కడో పెట్టి మాట్లాడుతున్నారా, యథార్థము మాట్లాడుతున్నారా అని అనిపించినది రైతుల గురించి ఎంతో ఆవేదనతో, బాధతో మాట్లాడినారు. నిజముగా వారికి తెలుసు రైతాంగానికి తెలుసు రైతులనే వారు అసలు వుండకూడదని వారి ఉద్దేశము ఇవాళ ఏదో ప్రేమ చూపించినట్లుగా నటించి వ్యవహారము సాగించడంకంటె కొన్ని ముఖ్య సూచనలు చేయడం న్యాయము. ఈ నాడు మనం democracy లో plans నడుపుకొనడము అంటే సామాన్యమైన విషయము కాదు.

శ్రీ టి. నాగిరెడ్డి—Dissent note అంతా సూచనలు ఉన్నవి. అది చదివితే తెలుస్తుంది

శ్రీ ఎల్ లక్ష్మణ్‌దాసు—Dissent note లో సూచనలు చేయవచ్చు కాని రైతాంగాన్ని నిద్రనుంచి మేల్కొనమని, ప్రభుత్వాన్ని పడగొట్టమని ఒక ఉద్రేకమైన ఉపన్యాసము ఇవ్వడం న్యాయమా అని అడుగు తున్నాను ఈ నాడు పన్ను హెచ్చు అయినా, తక్కువ అయినా రైతులకు భూములున్నవి. వారు కనుక power లోకి వస్తే అందరు కూలీలుగా మారిపోతారు. వారు ఎన్ని ప్రచారాలు చేసినప్పటికి కాంగ్రెసు పార్టీనే ప్రజలు గెలిపించుకొని వస్తున్నారు. ఈ డబ్బు అంతా వసూలు చేసుకొని ఏ రష్యాకో, అమెరికాకో పారిపోతున్నట్లు మాట్లాడారు. ఎన్నికల ముందు ఈ విషయము చెప్పలేదని అన్నారు. మూడవ ప్రణాళికను నడపడమే ప్రధాన ఉద్దేశ్యమని ప్రజలకు తెలియచేశాము. ఇంత డబ్బు వసూలు చేసుకోవలసిన బాధ్యత తమపైన వుందని వారికి తెలుసు. ఎప్పటి కప్పుడు ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని వ్యవహారం సాగిస్తున్నది. కాబట్టి ప్రజలను తప్పుడు మార్గములో పెట్టవద్దని మనవి చేస్తున్నాను. ప్రజా ప్రతినిధులము ఇక్కడున్నాము. కాంగ్రెసు ప్రభుత్వాలు మంచి పనులు ప్రజలకు చేయాలనే కుతూహలముతో పని చేస్తున్నవి. పన్నులు వేసుకొని

అభివృద్ధి సాధించాలనే సిద్ధాంతాన్ని కమ్యూనిష్టు పార్టీవారు అంగీకరిస్తున్నారు. రైతులమీద ఈ భారము పడకుండా వుండాలన్నపుడు ఎవరిమీద వేయాలో వారు చెపితే చాలా సంతోషించేవాణ్ని. ఆ సూచనలు వారు చేయరు నాకు తెలుసు.

శ్రీ టి నాగిరెడ్డి—ఇక్కడ చాలాసార్లు సూచనలు చేశాము. Income tax rates పెరగకుండా 183 కోట్ల రూపాయలలోనే మనకు వచ్చే వాటా రాకుండా వుంది దాని నుంచి 16 కోట్లు మనకు వస్తుంది. ఎందుకు పెరగలేదో తెలుసుకొంటే బాగుంటుంది.

శ్రీ యల్ లక్ష్మణదాసు—అనేకమంది ధనవంతులు వున్నారు. Industrialists వున్నారు పట్టణాలలో స్థలాలు వున్నవి వాటిమీద పన్నులు వేయమని వారు చెప్పారు. Socialistic pattern of society ని స్థాపించాలని కంకణము కట్టుకొన్న ప్రభుత్వము రైతాంగము మీదనే పన్నువేసి వూరు కొంటుందని కాదు ఈ నాడు commit అయితే ఊరేగింపులు చేయడానికి అవకాశము వుండదుకదా అనే ఉద్దేశముతో చెప్పరు ఇక ఈ బిల్లుకు సంబంధించి సెలక్టు కమిటీలో ముఖ్యమైన మార్పులు చేశారు.

శ్రీ వంకా సత్యనారాయణ -ఊరేగింపు చాల disciplined గా జరిగిందని ముఖ్యమంత్రిగారు అభివందనలు చెప్పారు. లక్ష్మణదాసుగారు చాలా అల్లరిగా వున్నదని చెపుతున్నారు. ఈ రెండు అభిప్రాయాలు ఎట్లా వచ్చినవి అధ్యక్షా?

శ్రీ యల్. లక్ష్మణదాసు·— రెండు ప్రక్కల పోలీసువారు వున్నారు. ఊరేగింపు సక్రమముగా జరిగింది అంటే ఆ credit ముఖ్య మంత్రిగారిదే. ఇంత పెద్ద mob ను సక్రమముగా నడిపిస్తున్నది వారుకాదు అధ్యక్షా, ముఖ్యమంత్రి గారే నడిపించారు ముఖ్యమంత్రిగారిని పిలిచారు కాబట్టి అభినందనలుచెప్పారు ముఖ్యంగా ఇతర పార్టీలు ఏవో సూచనలు చేశాయని, అల్లరులు చేశాయని అనే ఉద్దేశంతో కాదుకాని ప్రభుత్వంవారు సెలక్టుకమిటీలో ఈబిల్లులో కొన్నిమార్పులు తీసుకు వచ్చారు అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను కాని క్లాసిఫికేషన్ విషయంలో హెచ్చుగా చేసివుంటే మంచిగా వుండేది. నేను ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను క్లాసిఫికేషన్‌కు సంబంధించి షెడ్యూల్‌లో కొన్ని ఇచ్చారు. దానిలో పెద్ద చెరువుల క్రిందవున్న భూములు, కృష్ణా బ్యారేజ్ క్రింద వున్న భూములు, గోదావరి నది క్రిందవున్న భూములు అన్నీ ఇచ్చారు కాని నదుల క్రిందగల భూములను, చెరువుల క్రిందగల భూములను ఒకే దృష్టితో చూడటం న్యాయం కాదేమో. నదులలోని నీటి వల్ల భూములు అభివృద్ధి అవుతాయి చెరువు క్రింద ఫిల్టర్ అయివున్న భూములకు, వాటికి చాలా తేడా వుంటుంది దానిని గమనించాలి. అందుకు నేనొక సూచన చేయదలచుకొన్నాను. రిజర్వాయర్లు, ఆనకట్టలు కట్టిన వాటి నన్నింటిని ఒక కేటగరి క్రిందకు తీసుకురావాలి Open head channels అన్నిటిని ఒక కేటగరి క్రిందకు తీసుకురావాలి. 50 ఎకరా

లకు పైన పారుదల ఇచ్చే చెరువులను ఒక కేటగిరి క్రింద, 50 ఎకరాలకు తక్కువ ఇచ్చే చెరువులను ఒక కేటగిరి క్రింద, డ్రై లాండ్స్‌ను మరో కేటగిరి క్రింద తీసుకురావాలి అలా చేస్తే న్యాయం కలుగచేసిన వారవుతారు గోదావరి నది నుండి బురద వచ్చిపడితే ఆ పడిన పొలంలో పంట బాగా పండి 100 రూపాయలు లాభంవస్తుంది ఎంత పెద్ద చెరువు అయినా అటువంటి సారవంతమైన ఒండ్రు బురద రాదు కనుక అక్కడ పంట అంత బాగా రావటానికి వీలువుండదు. చెరువులోని నీటికి నదిలోని నీటికి చాలా భేదం వుంటుంది. వీటి నన్నింటిని ఒకే తరం క్రింద తీసుకు వస్తే చెరువు క్రింద సాగుచేసుకొనే రైతులు కూడా హెచ్చు రేటు ఇవ్వవలసి వస్తుంది. అందువల్ల వారికి ఇబ్బంది కల్గకుండా నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా విభజిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. 20 ఎకరాలు వున్న చెరువులు అనేదాని కన్నా 50 ఎకరాలని చేస్తే బాగుంటుంది. 20 ఎకరాలు గల చెరువులు ఎక్కడో ఈనాం గ్రామాలలో వున్నాయి అందు వల్ల 50 ఎకరాలు చెరువు క్రింద భూమికి rate నిర్ణయించటం మంచిది. అంతే గాక దానిలో నాకు ఆశ్చర్యం కల్గించిన విషయం మరొకటి వుంది 6 రూపా యలు, 12 రూపాయలు సింగిల్ క్రాప్‌కు అని, డబుల్ క్రాప్‌కు 9 రూపాయలు 18 రూపాయలు అని పెట్టారు 20 ఎకరాలుగల చెరువు క్రింద double crop ఎలా వస్తుంది? ఆ క్లాజు వుండటం చాలా ప్రమాదాలకు దారి తీస్తుంది 20 ఎక రాలుగల చెరువు క్రింద double crop వుంటుందని వూహించటం కాని, ఆ విషయం బిల్లులో పెట్టటం కాని న్యాయం కాదు. అందువల్ల '20' ఎకరాలు అనేదానిని డిలీట్ చేసి '50' ఎకరాలని చేస్తే బాగుంటుంది, రైతాంగం సంతో షిస్తారు సర్చార్జి, కమర్షియల్ టాక్సులు వంటివి తీసేయటం చాలా సంతోషం. రైతుకు ఏ సంవత్సరం ఏది ఎంత పండుతుందో తెలియదు కనుక అనేక రకాల పన్నులు లేకుండా మొత్తంగా నీవు ఇంత కట్టుకోవాలి అని ఒక మొత్తాన్ని చెప్పే సిద్ధాంతాన్ని అంగీకరించినందుకు సంతోషము నాగిరెడ్డి ఇది భూస్వాము లకు సహాయ పడుతుందన్నారు వారు మర్చిపోయారేమో కాని మనం ఒక శాసనం చేసుకొన్నాము. దానివల్ల భూస్వామి అనే వారు నేడు ఈ దేశంలో లేరు. అయినా వారు భూస్వాములు వున్నారంటూ రైతులకు అన్యాయం కల్గుతున్నదని చెప్పి గ్రామాలలో తగాదాలు పెట్టటానికి అది పనికి వస్తుంది. ఈనాడు ఆ శాసనాన్ని ధిక్కరించి యింకా ఎవరైనా హెచ్చు భూములు వుంచు కొంటే ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వానికి తెలియ చేయవచ్చు ఫలనా ఫలనావారు శాసనంలో వున్నదానికి మించి భూములు కలిగివున్నారు, వారు శాసనాన్ని ధిక్కరించారు కనుక వారిని శిక్షించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకురావచ్చు. భూస్వాములు, జమిందారులు ఏనాడో పోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ శాస నం చేసినా సామాన్య ప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకొనే చేస్తుందనే విషయం అందరకూ తెలుసు. వారు మరో అప్పీలు చేసారు. ఆనాడు ఉద్యమంలో పని చేసిన వారందరకూ అప్పీలు చేస్తున్నాను, ఈ బిల్లును వ్యతిరేకించండి, అని ఆనాడు ఉద్యమంలో అంతా పని చేశాము. నేనూ పని చేశాను,

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— ఉద్యమంలో మీరూ పని చేశారు కనుక మీరు వ్యతిరేకించాలనే చెబుతున్నాము.

శ్రీ ఎల్ లక్ష్మణదాస్ :— ఆనాడు ఉద్యమం తీసుకువచ్చింది, స్వరాజ్య సాధనకోసం ఆ స్వరాజ్యాన్ని యింకా సుస్థిరంచేసి, డెమొక్రటిక్ గవర్నమెంటును స్థాపించి, సోషలిస్టిక్ పాట్రన్ ఆఫ్ సొసైటిని స్థాపించాలని కాంగ్రెసు నిర్ణయించుకొని అందుకు కొన్ని పన్నులు వేసి దేశాభివృద్ధి చేసి ముందుకు తీసుకువెళ్ళటానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఎవరో భూస్వాములు ఉన్నారంటూ రైతులను పురిగొల్పి తగువులు తీసుకురావటం మంచిదికాదు మద్రాసులో ఒకసారి నేను రాజగోపాలాచారిగారి ఉపన్యాసం విన్నాను "కమ్యూనిస్టులు enemy No 1" అని అంటూ కమ్యూనిస్టులు చిన్న తగువుదొరికితేచాలు, దానిని ఉపయోగించుకొని పెద్దదిచేసి దానివల్ల బ్రతుకుదాం అని ప్రయత్నం చేస్తారు అని ఆయన చెప్పారు దురదృష్టవశాత్తూ అది రష్యాలో సాగింది. మన దేశంలోని ప్రజానీకానికి చదువు ఎక్కువగా లేకపోయినా విజ్ఞానం వుంది. నైతికశక్తిగల ఈ దేశంలో ఆ పార్టీకి అవకాశాలు లేవు. ఈ రోజు పెద్ద ప్రొసెషన్ జరిగింది - భగవంతుడు కూడా ఎందుకు ఈ ప్రొసెషన్ అనుకొని వర్షం తెప్పించి ఆటంక పరిచాడు. శాసనాల వల్ల ప్రజలకు ఇక్కట్లు, కష్టాలు కలగటం మంత్రులకు, ప్రభుత్వానికి సంతోషమైనది కాదు ఏవైనా లోట్లు వుంటే దిద్దుకొనటానికి ప్రభుత్వానికి ఎప్పుడూ అధికారం వుంది, శాసనసభకు అధికారంవుంది. ఎవరైనా మంచి సూచనలు చేస్తే ప్రభుత్వం తప్పనిసరిగా పాటిస్తుంది రైతులగురించి సంజీవరెడ్డిగారికంటె బాగా తెలిసినవారు లేరు. ఆయన కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా వుండి రైతుగా అప్పు తీసికొనటానికి ఆరునెలలు పట్టింది. ఇక సామాన్య రైతుయొక్క పరిస్థితి ఏమిటో ఆయనే చెప్పారు. ఇక బిల్లులో చెప్పిన objects and reasons తో నేను ఏకీభవించ లేకుండా వున్నాను. ఆ కారణాలవల్ల రైతాంగంమీద పన్నులు వేస్తున్నామని చెప్పటం న్యాయంకాదు. వాటిగురించి ఆలోచించాలని కోరుతున్నాను. ఈనాడు రైతు ఎటువంటి sacrifice చేయటానికి అయినా సిద్ధంగా వున్నాడు. అందువల్ల మనం అతనియొక్క ఆర్థికపరిస్థితిని గమనించాలి అయినా నేడు ఈ దేశంలో రైతు neglect చేయబడ్డాడు ప్రభుత్వం వారి సౌకర్యాల విషయంలో ఎంత శ్రద్ధ చూపిస్తున్నా అనేక ఆటంకాలు కలుగుతున్నాయి. రైతు పరిస్థితుల గురించి K V. నారాయణస్వామిగారు, అంతకుముందు యింకా కొందరు ఎన్నో రిపోర్టులు ఇచ్చారు. అయినా వారి ఆర్థికపరిస్థితి బాగుపడలేదు, పైగా రోజు రోజుకు క్షీణిస్తున్నది. ఈనాడు దేశంలో అనేకవర్గాలు వున్నాయి. అందువల్ల డబ్బు రాదనే బాధలేదు. కావలసిన డబ్బు వసూలు చేసుకొనటానికి అవకాశాలు వున్నాయి. ఒక్క రైతుమీదనే ఈ భారాన్ని వేద్దామనే ప్రభుత్వ ఉద్దేశం కాదు ఈనాడు 3500 - 4000 రూపాయల రాబడికంటె హెచ్చుగా ఏ రైతుకూ వుండకూడదని అనుకొంటున్నట్లుగా అన్నివర్గాలకు అది వర్తింపచేసి వారిపై కూడ పన్నులు వేయాలి. వారినుండి డబ్బుతెచ్చి ప్రజా అభివృద్ధికి వినియోగించటానికి ఈ ప్రభుత్వం పూనుకొంటుందనే విశ్వాసం నాకు

వుంది సంజీవరెడ్డిగారు కాంగ్రెస్ ప్రెసిడెంటుగా వుండి ఇతర ఆస్తులపై లిమిటేషన్ వుండాలని ఒక తీర్మానం చేశారు ఒక్క రైతుపర్గాన్ని క్రిందకు అణగ ద్రొక్కి మిగిలిన వర్గాలు వారిఇష్టంవచ్చినట్లు మేడలపై మేడలు కట్టుకొనటానికి కాంగ్రెసు ప్రభుత్వం ఏనాడూ అంగీకరించదు. దానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పన్నులవల్ల మనకు దాదాపు 45 కోట్లు లభిస్తున్నది ఈ సవరణలవల్ల నాలుగయిదు కోట్లు తగ్గినచో ఆ మొత్తమును ఇతర వర్గాలపై పన్నులు విధించి రాబట్టుకొనుటకు సిద్ధంగా ఉండాలి ఎప్పుడూ రైతులమీదనేగా పన్నులు విధించవలసిందని చాల మంది ప్రశ్నిస్తున్నారు నిజమే పట్టణాలలో ఉన్న స్థలాలు, తదితర ఆస్తులపై కూడ పన్నులు విధించాలి. జవహర్‌లాల్ నెహ్రూగారుకూడ మొన్న బెంగుళూరులో మాట్లాడుతూ ఆ విధంగా పన్నులు వేయాలని చెప్పారు

మిస్టర్ స్పీకర్ -అది general discussion అవుతుంది ఈ బిల్లుమీదనే మాట్లాడండి.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ -ఆ విధంగా అన్ని వర్గాలమీద పన్నులు వేసి 3వ 4వ ప్రణాళికలను జయప్రదంగా అమలు జరిపి ప్రజలకు సర్వ సౌకర్యాలను కలిగించవలసిన అవసరమెంతైనా ఉన్నది. ఈ ప్లానులో ఐదు తరాలుగా భూములను విభజించి పన్నులు వేసినచో న్యాయం సమకూర్చినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను. కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల క్రింది భూములను, శ్రీకాకుళములోని open head canals క్రింది భూములను, అనంతపురం జిల్లాలోని పెద్ద సాగరం క్రింది భూములను ఒకే తరం క్రింద చేర్చి పన్నులు వేయుట న్యాయం కాదు. ఐదు రకాలుగా భూములను విభజించి తక్కువ తరాల భూములమీద పన్ను కొంత తగ్గించిన రైతులు సంతోషంగా అంగీకరిస్తారు. ఈ బిల్లువల్ల రైతులకు తాము ఎంత చెల్లించవలెనో సులభంగా తెలుస్తుంది ఏ కరణం రెవెన్యూ ఇన్‌స్పెక్టరుమీదనో ఆధారపడవలసిన పని ఉండదు. దేశం అభివృద్ధి అయ్యేవరకు పన్నులు వేసుకోక తప్పదు. ఆ తర్వాత ఇంత రాబడికి మించిన వారిపైనే పన్నులు రాబట్టాలనే సిద్ధాంతాన్ని చేపట్టవలసి ఉంటుంది.

శ్రీకాకుళంలోని minor river system గురించి schedule లో పేర్కొన్నారు. అక్కడ అనేక నదులున్నాయి Open-head channels ఉన్నాయి. రైతులు కాల్వలను త్రవ్వుకొని పొలాలను సాగుచేస్తున్నారు. అవి అన్నీ 1st class క్రిందకు వచ్చినచో రైతు భరించలేడు అందువల్ల వంశధారక్రింద ఇంత అని, నాగావళిక్రింద ఇంత అనీ ప్రత్యేకంగా వ్రాసుకుంటే బాగుంటుంది. అంతే గాక మెట్టభూములను పల్లాలుగా మార్చుకొని వరి పండించువారిపై నాలుగు రూ॥లు అదనంగా విధించడం న్యాయం కాదు అందువల్ల వారి ఉత్సాహం సన్నగిల్లుతుంది శ్రీకాకుళం జిల్లాలో అక్కడక్కడ 45 అంగుళాల వర్షపాతం ఉన్నది. అలాంటి ప్రాంతాలలో రైతులు మెట్టను పల్లంగా మార్చుకొని వరి పండించుకొనుచున్నారు. వారిమీద విధించబూనిన ఈ నాల్గు రూ॥లు లేకుండా

చేయాలనీ, నేను సూచించినట్లుగా భూములను ఐదు తరాలుగా విభజించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

*శ్రీ తెన్నేటి విశ్వనాథం — అధ్యక్షా, నేను ఈ బిల్లును Public opinion కు పంపాలని ఒక amendment ను ప్రతిపాదించి ఉన్నందున ఇప్పుడు దానిని సకాలంలో move చేసినట్లు ఔతుంది ఈ బిల్లు సరిగా ఆలోచించ బడిందా? లేదా! అని పరిశీలించినచో లేదు అనే చెప్పవలసివస్తుంది ఈ రోజు మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశపెడుతూ అందరము కూర్చొని ప్రశాంతమైన వాతావరణంలో భోగట్టా తెప్పించుకొని అన్ని దృక్పథాలనుంచి ఆలోచించామని అన్నారు అలాగే జరిగి ఉన్నచో నేను ఈ సమయంలో నిలుచుండి ఈ బిల్లును ప్రజాభిప్రాయానికి పంపాలని సూచన చేసే వాడినికాదు. ఆయన అభిప్రాయం ప్రకారం ఆయనకు సరిగానే కనుపించవచ్చు కాని నా మట్టుకు నాకు అది జాగ్రత్తగా ఆలోచించిన బిల్లులా కనుపించుటలేదు అసలు ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపే ముందే సరిగ్గా ఇది బడ్జెట్ సెషన్‌లో ప్రవేశపెట్టినారు, ఈ సెషన్ పూర్తయిన తర్వాత ఐతే ఉదయం, సాయంకాలం ప్రశాంతంగా కూర్చొని ప్రభుత్వం అందచేసిన సమాచారాన్ని సాకల్యంగా పరిశీలించుటకు అవకాశముంటుంది. లేనిచో కష్టమనిమేము ముందే కోరిన విషయం తమకు జ్ఞాపకం ఉంటుంది కాని అందుకు వారు అంగీకరించలేదు కనీసం ఎవరైనా మెమొరాండాలు ఇచ్చినచో వారికి సాక్ష్యం చెప్పుకొనేందుకు ఒక వారం గడువు ఇమ్మని కోరగా అవకాశాన్నికూడ ఇవ్వలేదు క్షుణ్ణంగా, జాగ్రత్తగా ఆలోచించామంటే దీనిని బట్టి తమకు ఏ విధంగా కనుపిస్తుందో ఆలోచించండి అనేక మెమొరాండాలు, టెలిగ్రాములు బహుశ మంత్రిగారికి వచ్చి ఉంటాయని అనుకుంటున్నాను మామూలు బిల్లులు సెలెక్టు కమిటీకి పంపినప్పుడే సాధారణంగా మెమొరాండాలు రావడం జరుగుతుంది. ఈ బిల్లు సందర్భంగా వందల కొద్ది వచ్చి ఉంటవనే అభిప్రాయ పడుతున్నాను ఒక్క రోజుకూడా ఫలానా ప్రాంతంనుంచి ఫలానా సందర్భంగా మెమొరండాలు, టెలిగ్రాములు వచ్చాయని వాటి విషయంగూడ మీరు ఆలోచించండని ఒక్క మాట కూడ ఆయన అనలేదు వారు సభ్యులు అడిగిన భోగట్టా అంతా ఉంద జేశారా? ఏ తరం భూములు ఎంత ఉన్నవి? ఏ తరం భూమి మీద ఎంత పడుతుంది. అందులో wet area ఎంత? dry area ఎంత? ఏ కాటగిరీ క్రింద ఎంత వస్తుంది? మొదలైన విషయాలకు సంబంధించి భోగట్టా అడిగాం.

Mr. Dputy Speaker·— I now adjourn the House to meet again at 4-00 P m.

1-30 P. m. The House then adjourned till Four of the clock

(THE HOUSE REASSEMBLED AT FOUR OF THE CLOCK)

(*Mr. Speaker in the Chair*)

శ్రీ తెన్నేటి విశ్వనాథం — అధ్యక్షా! మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశ పెడుతూ, "ఈబిల్లుపై సెలక్టు కమిటీలో బాగా చర్చజరిగింది" అని అన్నారు.

వారికి అలా కనుపించి ఉండవచ్చును. కాని నా అభిప్రాయం మాత్రం అది కాదు ప్రొసీడింగ్సులో డిసెంటింగు మినిట్సు మూడవ పేజీలో చూచినట్లయితే, సెలక్టు కమిటీలో బాగాక్షుణ్ణంగా, చర్చించామా లేదా అన్నది తెలుస్తుంది. అందులో రెండు మూడు వాక్యాలు తమకు విన్నవిస్తాను. మూడవ పేజీ చూచినట్లయితే శ్రీ సుందరయ్య ప్రభృతులు యిచ్చిన డిసెంటు మినిట్సులో ఇలా ఉన్నది

"Thus, we could not bestow enough thought, make adequate study and arrive at proper conclusions The Bill was hustled through the Select Committee with undue haste." అలాగే 38 వ పేజీ చూచినట్లయితే శ్రీ నారాయణరెడ్డిగారు, వారి పార్టీ వారు ఈ విధంగా వ్రాసి ఉన్నారు.

" . the utter inadequacy of time given to the Select Committee to formulate its recommendations about such a vital Bill as the one under consideration and the unwarranted haste of the Government to implement it without due regard to such important considerations" అంతేగాక శ్రీ సుందరయ్యగారు వారు 18వ పేజీలో యింకా, యిలా వ్రాశారు.

"In conclusion, we have to record that the haste with which this Bill was brought forward, the unprepared manner in which the provisions were framed and the hurried manner in which it was rushed through Select Committee without giving sufficient time, let alone to the Legislators, even to the officers to check up, tally and make necessary corrections in the information, the lack of time for members to study the material and formulate general principles–all these made our task impossible and prevented us in forming reasonable proposals to rationalise and " అదే విధంగా 42 వ పేజీలోకి వెళ్ళినట్లయితే శ్రీ నారాయణరెడ్డిగారు కూడ యిలా వ్రాశారు.

"The time given to us was so short that we could not give all the attention that we ought to give to such an important legislative measure like the present one having far-reaching consequences and grave implications for a very large section of the population We regret it very much " జాగ్రత్తగా కూర్చుని పరిశీలించామని మంత్రిగారు చెప్పినందుకు ఇవి అంతా చదువవలసి వచ్చింది సెలక్టు కమిటీలో కూర్చున్నామంటె, మర్యాదకైన కూర్చోక తప్పదు మేము చెప్పేది అక్కడ చెప్పేవారము. మేము సమాచారము అడిగినప్పుడు "రేపువస్తుంది, ఎల్లుండి వస్తుందని" అనేవారు. మేము అడిగిన విషయాలన్ని సకాలంలో రావడానికి వీలు లేదు. కొన్ని విషయాలు డిపార్టుమెంటుకు తెలియవు ఎందుచేతనంటె ఈ బిల్లు తయారుచేయుటకు, ముందుగా దానికి కావలసిన విషయాలతో డిపార్టుమెంటు రెడీగా ఉన్నట్లు లేదు. నేను కొంత సమాచారాన్ని 9 వ తేదీన అడిగినాను. Proceedings లో ఇలా ఉన్నది.

"The area of land covered under clause (3) of the Bill and the tax expected to be collected under that clause. Similarly in respect of clauses 4 (1), 4 (2) and clause 5."

నాల్గవ సెక్షన్ కూడ Taxing Section ఏ Taxing Section క్రింద ఎంత area Cover అయింది ? ఎంత రాబడి expect చేస్తున్నారు అన్నవాటికి ఇంతవరకు— సెలక్టు కమిటి పూర్తి అయినప్పటికీ సమాచారం రాలేదు. ఏతరం భూమి ఎంత ? ఈ బిల్లువల్ల ఎంతభూమి ఎఫెక్టు అవుతున్నది అనే ప్రశ్నకూడ వేయలేదు. అందుచేత ఈ బిల్లుమీద సమగ్రంగా చర్చ "బాగా జరుగలే"దంటే మంత్రిగారికి కోపం రావచ్చును కాని జరిగింది అని అనుటకు వీలులేదు. "చాలారోజులు కూర్చున్నారు కదా, అస్తమానం మీరు మాట్లాడుతూ ఉండే వారు" అని అంటేమాత్రం నిజంగా మాట్లాడడమే జరిగింది. మాకు మాట్లాడ డానికి ఎక్కువగా time యిచ్చారు చివరకు ప్రభుత్వం చేయదలచుకున్నది మాత్రం చేసివేసినది ఒక రోజున హఠాత్తుగా రెండు అమెండుమెంట్లను తెచ్చి executive action మాదిరిగా, అమలు జరిపివేశారు రివైజ్డు బిల్లులో ఒక షెడ్యూలు వచ్చింది అందులో Water Sources గురించి వున్నది దీనిని 24 వ తేదీన ప్రవేశపెట్టారు 9 వ తేదీన సెలక్టుకమిటీకి వెళ్లాం. అంతకు పూర్వమే Bill publish అయింది కాని 8 నెలల సోర్సుక్రింద ఎంత ఆయకట్టు ఉన్నది ? 3 నెలల సోర్సుక్రింద ఎంత ఆయకట్టు ఉన్నది మొదలైన సమా చారాన్ని ప్రభుత్వం అందించలేక పోయింది. ఆ సమాచారంకొరకు, మేమంతా చర్చించుకొంటూ, బాధపడుతూ కొంత భోగట్టా చేకూర్చుకొన్నాం 24 వ తేదీ సాయంత్రం, అకస్మాత్తుగా ఒక షెడ్యూలు పెడుతున్నామని ప్రభుత్వం ఒక అమెండుమెంటు తెచ్చింది. ఆ షెడ్యూలు ఏమిటో దాని సమాచారం తెలుసు కొనిడానికి తగిన సమాచారమే లేదు. ఆ షెడ్యూలు ప్రభుత్వ అమెండుమెంటే అయినా, ప్రభుత్వ పార్టీకి చెందిన ఒక మెంబరుచేత ప్రవేశపెట్టించారు. దానికి సంబంధించిన సమాచారము, ప్రవేశపెట్టిన వారికే తెలియదు. మేము అడిగిన సమాచారము, ఆ షెడ్యూలులో ఏమీలేదు షెడ్యూలు ఏ basis మీద తయారుఅయిందో ప్రభుత్వానికి తెలియదు దీనినిబట్టి చూస్తే, చాలా hasty గా బిల్లు తయారుచేశారనేది స్పష్టమవుతోంది ఫలానా source క్రింద ఎంత భూమి ఉన్నది అని అడుగుతే వెంటనే చెప్పడానికి ప్రభుత్వానికి యిబ్బంది అయింది Projects for which Capital and Revenue Accounts are saparately kept అనే పుస్తకంలో ఉన్నటువంటి సమాచారం తప్ప, వేరుగా ప్రభుత్వం సమా చారాన్ని అందివ్వలేక పోయింది. వున్నటువంటి పరిస్థితులు యివి అటువంటి పరిస్థితులలో ఈ Select Committee మీటింగులు జరిగాయి ఆ కారణంచేతనే వాగు బాగా జరిగిందే అంటె, ఒక విధంగా బాగానే జరిగింది. ఎందుకంటె ప్రతిరోజూ 4 గంటలపాటు కూర్చునేవారం. కానీ మాకు కావలసినటువంటి నికరమైన భోగట్టామాత్రం మాకు యిచ్చారు. Sub clause II and clause IV క్రింద మేము యింత రివెన్యూ expect చేస్తున్నామూ, అని forsee చెయ్యలేక పోయినారు అంటే వారు work out చెయ్యలేకపోయినారన్నమాట.

మొదటిరోజునే మేమడిగాము. Diffrent clauses క్రింద కొన్ని జిల్లాల మేరకైన examples workout చేసి యిమ్మని అడిగాము. ఆ విధంగా workout చేసి చూస్తే నిజంగా Centpercent Tax వేసినట్లే కనిపిస్తుంది. అంచేతనే

గట్టిగా, తరచి తరచి అడిగితే, exemptions గురించిగాని Graded Systems గురించి గాని, కాకుండా, remission మొదలగు వాటిపై మా సూచనలు ఇవ్వమన్నారు. ఇక ఆ బిల్లు, సెలక్టు కమిటీకి ఎందుకు వచ్చినట్లు ? అక్కడ కూర్చొని, కొంత వరకైనశిస్తును తగ్గించే ఏర్పాటుచేసి చిన్న రైతులకు ఉపకారం చేయడానికి వీలుంటుందేమో నని మేము కూర్చొన్నామే గాని " వారికి బాగా లాభం లేకపోతే రైతు ఎందుకు భూమిమీద వున్నట్లు '' అనే ప్రశ్న వినడానికి మాత్రం కాదు Welfare State లో మంత్రులు వేయవలసిన ప్రశ్న అదికాదు. వాడు ఎక్కడికీ వెళ్ళడానికి ఆస్కారం లేదని Director of Statistics Bureau వాళ్ళు ఇచ్చిన అంకెలే వున్నాయి ఆ విషయాన్నే శ్రీ సుందరయ్యా గారు గాని లేక, నా యొక్క Dissenting Minutse లో వ్రాశాము. ఈ విషయా లన్నింటికీ మంత్రి గారు సమాధానం చెప్పుతారని ఆశిస్తున్నాము. జీవితావస రాలకు సరిపోయె టటువంటి డబ్బు రైతువద్ద వుందా లేదా ఆ వున్న మేరకు ఎంత ఇచ్చుకోవాలి అనేవిషయం ఆలోచించాలని చెప్పామే గాని, అసలు శిస్తే లేకుండా చేయమని చెప్పలేదు మాకు ఒకప్పుడు శక్తి వుంటె ఆ విధంగానే చేస్తాము అది వేరేసంగతి మీరు తక్కువ రాబడి ఉన్నటువంటి వారిపై అదనపు శిస్తు వేయవద్దని మేము చేసె వాదనకు, " రైతు అక్కడ ఎందుకు వున్నాడు " అనే ప్రశ్న మాత్రం న్యాయము కాదు. ఒక '5' ఎకరాలు వర్గం భూమిగల రైతులను ఈ బిల్లునుండి మినహాయిస్తే ఏ మైన పెద్ద నష్టం వస్తుందా అంటే రాదు గవర్నమెంటు డబ్బును Slab System ద్వారా రాబట్టుకోవాలని మనవి చేస్తున్నాను ఉదాహరణకు ఆంధ్ర ఏరియాలో 26 లక్షల హోల్డింగులున్నాయి. వాటి విస్తీర్ణం ఒక కోటి 80 లక్షల ఎకరాలు—మా proposal లో ఈ ఒక కోటి 80 లక్షల ఎకరాలనుండి 32,69,000 ఎకరాల భూమిని మాత్రము Exempt చెయ్య మంటున్నాము. అప్పుడు ఆంధ్ర ప్రదేశ్ State ex-chequer కు ఏ మంత పెద్ద లోటురాదు పేద ప్రజానీకానికి అనేక లక్షల మందికి కొంత జీవనాధారం కలుగు తుంది. ఆ విధంగానే తెలంగాణా ఏరియాలో 2,57,00000 ఎకరాలలో, 5 ఎక రాల holdings గల వారిని మినహాయిస్తే, 13 లక్షల 94 వేల ఎకరాలకు మాత్రము అదనపు శిస్తు తగలదు. కానీ ఎంతమాత్రమూ వీలు లేదన్నారు. మేము అనేది Law అన్నదానికి కూడ కొంత వరకు హృదయం వుండాలి.

మనము ఇక్కడ కూర్చుని ఏది pass చేస్తే అది Law అవుతుంది. కాదనను Legislation లో కూడా న్యాయం అనేది ఉండాలి ముఖ్యంగా Welfare State అని చెప్పుకున్నప్పుడు చిన్నవారు కూడా సామాన్యమైన జీవన ప్రమాణాలతో బ్రతుకునట్లు, మరి Sub-standards లో బ్రతుకుతున్నవారిని ఇంకా దుర్భరము చేయకూడదని మా కోరిక. Opposition party వారు, ఎప్పుడూ పన్ను వేసిన, oppose చేయాలన్న దృష్టితో ఉంటారన్నభావం ఇందాక మంత్రిగారు వెలిబు చ్చారు. అది ఏ మాత్రం న్యాయమైన Remark కాదని మనవి చేస్తున్నాను పన్నులు వేయకుండా రాజ్యం చేయుమని మేము చెప్పలేదు. అప్పులు చేస్తే, అవి తీర్చకూడదని చెప్పలేదు. ఈ అప్పులన్నీ write-off చేసే తరుణం ఇంకా

రాలేదు. 57వ సంవత్సరం నుండి మొదలు కొని ఇప్పటివరకు 7 కోట్ల చిల్లర నుండి 12 కోట్ల చిల్లరవరకు కూడా ప్రజలు చెల్లిస్తూ వస్తున్నారు. దానితో సంతృప్తిపడక ఇంకా అదనంగా పన్నులు వేస్తున్నారు. దాదాపు 2 కోట్ల holdings లో మేము వదులుకొమ్మన్నది 24 లక్షలు మాత్రమే. ఆ మాత్రమైన వదలకపోతె హృదయం లేదని నిస్సందేహంగా చెప్పవచ్చు ఏదో పన్ను అనేసరికి సాధారణంగా అందరు మొదటి రోజుల్లో వ్యతిరేకంగా వుంటారు వీరందరిని opposition party వారు వెళ్లి రెచ్చగొడుతున్నారు అని అంటున్నట్లు విన్నాం. నిజంగా opposition parties కే అంత పలుకుబడి వుంటే బహుశః వారు అక్కడ (ప్రభుత్వములో) ఉండే వారేమో ! ఏదో కష్టాలతో దుర్భరంగా జీవిస్తున్న ప్రజలకు మేము చెప్పేమాటలు-వారు ఏ బాధ అయితే అనుభవిస్తున్నారో, ఆ బాధను గురించి చెప్పడం వల్ల-నచ్చి మావెంట వస్తున్నారు తప్పితే, రెచ్చగొట్టేదిఏమీలేదు మంత్రిగారు క్షమించినట్లయితే ఒక వాస్తవ విషయం చెబుతాను నా ఎడమ ప్రక్కన కూర్చున్న శాసనసభ్యుల (Congress M L A-s) హృదయాలను, మనస్సులను గమనించినట్లయితే, మేము ఏ భావాలను వెలిబుచ్చుచున్నామో, అనేకమంది సభ్యులకు ఆ భావాలే వున్నట్లు తేలుతుంది కాని ఇక్కడి పరిస్థితులవల్ల మాట్లాడలేక పోతున్నారు మేమైనా మా భావాలను మాత్రమే వెలిబుచ్చుచున్నాము, కాని ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని ఎదిరించాలనే ఉద్దేశం లేదని మనవి చేయుచున్నాను. Ability to pay సంగతి చెప్పాను. చిన్నవారు అయిన కొద్దీకూడా marginal utility హెచ్చుగా అవుతుందన్న సూత్రం అందరికి తెలుసు, సంవత్సరానికి 100 రూపాయలు వచ్చే వాడికి, రూపాయకు ఉన్న విలువ, సంవత్సరానికి 10,000 రూపాయలు వచ్చే వాడికి రూపాయకు ఉన్న విలువను చూచినట్లయితే 100 రూపాయల వాడికి రూపాయ విలువ ఎక్కువగా వుంటుంది. దీనినే marginal utility అంటారు. smaller income అయిన కొద్దీ ఆ రూపాయయొక్క Marginal Utility పెరుగుతుంది. అందుచేత చిన్నవాడి దగ్గిర లాగకండి, ఆస్తి బాగా వున్నవాడి దగ్గర లాగండి, అని ఈ Select Committee stage లో కూడా మంత్రిగారి హృదయాన్ని మార్చడానికి తగినంత శక్తి మా నోటిలో వున్న సరస్వతిదేవికి కూడా లేకపోయింది Equal quality of land కు equal tax ఉండాలిగదా, మరి మూడవ తరం భూమికి, రెండవ తరం భూమికి, 12వ తరం భూమికి ఒకే పన్ను వేసినట్లయితే అది చాలా అన్యాయంగా వుంటుందని వేరే చెప్పనక్కరలేదు. ఆ భూమికి fertility వున్నదా ? లేదా? అందులోనుండి ఎంత yeild వస్తుంది అనేదికూడా పరిశీలించాలి. కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల క్రింద అయినప్పటికి మొదటి తరం, రెండవ తరంలకు వచ్చినంత yeild 11 వ తరంకు 12వ తరంకు రాదుకదా! 11వ తరాన్ని రెండవ తరంక్రింద upgrade చేసి ఇదివరకు 3 రూపాయల వున్నదానిని 17 రూపాయలు చేస్తే, నాలుగు రూపాయలవాటికి 16 రూపాయలు అయితే, 5 రూపాయలవాడికి 15 రూపాయలు అయితే 6 రూపాయలు వాడికి 14 రూపాయలు అయితే ఎంత percentage అవుతుందో ఆలో

చించండి. percentage మాట ఎలావున్నా, ఇది ఏ సూత్రం ప్రకారం న్యాయంగా వుంటుంది ? తక్కువ ఆదాయం వచ్చే భూములకు తక్కువ పన్ను వేయాలనే ఏ సూత్రమైతే దాదాపు 150 సంవత్సరాలనుండి అమలులో వుందో, దానిని ఈ రోజు మార్చి అన్నింటిని ఒకే విధంగా చేస్తామనడం ఏ సూత్రం ప్రకారంగాకూడా న్యాయంగాలేదు Land విషయములోనేగాక water sources విషయములో కూడా అదే చేశారు Select Committee లో చాలా రోజులు కూర్చున్న తరవాత 24వ తేదీన ఒక Schedule తీసుక రాబడ్డది ఆ schedule లో చూపిన water sources అన్ని equal quality లో లేవని అందరికి తెలుస్తుంది ఏవో కొన్ని కలిపి వేసినట్లయితే డబ్బు హెచ్చు వస్తుందని చేసినపనేతప్ప వేరే కాదన్న సంగతి వారికి తెలియదని నేను అంటానా ? వారికి తెలుసు ఇందులో కొన్ని మంచి water sources ఉన్నాయని, మరికొన్ని perennial sources కావని చాలా మందికి తెలుసు నిన్న కొంత మంది Kurnool Friends, కర్నూలు జిల్లాలో మూడు మంచి water sources అని చెప్పబడినటువంటివి perennial sources కావని చెప్పినారు అన్ని జిల్లాల సంగతి నాకు తెలియదు. మూడు ఏండ్లకు, నాలుగు ఏండ్లకు ఒక పర్యాయం బాగా పండి, constant గా fail అయ్యేవాటినన్నింటిని కూడా కృష్ణా, గోదావరి canals తో పాటు కలిపి, ఒక scheduleచేశాము కాబట్టి అందరు ఒకే రేటున చెల్లించుకోవాలంటే న్యాయం కాదు. Select Committee లో కూడా ఏమీ మార్పు చేయబడలేదు—న్యాయంగా చెబితే వినడానికి ఇబ్బందిగా వుంటుందేమో, గాని Opposition Party, Majority Party అనే దృక్పథంతోనే ఈ చట్టం చేయడం జరుగుతుంది, గాని ఒక పద్ధతిన పోవడం లేదు, వారు ఏ విధంగా అనుకున్నారో ఆ విధంగానే జరిగింది. కాని ఎక్కడో ఒక చోటమాత్రం మంత్రిగారి హృదయం కరిగిందేమో గాని ఒప్పుకొన్నారు. equal land కు equal tax అనే ఈ water sources విభజనను మరోమారు ఆలోచించి మనము 3వ తేదీవరకు కూర్చుంటున్నాము. కాబట్టి amendments సమయంలో తగిన మార్పులతో ఒప్పుకుంటారని ఆశిస్తున్నాను. ఇదివరకటికంటే ఇప్పుడు పన్నులు హెచ్చు అయినప్పటికి, మామూలు భూములను, మిగతా భూములను అన్నిటిని కలిపివేయడం మరీ అన్యాయంగా వుంటుంది. ఇప్పుడు పన్నులు హెచ్చు చేయడమేగాక, మహాప్రళయం వచ్చి అంతటిని ఏకం చేసినట్లుగా భూములనుకూడా ఏకం చేశారు ఇది Legislation అనిపించుకోదు కేవలం majority decision అవుతూంది పన్నులు వేసేటప్పుడు ఏ sourceనుండి ఎంత వస్తుంది, ఎవరు ఏమాత్రం ఇచ్చుకోగలరనేది ఆలోచించి దానిపై కొంత force చేసి taxation bill frame చేసుకోవాలి కాని ఇప్పుడు అట్లా జరగడం లేదు. పై నుండి ఆదేశం వచ్చింది, కాబట్టి ఈ sector వారు 6 కోట్ల రూపాయలు 5 కోట్ల రూపాయలు వసూలు చేయాలనే ధోరణిలో ఉన్నారు. ఈ 6 కోట్లకు తగ్గకుండా బిల్లు తయారు చేయండి. మొట్టమొదట ఒక మొత్తము నిర్ణయించుకొని తరువాత బిల్లు ఏలాగు ఉండాలని వ్రాస్తూ ఉన్నట్లయితే, ఇదిగో ఇటువంటి ఇబ్బందులు వస్తాయి, మీకు 5, 6 కోట్లు నిష్కర్షగా రావాలి

అంటున్నారు, రానివ్వండి, కాని కొంత మంది తక్కువ వాళ్లను వదలివేసి, sources బాగాలేని చోటు రేటు తగ్గించి, పెద్దవాళ్లపైన principle of gradation apply చేసి ఆ విధంగా 5, 6 కోట్లు వర్దండి అంటే, అక్కర్లే కాదు కాదు, principles of exemption కూ Socialistic Pattern of Society లో లేవని చెప్పేశారు. మేము పది చెప్పినప్పటికీ, అయ్యా ఇది Socialistic Pettern of Society కి తీసుకపోయే మార్గమని చెప్పినప్పటికిని వినదలచుకోవడం లేదు. ఇదివరకైనా, బాగా హెచ్చు డబ్బు వచ్చే ఎటువంటి commercial crops ఉన్నచోట కొంత వసూలు చేశారు, కొంత surcharge ఏదో వసూలు చేశారు. అందులో కొంతవరకైనా social justice కనపడుతుంది అది adopt చేయమంటే, అది చాలా కష్టము, చాలా complaints వచ్చాయి కనుక అందరికి సరిసమానంగా, ఒక ఎకరమున్నవాడికి, నూరు ఎకరాలు ఉన్నవాడికి ఒకటే flat rate వేస్తాము అన్నారు. వేయవచ్చు, ఒకప్పుడు అంటే రెండవ యుద్ధానికి పూర్వము. అప్పుడు economists అంతమంది కూడా ఈ విధంగా అందరికి ఒకే flat rate వేయడం న్యాయమని అనుకొనేవారు. ఎందుకంటే, అందులో తప్పేమి ఉన్నది, ఎవరికి ఎంత భూమి ఉంటే అంత ఇచ్చుకొంటారని చెప్పేవారు, కాని రాను రాను ఒక శతాబ్దం అయ్యే సరికి దాని effect అంతా మరొక విధంగా పరిణమించింది disparities బాగా హెచ్చు అయిపోయినాయి. ఎప్పుడైతే ఈ flat rate భూములపైన, income tax మొదలైనవాటి మీద వేశారో, ఒక శతాబ్దం అయ్యేసరికి దాని effect అంతా విపరీతంగా వచ్చేసింది. మొట్టమొదట అది సదుద్దేశముతోనే చేశారుగాని, ఆ తరువాత క్రమంగా పెద్దవాళ్లకు చిన్నవాళ్లకు disparities బాగా హెచ్చు అయిపోయినాయి ప్రపంచములో కొంతమంది నిరంతరము కూడా లేనటువంటి వాళ్లు. కొంతమంది నిరంతరము అక్కడ లేనంత ఉన్నవాళ్లు, ఈ రెండుతెగలుగా ప్రపంచం అంతా మారిపోతూ ఉన్న కారణంచేత 16, 20 సంవత్సరాల నుంచి economists అంతా కూడాను అన్ని దేశాలలోను, అమెరికాలోగాని, రష్యాలోగాని, అన్నిచోట్లకూడా, ఎప్పటికికూడా granted system అనేటటువంటి slab rate ఉంటేనే, తక్కువ వాళ్లకు exemption చేస్తేనే మనకు social justice వస్తుంది తప్ప లేకపోతే రాదు అని యావన్మంది నిశ్చయించారు పూర్వం income tax అనేటటువంటిది మామూలుగా flat rate గా ఉండి, అందులో కొన్నాళ్లు, 1918 వరకు కూడా దానికి compounding కూడా ఉండేది. ఇతర రాబడి ఉన్నప్పటికీ అప్పుడు compounding చేసుకొంటానంటే, గవర్నమెంటు ఒప్పుకొనేవాళ్లు ఆ రోజులలో అది న్యాయంగానే కన్పించేది. కాని ఇప్పుడు మనం నూతనమైనటువంటి శ్రేయోరాజ్యాన్ని ఏర్పాటు చేస్తున్నప్పుడు, ప్రజలందరి యొక్క అభ్యుదయం కోరుతున్నప్పుడు, ప్రజలు ప్రభుత్వానికి subjects కారు, సమానులు అనేటటువంటి ఒక నూతనమైన భావము వచ్చినప్పుడు ప్రభుత్వములో ఉన్నటువంటి వారికి లేనటువంటివారికి, పేద ప్రజలకు, గొప్ప ప్రజలను యావన్మందికి కూడా

సమానమైనటువంటి గౌరవము, హక్కు ప్రతిపత్తి ఉన్నది అనేటటువంటి ఒక నూతనమైన భావము వచ్చిన తరువాత, ఈ flat rate system అంతా మాను కొని, slab rate system లోనే రావడంవల్లనే కొంతవరకైనా శ్రేయోరాజ్యం యొక్క అభిప్రాయాలను అమలు పరచడానికి వీలుంటుంది అందు చేత ఇప్పటికైనా ఆలస్యం ఏమీ కాలేదు మేము ఏదో పెద్ద opposition నుంచి విమర్శ చేస్తున్నామనేటటువంటి ఉద్దేశం అక్కరలేదు శ్రేయోరాజ్యము కొరకై కొంతవరకు చిన్నవాళ్లను వదలిపెట్టి పెద్దవాళ్లపైన slab rates వేసే దానికి ఆలోచించవలెనని నేను కోరుతున్నాను అది లేదు అంటే, public opinion కు సంబంధం లేనటువంటి law pass చేస్తారా? Public opinion ఏ విధంగా ఉన్నదో మీదినుంచి క్రింది వరకు చూస్తున్నాము. అవతల ఇచ్ఛాపురం మొదలుకొని ఇవతల చిత్తూరువరకు, అనంతపురం వరకు ఎక్కడచూచినాకూడా వేలకొలది మంది all party processions, meetings జరుగుతూ ఉండడం పత్రికలలో చూస్తున్నాము Select committee stage లో మంత్రివర్గానికి ఎన్నో telegrams, memorandams వచ్చినాయి అవన్నీ మీరు చెప్పలేదను కొండి కాని పత్రికలలో పడుతున్నాయి మేము చూస్తున్నాము. మొన్న ఏలూరులోనూ, కాకినాడలోను బ్రహ్మాండమైన all party processions జరిగి నాయి. అనేక చోట్ల కాంగ్రెసుపార్టీవారు కూడా, ప్రభుత్వము side ఉన్నటు వంటివారు కూడా ఈ తీర్మానాలను చేస్తున్నారు. తణుకులో చేశారు, నర్సా పురంలో చేశారు, చాలా చోట్ల చేశారు, నాకు జ్ఞాపకం లేదు కాంగ్రెసు పక్షంలో ఉన్నటువంటి పంచాయితీలు కూడా తీర్మానాలు pass చేశారు, ఇదంతా దుర్భరంగా ఉన్నది ఈ విధంగా చేయవద్దు అని. ఇంతకూ మనము public opinion వినినట్లయితే, మన గౌరవము హెచ్చు అవుతుందేగాని తగ్గదని నేను మనవి చేస్తున్నాను. Public opinion బాగా వ్యతిరేకంగా ఉన్నది గవర్నమెంటుకు బాగా majority ఇచ్చి పంపించినటువంటి ప్రజలను ఇప్పుడు ఎందుకు కాదంటున్నారు? అది న్యాయం కాదు కాబట్టి public opinion ను వినవలసిందని మనవి చేస్తున్నాను ఇదికాదు అన్నట్లయితే, కాంగ్రెసు మీద కోపము చేత, వారు ఏ పార్టీ అయినప్ప టికిని, కాంగ్రెసు పార్టీలో ఉన్నవారు కూడా, తమకు న్యాయంగా అనుకూలంగా చేయలేదని ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం జరుగుతుంది ఇప్పటికే all party conference processions ప్రతిచోట జరుగుతున్నాయి వందలకొలది telegrams వచ్చేస్తున్నాయి. ఇక్కడికి మనము వారిని రానివ్వలేదు. ఇక్కడికే రానిచ్చినట్ల యితే బహుశ లక్ష, రెండు లక్షల మందివచ్చి ఉండేవారు. ఇక్కడికి రానివ్వనని పత్రికలలో, radios లో చెప్పడంవల్ల చాలా తక్కువమంది ఇక్కడికివస్తున్నారు. ఎందుచేతనంటే, ఈ విధంగా ప్రభుత్వము దుర్భరమైనటువంటి పన్నులు వేస్తున్నా రని, ఈ సందర్భంలో తమ మనస్సులో ఉండేటటువంటి అభిప్రాయాలను మంత్రు లకు వెల్లడిచేసుకొందామనే ఆత్రుతతో ఉన్నారు ఇది opposition అనేదానితో సంబంధం లేకుండా, party boundaries అన్నింటినిదాటి వేసింది. "They cut across

party boundaries" అని మామూలుగా వ్రాస్తూ ఉంటాము ఆ విధంగా ఉన్నది ఇప్పుడు position, వేసేటటువంటి పన్ను దుర్భరంగా ఉండడంవల్ల అందువల్ల ఈ విధంగా select committee కి కూడా time ఇవ్వకుండా తొందర తొందరగా చేయడం కాకుండా, మమూలుగా న్యాయసూత్రాలనైతే నేమి, public opinion అయితేనేమి కొంతవరకు పాటించి దీనిని పునరాలోచన చేస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను అందుకనే నేను తమకు ఒక amendment పంపించి ఉన్నాను —" It may be circulated for public opinion " అని అందులో ఈ బిల్లులో 1st July 1962 నుంచి ఇది effect లోకి వస్తుందని అన్నారు. ఒక నెల రోజులు బాగా ఆలోచించి నలుగురు చెప్పదలచుకొన్నదేదో విని చేస్తే పన్ను ఎందుకు తగ్గుతుంది ఇప్పుడు 1 నెల, 2 నెలలు ఆలస్యం అయినప్పటికి కూడా పరవాలేదు అసలు మన కిస్తీలు కూడా ఇప్పుడేరావు. నవంబరు, డిసెంబరు నుంచి వసూళ్లు ఆరంభమవుతాయి. జూలై నుంచి లెక్క వేసినప్పటికి కూడా నిజంగా పెద్ద వసూళ్లు అన్నీ డిసెంబరు, జనవరి మొదట్లోనో మొదలుపెడతాము సెప్టెంబరు, అక్టోబరు నవంబరులో చేసేటటువంటి వసూళ్లు చాలా తక్కువ అందువల్ల గవర్నమెంటుకు administrative గా గాని, financial గా గాని ఇబ్బందిలేనప్పుడు ఇతరులమాట ఎందుకు వినకూడదు ? కేవలం ఏదో హెచ్చు majority, stable majority ఉన్నది కాబట్టి ఆలోచనారహితము అనేటటువంటి ఒక నూతనమైన గుణము పెట్టుకొంటె తప్ప దీనిని administrative difficulty ఉండకూడదు. Act చేసినట్లయితే Rules చేయాలి. Rules ఇప్పుడు ఎందుకు సిద్ధంగాలేవు ? Rules కూడా సిద్ధంగానే ఉండవచ్చు ఈ tax కొత్తదికాదు. ఇది additional enhancement కనుక administrative ఏదో ఆలస్యం అయిపోతున్నదని చెప్పేటటువంటి విధానంలో ఏమీ సారం లేదని మనవిచేస్తున్నాను. Select Committee stage లో చాలా యత్నంచేశాము, minimum లో ఉన్నటువంటిది తీసివేస్తారేమోనని దానికి ఏదో percentage వేశారు 75 % వేయండి, 100 % వేయండి, 50 % వేయండి, కాని మళ్ళీ దీనికి minimum వేయడం అనేటటువంటిది taxation కాదే ఇది. నా dissenting minute లో అదంతా కూడా వ్రాశాను తిరిగి నేను దానిని చెప్పనక్కరలేదు. ఈ minimum వేయడం వల్ల, ఇది 122 per cent మొదలుకొని, 566 per cent వరకు హెచ్చు అయిపోతూ వుంటుంది. నే చెప్పడం 100 per cent హెచ్చు అవుతుందని 500 per cent చాలా తక్కువమందే కదా అని శ్రేయోరాజ్యంలో అసలు వెయ్యిమంది కొంపలు కూలిపోయినా చాలా విచారించవలసిందే వెయ్యిమంది కాదు, లక్షలకొలది ప్రజలకు అన్ని జిల్లాలలో కూడ 300 per cent, 400 per cent హెచ్చు అవుతుంది ఆ అంకెలన్నీ ఇందులో వేశారు. అందువల్ల నేను చెప్పడం లేదు. Dry rate లో minimum వేయలేదు. అటువంటప్పుడు, wet లో వేయవలసిన అవసరం ఏమివచ్చింది ? ఏదో ఒక principle ఉండాలి. ఎందుచేత అక్కడ వేయలేదు ? తక్కువ వస్తుందనికాదు, అసలు తప్పు అని డబ్బు రావడం ప్రధాన సూత్రం అయినట్లయితే, dry కే minimum పెట్టవలసింది. Minimum లేకపోతే

అందులో మనకేమీరాదు అటువంటిది దానికి వదలిపెట్టారు. ఎనిమిది అణాలు అంటె అదేమి లెక్క ! 'not less than' 'not exceeding' అని వ్రాయలేదు కదా. అందుచేత అది పది రూపాయలవరకు వెళ్లుతున్నది సరే అర్ధరూపాయి ఇచ్చుకోలేనివాడు ఎవడు ఉన్నాడు అర్ధరూపాయిని పన్నుక్రింద లెక్కవేయలేదని వారే అన్నారు కదా. Total గా అన్నిటికి కూడా ఎనిమిది అణాలకంటె హెచ్చు వ్రాయలేదు అందుచేత ఆ సూత్రమే wet కు వ్రాయవలసింది Minimum tax వేసిన తరువాత percentage లేదు న్యాయంలేదు, తరంలేదు, water classification లేదు, ఎన్నో defects వస్తున్నవి. Minimum వేయుటవల్ల అన్ని సూత్రాలకు నష్టం వస్తోంది. మంచిశుభ్రమైన పాలలో ఒక చుక్క పులుపు వేస్తే అంతా పాడైనట్లు, minimum tax వేయుటవల్ల tax structure అంతా చెడిపోయింది Percentage లో హెచ్చు చేయవచ్చునా, తక్కువ చేయవచ్చునా, ఎంతచేస్తే ఎవరికి వీలుగా వుంటుందో చూడాలిగాని—ఈవిధంగా minimum వేయుటలో చాల తక్కువ వారికి చాల హెచ్చు రేటు అవుతోంది. హెచ్చు వారికి హెచ్చు వేయటం లేకపోగా slab system కు inverse గా శీర్షాసనం మాదిరి చేయించి—తక్కువ వారికి హెచ్చు చేయటంలో ఇది ఉన్నది. ఇది తిరిగి పునరాలోచించవలసిన వ్యవహారమని మనవిచేస్తున్నాను. మేము opposition side నుంచి opposition కోసం మంత్రులు oppose చేస్తున్నారని అనుకోకూడదు బాగా తక్కువ ఉన్నవారు చాల తక్కువ మంది ఉన్నారు. రెండు పూటలా తిండి లేనివారుకూడ చాలమంది ఉన్నారు భూములను వదులుకోలేక, చదువు లేనందున ఉద్యోగం చేసుకునే స్థితిలేక, immigration కు వప్పుకోనందున ఇతర దేశాలకు వెళ్లలేక, చాలమంది ఆ భూమినే కనిపెట్టుకొని ఉన్నారుగాని మరొక మోస్తరుగాకాదు బాగా పన్నులు వేసినప్పుడు ఇచ్చుకోలేక, ఇబ్బందులు వచ్చినప్పుడు గ్రామాలను వదిలిపెట్టి మనుష్యులు భిక్షాటనకు వెళ్లిపోవుట మనకు తెలుసు drought condition వచ్చినప్పుడు కొన్ని ప్రాంతాలు వదిలి వెళ్లిపోతే ఆ పల్లెటూళ్లు బేచిరాగ్ అవటం తెలుసు. Excessive taxation అయినా అదే పరిస్థితి ఏర్పడుతుంది 1788 సంవత్సరంలో ఎస్టేట్సు East India Company పుచ్చుకొని excessive taxation వేశారు. 75 %, 80 %, income tax క్రింద పేష్కస్ పేరిట వేశారు. అప్పుడు విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో ఎన్నో ఎస్టేట్సు గ్రామాలు వదులుకోనిపోతే అవి తిరిగి వేలంవేస్తే తరువాత రేట్లు తగ్గించిన తరువాత వచ్చినవారు పెద్ద జమిందారులై మరొక పద్ధతిగా వచ్చారు. కనుక excessive taxation వచ్చేసరికి మనుషులు పారిపోవలసిన అగత్యంకూడ వస్తుంది గవర్నమెంటు వేరు, ప్రజలువేరు, అనేది పూర్వకాలం భావాలు, అది పూర్వకాలం taxation ideas పన్ను వేస్తే ఎట్లాగో ఇచ్చుకుంటారని అనుకోకూడదు. వారు ఇచ్చుకోలేక బాధపడితే ఇక్కడ ఉన్నవారికి కూడ ఆబాధ ఉండాలి. కాలుకు నొప్పిపెట్టితే ఉన్నవళ్లంతా నొప్పిపెట్టిన మోస్తరుగా పల్లెటూళ్లలోని ప్రజలకు నొప్పిపెట్టితే ఇక్కడ ఉన్న మంత్రులవంటికి కూడ నొప్పిపెట్టుతుందనేది గ్రహించి వచ్చే మూడు నాలుగురోజులలోనైనా మంత్రుల దృక్పథం మార్చుకొని

కొని హృదయం వినియోగించి ఆలోచనతో కొన్ని మార్పులు చేస్తారని ఆశిస్తున్నాను నమస్కారములు.

శ్రీ జి రంగరాజు (ఉండి) —అధ్యక్షా, ఈ బిల్లును బలపరుస్తూ రెండు విషయాలు చెప్పదలచుకొన్నాను వెంగళరావు గారు సెలెక్టు కమిటీలో క్లాజువారీగా జరిగిన చర్చ తప్పిపోళ్లు అని మనవి చేశారు మొదట ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లులో ఎంతవరకై తే ఈ సెలెక్టు కమిటీలో మార్పు చేయటానికి వీలుంటుందో అంత వరకు డిస్కస్ చేసి చాలా మార్పులు తెచ్చారు కాని తరం విషయములో మాత్రం—చవిటి భూములకు సంబంధించి వారి చర్చలలో దృష్టికి రాలేదేమోననే అభిప్రాయం కలుగుతోంది భూమికి సీలింగ్ ఏర్పాటు చేసేటప్పుడు కూడ తరాల వారిగా లెగడ చేసియున్నారు. పశ్చిమ గోదావరిలో 11 రకాల తరాలు ఉన్నవి 11 తరాలలో 3½ మాత్రం రేటు, తరం నిర్ణయం చేశారు ఇప్పుడు 20 రూపాయల వరకు—4 రెట్లు పెరగటం జరుగుతోంది. మెట్ట భూముల విషయంలో, సెలెక్టు కమిటీలో మార్పు చేసే టప్పుడు దీర్ఘంగా ఆలోచించి చిన్న కుంటలు—20 ఎకరాలలోపు వాటికి మార్పు చేయటానికి ప్రయత్నం చేయటం వారందరికీ పూర్తి న్యాయం చేకూర్చటం జరిగింది. సముద్రపువడ్డు—పశ్చిమ గోదావరిలోగాని, కృష్ణా తూర్పు గోదావరి జిల్లాలలోగాని 9,10,11, తరముల భూములు తక్కువగా ఉంటవి జిల్లాకు 30 వేల ఎకరంల కంటె ఎక్కువ ఉంటుందని అనుకోవటం లేదు. దానికి 4 రెట్లు శిస్తు, ఒకేసారి పడటం జరుగుతోంది. ఆ విషయంలో ప్రభుత్వం తప్పకుండ ఆలోచించ వలయునని కోరుతున్నాను, సెలెక్టు కమిటీ ముందు నూది రైతులలో అలజడి తీసుకువచ్చి, ప్రతి పక్షాలు ఇది యొక అవకాశంగా తీసుకొని గొడవ చేస్తున్నమాట యదార్థం. రైతులకు ప్రభుత్వం ఎంతవరకు ఆలోచించి న్యాయం చేస్తోంది అనే విషయం గుర్తించిన ప్రజలే తప్ప ఇవాళ ఏదో వారిని ఉద్రేకంగా రెచ్చగొట్టినంత మాత్రాన వారి న్యాయం ఆలోచించే ప్రభుత్వం మీద సదభిప్రాయం పోగొట్టుకొనుట జరగదు. ఇప్పుడు ఈ saline lands విషయంలో ప్రభుత్వం వారు ఆలోచించి తప్పని సరిగా 75% గాని, తప్పని సరైతే నూటికి 100 పాళ్లయినను ఆఖరి తరాలు 9,10,11, తరాల భూములలో మార్పు తప్పకుండ తీసుకురమ్మని కోరుతున్నాను ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులకు ధన్యవాదములు

శ్రీ కె. సత్యనారాయణ (రేపల్లె) —అధ్యక్షా, సెలెక్ట్ కమిటీలో మెంబరు అయిన శ్రీ వెంగళరావుగారు మాట్లాడుతూ ప్రభుత్వం అడిగిన సమాచారం ఇవ్వలేదని ప్రతి పక్షనాయకులు విమర్శించటం సరైంది కాదని అన్నారు ప్రభుత్వం అడిగిన సమాచారం ఇవ్వలేదని ప్రతి పక్షనాయకులు అనలేదు చివరి రోజు వరకు కూడ ప్రభుత్వం సమాచారం ఇచ్చారని, ఇంకా ఇవ్వవలసిన సమాచారం ఉన్నదని, ఇచ్చిన సమాచారాన్ని వివరంగా పరిశీలించి, తరచి, లోతుపాతులకు పోయి మంచి చెడులను విచారించటానికి, సరైన నిర్ణయాలకు రావటానికి అవసరమైన సమయమే లేదని, ఇంకా టైమ్ ఉంటే, లోతుపాతులకు పోయి

ప్రభుత్వం ఇచ్చిన సమాచారంలోని మంచి చెడులను చర్చించటానికి అవకాశం ఉండేదని శ్రీ నాగిరెడ్డిగారు చెప్పటమేగాక, మినిట్స్ ఆఫ్ డిసెంట్‌లోకూడ అదే మాట చెప్పబడింది. మన భూమి శిస్తు విధానం అశాస్త్రీయమైన పద్ధతిలో ఉన్నదని శాస్త్రీయమైన పద్ధతిలో ఏర్పాటు చేయబడలేదని ఆర్థిక శాస్త్రజ్ఞులు చెప్పారు. కాంగ్రెసు కరాచీ తీర్మానంలో ఆదాయాన్నిబట్టి పన్ను ఉండాలని, గ్రేడెడ్ టాక్సేషన్ పద్ధతి ఉండాలని చెప్పటం జరిగింది ఈనాడు ఉన్నటువంటి పన్నుల విధానంలో ఉన్న లోపాలను సరిదిద్ది, సరైన, శాస్త్రీయమైన పద్ధతులలో పన్నులను తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నారా అంటే లేదు. ఉన్న లోపాలోపాలను సరిదిద్దిటానికి ప్రయత్నం చేయటం లేదు మాకు ఏదో విధంగా ఆదాయం రావాలనే ఉద్దేశ్యంతో ఏదో విధంగా పన్ను వేయటం అన్నది ప్రధాన సూత్రంగా అనుసరించటం జరుగుతున్నది మొదట ప్రవేశపెట్టిన బిల్లు ప్రకారం 5 కోట్ల 39 లక్షల రూపాయల అదనపు ఆదాయం ప్రభుత్వానికి వస్తుందని చెప్పారు ఇరిగేటెడ్ డ్రయి లాండ్ దీంట్లో కలుపబడ లేదు దానివల్ల మరొక 80 లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని మొత్తం 6 కోట్ల 20 లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని ప్రభుత్వం ఇచ్చిన వివరాలను బట్టి స్పష్టం అవుతున్నది ఇది వరకు ఉన్న సెస్సులు ప్రకారం మూడు కోట్ల రూపాయలు వచ్చేది తర్వాత ప్రభుత్వం చాలా ముఖ్యమైన కన్‌సెషన్స్ ఇచ్చినట్లు చెబుతారు. మెట్ట శిస్తు నూటికి నూరు పాళ్లుగాక, నూటికి 75 పాళ్లు మాత్రమే పెంచుతున్నా మన్నారు ఇప్పుడు ప్రభుత్వం వేయదలచుకొన్న అదనపు భూమి శిస్తు రైతాంగం మోయగలిగిన స్థితిలో ఉన్నదా లేదా అన్నది ఆలోచించాలి. రైతుల స్థితి ఏమిటి ? ఈనాడు వారి ఆదాయం పెరిగిందా ? పంటలు పెరిగాయా ? అన్నది చర్చించి, ప్రభుత్వాన్ని ప్రశ్నించినప్పుడు దానికి సరైన సమాధానం ప్రభుత్వం చెప్పలేదని శ్రీ విశ్వనాథంగారు అన్నారు. ఎకరానికి సగటు పంట పెరిగిందా అంటే లేదు. పండిన పంటలలో అభివృద్ధి లేదనేది ప్రభుత్వం ఇచ్చిన లెక్కలవల్ల, ఆర్థిక మంత్రిగారు ఇచ్చిన నివేదికలవల్ల స్పష్టమవుతున్నది. పంటల రాలుబడిలో పెద్దగా మార్పులేదనేది చూస్తున్నాము రైతాంగం పండించే ధాన్యం ధరలు ఐదారురెట్లు పెరిగితే, వారికి అవసరమైన వస్తువుల ధరలు, వారి వ్యవసాయ ఖర్చులు పది పదిహేనురేట్లు పెరిగాయనేది మనకు తెలుసు నూటికి 80 మంది ఉన్న పేదరకం, మధ్య రకం రైతులపైన మోయలేని పన్నుల భారం మోపటం సరైంది కాదు. వారి శక్తిని బట్టి, ఆదాయాన్ని బట్టి కలిగిన ఓపికబట్టి పన్నువేసే విధానం అమలు జరపండి. గ్రేడెడ్ టాక్సేషన్ పద్ధతి అమలు జరపండి మేము అనేక రకాలైన సూచనలు, సవరణలు చేసినప్పటికీ, ఒకటి తర్వాత ఒకటి ప్రభుత్వం త్రోసివేసింది ప్రభుత్వ పక్షానికి మెజారిటీ ఉన్నదనే విషయం మాకు తెలుసు. ఒక సవరణ కాక పోతే మరొక సవరణ అయినా అంగీకరించటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందనే ఉద్దేశ్యంతో సెలక్ట్ కమిటీలో అనేక సవరణలు పెట్టాము. గ్రేడెడ్ టాక్సేషన్ ఉండాలని సూచించాము, ఐదెకరాల నుండి పదెకరాల వరకు నూరు పర్సెంట్‌గాక

నూటికి పదిహేనువంతులు మాత్రమే భూమి శిస్తు పెంచాలన్నాము. క్రింది రైతాంగంపైన కొద్ది పర్సంటేజ్ భూమి శిస్తు పెంచండి, హెచ్చు భూమిగలవారి పైన శక్తి ఉన్నవారిపైన క్రమంగా పర్సంటేజ్ ఇంక్రీజ్ చేయమని సూచించాము. మాగాణిప్రాంతంలో క్రింది రైతాంగంపైన, సామాన్య రైతాంగం పైన, తక్కువ మాగాణీ ఆదాయంతో అవస్థపడుతున్న వారిపైన పన్నుల భారం లేకుండా ఉన్న భారం తగ్గించటానికి ఆలోచించమని చెప్పాము గ్రేడెడ్ ప్రిన్సిపుల్, ఎగ్జంప్షన్స ప్రిన్సిపుల్ ప్రభుత్వం అంగీకరించక పోయినా, కనీసం పర్సంటేజ్ ఆఫ్ ఇంక్రీజ్‌తో అయినా యీ గ్రేడెడ్ ప్రిన్సిపుల్ అంగీకరించమని సూచించాము. మేము సూచించిన ఏ సూచనకూడ వారు ఆమోదించ లేదు. రెవిన్యూ ఆదాయం ఆరు కోట్లు, సెస్సుల ద్వారా మూడు కోట్ల రూపాయలు మొత్తం తొమ్మిది కోట్ల రూపాయలు మొదటి బిల్లు ప్రకారం వస్తుంది. "మా పార్టీ సభ్యుల సలహాలను బట్టి కొంత తగ్గిస్తున్నాము" అని చెప్పి కొన్నింటి పైన పర్సంటేజ్ ఆఫ్ ఇంక్రీజ్ కొద్దిగా తగ్గించారు మాక్సిమమ్ పన్నులో రెండు రూపాయిలు తగ్గించారు దానివల్ల మొదట ప్రభుత్వం రైతులపై మోపదలచుకొన్న భారంలో ప్రధాన భాగము తగ్గిందా అంటే లేదు రైతులను మభ్యపెట్టటానికి కాస్తో కూస్తో తగ్గించామని చెప్పి, వారిపైన యీ పన్నుల భారం మోపటం సరైంది కాదు. మొదటి బిల్లు ప్రకారం 9 కోట్ల రూపాయలు రైతులపైన పన్నుల భారం అదనంగా మోపటానికి ప్రయత్నం చేశారు. తర్వాత ఇచ్చిన కన్‌సెషన్స్ వల్ల రెండు కోట్లకు మించి తగ్గేది లేదు సెస్సుల ద్వారా 75 లక్షలు, డ్రయిఎసెస్‌మెంట్ మీద ఇచ్చిన కన్‌సెషన్స్ వల్ల 75 లక్షలు, ఇతరంగా 25 లక్షలు మొత్తం 2 కోట్లకు మించి తగ్గేది లేదు ప్రభుత్వ అంచనాల ప్రకారమే, సవరింపబడిన బిల్లు ప్రకారం ఏడున్నర కోట్ల రూపాయలు రైతాంగం పైన మోపబోతున్నారన్నది అందరం అంగీకరించవలసి ఉన్నది ఏదో కన్‌సెషన్స్ చేశామనే పేరుతో వాస్తవమైన విషయాలను గుర్తించకుండా ఉండకండి ప్రభుత్వం చేసిన సవరణవల్ల కొద్ది భారం మాత్రమే రైతులకు తగ్గుతుంది రైతుల పైన పడే ప్రధానమైన భారం, హెచ్చు భారం అట్లాగే ఉంటుంది. అదనపు పన్నుల భారం మోయలేని స్థితిలో యీనాడు రైతాంగం ఉంది. రాజకీయ వివక్షత లేకుండా, పార్టీ వివక్షత లేకుండా ఆంధ్ర ప్రదేశ్‌లోని మొత్తం రైతాంగం ఐక్య కంఠంతో గొంతెత్తి యీ అదనపు భూమి శిస్తు బిల్లు ఎడల తమ వ్యతిరేకతను చాటుతున్న విషయం మనం చూస్తున్నాము. 4(1) క్లాజు ప్రకారం అన్ని తరాలకు 20 నుండి 26 రూపాయలవరకు పన్ను విధించబోతున్నారు మేక్సిమమ్ రేట్‌లో రెండు రూపాయలు తగ్గించారు. 28 రూపాయలు ఉన్నది 26 రూపాయలు చేశారు. మినిమమ్ రేటు 20 రూపాయలు చేశారు. ఒకటి నుండి తొమ్మిది తరాలకు చెందిన భూములకు కనీసం 20 రూపాయల పన్ను ఉన్నది. ఇప్పుడు తొమ్మిదవతరం భూమికి 3 రూపాయలు పన్ను ఉన్నది ఈనాడు 6, 7, 8, 9 తరాలకు చెందిన భూములకు 20 రూపాయలు మినిమమ్ పన్ను పడుతుంది. ఆనాడు రిసెటిల్‌మెంటు జరిగినపుడు తొమ్మిదవతరం

భూమిలో 3 రూపాయలు శిస్తు నిర్ణయించుటానికి కారణం ఏమిటి? ఇవాళ ఆ భూమి ఆ తరం నుండి పైతరానికి వెళ్లటానికి ఆస్కారం ఉన్నదా? ఆ భూముల ఫలసాయంలో తేడా వచ్చిందా అంటే లేదు. నేను గుంటూరు జిల్లాలో ఉన్న విషయం మనవి చేస్తాను ఈనాడు 6, 7, 8, 9 తరాల క్రింద ఉన్న 65 వేల ఎకరాల భూములకు 20 రూపాయల మినిమమ్ రేటు - భూమి శిస్తు పడబోతున్నది. అంటే ఇప్పుడు ఉన్న శిస్తు కంటే, రెండురెట్లు, మూడురెట్లు, ఐదురెట్లుకూడ యీ అదనపు భూమి శిస్తు బిల్లు వల్ల యీ భూములపై పన్ను పెరిగే పరిస్థితి ఉన్నది.

రామచంద్రారెడ్డిగారు బిల్లు ప్రవేశపెడుతూ మేము 100 రెట్లు అన్నాము గాని, కొన్ని ప్రాంతాలలో 37 2/3 తగ్గిపోయింది, ఇంకా తగ్గుతుంది, ఇంత percentage లేదని చెపుతున్నారు Wet assessment క్రింద ఉన్న 2 లక్షల పైచిలుకు భూమిలో 65 వేల ఎకరాల భూమికి ఈనాడు 3 రెట్లు, $2\frac{1}{2}$ రెట్లు చొప్పున అదనంగా శిస్తు పడబోతున్నది. ఈ భూమియొక్క స్వభావం ఏమిటి? కాంగ్రెసువైపునుంచి మిత్రులు మాట్లాడుతూ చెప్పారు. చవిటి భూములు, tail end లో ఉన్న భూములు నీటి వనరులు లేక సాగులో లేవు. మురుగు వచ్చేటప్పటికి ముంపుతో భూములు మునిగిపోయేటటువంటి పరిస్థితి ఉన్నది. వ్యవసాయ ఖర్చులు మొదటి తరగతి రెండో తరగతి భూములకు అయ్యే ఖర్చుకంటె సగానికి సగం, అంటే రు. 150 లు ఖర్చు అయితే అదనంగా 70 రూపాయలు ఈ ప్రాంతంలో 6,7,8,9 తరాల భూములకు ఖర్చు అవుతుంది. వ్యవసాయపు ఖర్చులు పెరుగుతాయి. పంట రాలుబడికూడ 12 బస్తాలు, 11 బస్తాలకంటె ఎక్కువ average లేదు. వ్యవసాయపు ఖర్చులు హెచ్చు రాబడి తక్కువ ముంపుతో, నీటి వనరులులేని పరిస్థితులు ఉన్నాయి. అప్పాపురం ప్రాజెక్టు ఉన్నది 27 వేల ఎకరాలు సాగు అవుతున్నది. August 15, తరువాత గాని నీరు వదలరు ఇలాంటి భూములు అన్ని 20 రూపాయలు minimum అని 4 (1) క్రింద పెట్టారు. ఈ ప్రాంతాలలో పంటలులేక, అవస్థలుపడుతూ, పండి, పండక మురుగునీటి వనరులులేక చవిటి భూముల క్రింద ఉన్నటువంటి పరిస్థితులలో ఈ భూములను 1, 2 తరాలతో పోల్చి వాటి సమానం చేయడం సరికాదు అని మనవిచేస్తున్నాను. లంకభూముల విషయం తమకు తెలుసు 4 (1) 4 (2) కు maximum పెట్టినారు Dry కి మాత్రం maximum పెట్టలేదు Minimum పెట్టాలి, maximum పెట్టాలి అనేది ఒక principle అయితే dry కి maximum పెట్టలేదు. ఎందుకు అని అడుగుతున్నాను Dry కి ఈనాడు $10\frac{1}{2}$ రూపాయలు ఉన్నది. లంకభూములు ఆంధ్ర దేశంలో తక్కువేమిలేవు 70 వేల ఎకరాల వరకు ఉన్నాయి. 10, $10\frac{1}{2}$, 12 రూపాయలవరకు పన్నులు ఉన్నాయి ఈనాడు 4 (1) క్రింద ఉన్నటువంటి భూములకు ఎట్లా అయితే minimum 20 రూపాయలు వస్తున్నదో అట్లాగే యిక్కడకూడ సెస్సులు కాకుండా 21,000 రూపాయి వస్తున్న పరిస్థితులు ఉన్నాయి. Dry land కు యింత శిస్తును ఈనాడు వేయడం

శాస్త్రీయమైనదా, సరైన పద్ధతా, న్యాయమైనదా అనే విషయం తమరు ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ సత్యనారాయణమూర్తి (పాలకొల్లు) —అధ్యక్షా, ఈ report ను బలపరుస్తూ రెండు మాటలు మనవి చేయదలచుకున్నాను Taxation లేకుండా మన కార్యక్రమములు సాగవు అందువల్ల tax వేయడం సబబే గాని తప్పులేదు. అనేక రకాలుగా అన్ని రాష్ట్రాలలో taxes వేస్తున్నారు. ఆవిధంగానే మన రాష్ట్రంలోకూడ వేశాము అభివృద్ధి కార్యక్రమాలు కావాలంటే డబ్బు లేకుండా కావు ఇక్కడి మన ప్రత్యర్థులు ఖర్చుపెట్టేటప్పుడు హెచ్చుగా ఖర్చుపెట్టాలని చెవుతూ ఉంటారు ఆదాయం వచ్చేటప్పుడు మాత్రం ఆక్షేపిస్తూ ఉంటారు మాట్లాడితే పెద్దవాళ్ళమీద వేయాలి చిన్నవాళ్ళమీద తగ్గించాలి అంటారు పెద్దవాళ్ళు అనేవారు ఎక్కడ ఉన్నారో అర్థం కావడంలేదు. Land Ceiling Act ఎప్పుడు pass చేశామో అప్పుడు అంతా చిన్నవాళ్ళు అయిపోయినారు వందలకొద్ది ఎకరాలు ఉన్నాయి అనుకుంటే చాల పొరపాటు. ఎప్పుడైతే limit చేశామో అప్పుడు joint family అనే system పోయింది అన్నదమ్ములు భూములు పంచుకోవడం, మిగతా భూములు అమ్ముకోవడం జరిగింది. ఈ విధంగా అవడంచేత చాల భాగం ఆ హెచ్చు స్థాయి అంతా తగ్గిపోయింది. అయితే tax వేయడంలో అందరికి వేస్తున్నాము Indirect tax వేస్తున్నాము. Merchant class కు sales tax వేసేటప్పుడు రైతులకు కూడ అవసరాన్నిబట్టి tax వేసే పరిస్థితులు ఏర్పడ్డాయి కనుక వేస్తున్నాము Tax పెంచకూడదు, బిల్లే withdraw చేయాలనే భావం సరైనది కాదని మనవి చేస్తున్నాను అయితే దీనికి సంబంధించి కొన్ని విషయాలు ఆలోచించవలసినవి ఉన్నాయి General గా opinion ఏమిటంటే ఎకరానికి 20 బస్తాలు పడుతుంది, 25 రూపాయలు ధర ఉన్నది అనే ఆ అభిప్రాయం పొరపాటు. మా గోదావరి డెల్టాలో మంచి భూములు, చచ్చు భూములు కాకుండా, average న 14 బస్తాలకంటె ఎక్కువ పండవు ధర 25 రూపాయల లెక్కన చూడడం చాల అన్యాయం. నవంబరు, డిసెంబరు, జనవరి మాసములు వచ్చేసరికి 20 రూపాయలకంటె ఎక్కువ ధర లేదు చిన్న రైతులంతా పంట వచ్చినవెంటనే అమ్ముకుంటారు Hoard చేసుకోడానికి అవకాశంలేదు పెద్దపెద్ద భూస్వాములు, ధనం నిలవ ఉన్నవారు, వర్తకులు ఖరీదుచేసుకొని నిలువచేయడం చేత ధరలు పెరిగి 25, 28 రూపాయయుకూడ అవుతూ వచ్చినది. ఆ ధర మాత్రం రైతుకు వెళ్ళడంలేదు 20, 21 కంటె ఎక్కువ రైతుకు గిట్టుబాటు కావడంలేదు. Average న 20 రూపాయలు చూసుకుంటే 14 బస్తాల చొప్పున ఎకరానికి, 200 రూపాయలు ఖర్చులుపోను రైతుకు 80 రూపాయలకంటె ఎక్కువ మిగలడంలేదు అందులోనే పన్నులు చెల్లించుకోవాలి గృహకృత్యాలకు ఖర్చు చేసుకోవాలి పశువులకు అందులోనే పెట్టాలి. మందులు వగైరా అన్నీ అందులోనే జరగాలి. Capital expenditure పోను 80 రూపాయలు మిగులుతోంది. Statistical report ప్రకారం 28 రూపాయలే వచ్చింది,

భారం అన్నమాట నిజమే Commercial crops tax తీసివేశాము అది సబబు కాదేమోననుకుంటాను. ఆదాయాన్నిబట్టి income tax graded system మీద వేస్తున్నారు. అటువంటప్పుడు commercial crops మీద tax వేయడంలో తప్పేమి కనబడడంలేదు. Commercial crops మీద tax వేసినట్లయితే కోటి 70 లక్షల రూపాయలు మనకు వస్తున్నది 5 కోట్ల రూపాయలలో కోటి 70 లక్షలుపోతే 3 కోట్ల 30 లక్షలు మాత్రమే లోటు బర్తీ చేసుకోవలసి వస్తున్నది అప్పుడు taxes పెంచినప్పటికీ యింత పెంచనక్కరలేకుండా ప్రజలకు నొప్పి కలుగకుండా పోవడానికి అవకాశం ఉండేది 26 రూపాయలు maximum పెట్టారు. రూపాయికి 6 అణాలు సెస్సులు కలుపుకుంటె 53 రూపాయల 10 అణాలు అవుతుంది. Second crop ఉన్నట్లయితే అదికాక యింకా 41 రూపాయలు 4 అణాలు పడుతున్నది. అందుచేత maximum 26 రూపాయలు కాకుండా 20 రూపాయలు అయినట్లయితే సెస్సులు కలుపుకొని 41 రూపాయి పై చిల్లర అయింది. రైతుమీద ఎంత భారం పడుతుందనే విషయం మనం ఆలోచనలోకి తీసుకోవడం సబబు అనుకుంటాను. 26 రూపాయల నుండి 20 రూపాయలకు maximum తగ్గించి, minimum 20 రూపాయలు తీసివేయాలి. మా district లో classification ఉన్నది 11 వ తరం భూములు ఉన్నాయి. ఇదివరకు అక్కడఉన్న tax 3½ రూపాయి మాత్రమే అది minimum 20 రూపాయలు చేసేటప్పటికి చాల పెరిగిపోతుంది. అందుచేత 4, 5 తరములవరకు ఒక class గా పెట్టి మిగతావి అన్నీ యిదివరకు ఉండేటటువంటి తరములప్రకారం, 50%, 75% tax వేసినట్లయితే రైతుకు అంత బాధ లేకుండా ఉంటుందనే విషయం ఆలోచించడం సబబేమోననుకుంటున్నాను. దానిని గురించి మన గవర్నమెంటువారు ఆలోచిస్తారని అనుకుంటున్నాను

తరముల నిర్ణయించి చాల కాలం అయిపోయింది. భూములు చాల బాగుపడ్డాయి ఆదాయం ఎక్కువ వస్తున్నదనే అభిప్రాయంకూడ ఉన్నది. అయితే మా డెల్టా ప్రాంతములోని భూమి అంతా సారవంతమైనదని, ప్రతి ఎకరం బాగా పండుతుందని, రైతులు భాగ్యవంతులై పోతున్నారని అనుకుంటే మాత్రం అది పొరబాటైన అభిప్రాయం అవుతుందని మనవి చేస్తున్నాను. పంట బాగా పండే భూములున్నాయి. పంట బాగా తక్కువ పండే భూములున్నాయి అందువలన యీ విషయాలన్నీ జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం గైకొనవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను డెల్టా ప్రాంతంలోని విషయాలే తప్ప మాకు మెరక ప్రాంతంలోని విషయాలు తెలియవు. మిత్రులొకరు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా భూములకు ఒండ్రు వచ్చి ఎకరం ఒకటికి 150 రూపాయల ఆదాయం పెరుగుతువున్నదని అన్నారు. ఆవిధంగానే గనుక ప్రతి సంవత్సరం పెరుగుతూవుంటే మేము ఎంత టాక్సు వేసినా భరించడానికి సిద్ధంగా వుంటామని మనవి చేస్తున్నాను. రైతులంతా వారితో కష్టపడి పని చేస్తూ వుండడంచేత, ఏదో తిండికి లోటులేకుండా యింతవరకు నడుస్తున్నది. భూములపై లాభం వస్తుందని అనుకోవడం మాత్రం సరికాదని

మనవి చేస్తున్నాను ఈ విషయాలన్నీ జాగ్రత్తగా ఆలోచించి తరాల వారిగా యీ taxation నిర్ణయించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తమవద్ద సెలవు తీసుకుంటున్నాను.

(*Sri K Punnaiah in the Chair*)

శ్రీ జె మల్లారెడ్డి(సుల్తానాబాద్) —అధ్యక్షా, గౌరవనీయులు, రెవిన్యూ మంత్రిగారు మొదట యీ బిల్లును ప్రవేశ పెట్టినప్పుడు నేనుకొన్ని సూచనలు చేశాను. ఈ బిల్లు ప్రవేశపెట్టేటప్పుడు వారు కొన్ని కారణాలను తెలియ జేశారు. అందులో భూముల యొక్క శక్తి పెరిగింది, రైతు ఎక్కువ పంట పండిస్తున్నాడు అన్నారు. అది మాత్రం సరియైన అభిప్రాయం కాదని నేను మనవి జేస్తున్నాను. భూముల యొక్క పరిస్థితి పూర్వంకంటే యిప్పుడు చెడిపోయిందని మనవి జేస్తున్నాను ఆ తరువాత, ధరలు పెరిగాయి అన్నారు భూములను కొనవలయునని రైతులు కొంటున్నారు గాని, దానికి మరొక కారణంలేదు. పోటీపడి కొనుక్కుంటున్నారు. అందువల్ల ధరలు పెరిగాయి. అంత మాత్రంచేత యీ నాడు భూమిలేని రైతులేడని అనుకొనటానికి వీల్లేదని మనవి జేస్తున్నాను రైతులు పోటీపడి భూములు కొంటున్నారు. కాబట్టి భూములు సారవంతమై పోయినవి, రైతులు ఎక్కువ లాభాలు తీస్తున్నారు. అందువలన శిస్తులు పెంచుతాం అనడం మాత్రం న్యాయం కాదని మనవి జేస్తున్నాను తెలంగాణా ప్రాంతంలో కంచెలకుకూడా పనికిరాని భూము లున్నాయి. ఇటువంటి భూములపై పన్ను వేయడం అన్యాయమైన విషయం. మంత్రిగారు అన్ని విషయాలు తెలిసినవారు. అనుభవజ్ఞులు ఆయన కూడా భూములు కలిగినవ్యక్తి. ఆయా భూముల యొక్క వనరులను బట్టి యీ కాటగిరీస్ ఏర్పాటు చేయాలని నేను యింతకుముందు సూచించి వున్నాను కాని మంత్రిగారు సెలెక్టు కమిటీలో ఏమి యోచించారో తెలియదు. 20 ఎకరాలకు ప్రవహించే కుంటల గూర్చి, 300, 400 ఎకరాలకు ప్రవహించే వాటి గూర్చి ఒకే విధంగా ఆలోచించడం న్యాయం కాదని మనవి జేస్తున్నాను. ఈ క్యాటగిరీస్ చాలా జాగ్రత్తగా ఆలోచించి చేయాలని కోరుతున్నాను. ఇటువంటి ముఖ్యమైన బిల్లులు తీసుకువచ్చేటప్పుడు మనది వ్యవసాయ ప్రాంతం గనుక రైతుల పరిస్థితిని ఎంతో జాగ్రత్తగా పరిశీలించి తీసుకురావలసి వుంటుంది. టెయిల్ ఎండ్ లాండ్స్‌కు పన్ను వేయడం సమంజసంకాదు నేను కొన్ని కాటగిరీస్ సూచిస్తాను. ఆవిధంగా చేస్తే కొంత వరకు సబబుగా వుంటుంది. ప్రజలలో తిరిగి మేము కొంతవరకు చెప్పడానికి వీలువుంటుంది ఏ నీటి పారుదల అయితే 20 ఎకరాలకు పైగా వుంటుందో అక్కడి పైరుకు 8-12 రూపాయిలు తీసుకుంటే బాగుంటుంది. 20 ఎకరాల లోపల అయితే అక్కడ 6-8 రూపాయలకు పెడితే సరిపోతుంది. దీని క్రింద రెండవ పైరుకూడా సాగు అయితే అప్పుడు 12 రూపాయిల వరకు వేయవచ్చునని అనుకుంటున్నాను. ఇంకొక కేటగిరిని పెంచాలని మనవిచేస్తున్నాను. 75 నుంచి 100 ఎకరాలవరకు అని ఒక కేటగిరీ వుండాలి. లిబరల్‌గా, న్యాయంగా వుండాలంటే 20 ఎకరాల

నుంచి వంద ఎకరాలవరకు అని వుండాలి అట్లా వుండదలచుకోకపోతే అనుభవంతో ఆలోచిస్తే 20-80 ఎకరాలవరకైనా ఒక కేటగిరి వుండాలని వారికే తెలుస్తుంది మొదటిపైరు 12 రు లు అయితే రెండుపైర్లు వున్నదానికి 18 రూపాయిల వరకు తీసుకోడం సబబుగా వుంటుంది షెడ్యూలు క్రింద చేర్చిన గ్రామాలలో ఒకపంట పండేవాటికి 15 రూపాయలు, రెండవపైరుకూడ వుండేవాటికి 22½ రూపాయలు అంటున్నారు ఇది కొంతవరకు సబబుగానే వున్నది. 18 రూపాయలు మినిమంగా వుంచి 24 రూపాయలకంటె ఎక్కువగా వుండకుండా చూడాలి రెండవపంట వున్నవాటికి కూడ 36 రూపాయలకంటె ఎక్కువగాకుండా వుండేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను. కొంతవరకు ఆలోచించి సబబైన విధంగా సవరించకపోతే యిది గుడ్డివారు చేసిన బిల్లు అనబడుతుంది కాని 300 మంది శాసనసభ్యులు బాగా ఆలోచించి చేసిన బిల్లు అనిపించుకోదని మనవి చేస్తున్నాను ప్రతిపక్షంవారు చెప్పిన మాటలను తిరస్కరించడం భావ్యంకాదు. కాంగ్రెసు సభ్యులందరికీ కూడ యీ బిల్లువల్ల రైతులకు కష్టాలున్నాయని తెలుసు. ఇది న్యాయమైనదని ఏ కాంగ్రెసు సభ్యుడుగాని, ప్రతిపక్ష సభ్యుడుకాని నన్ను కన్విన్స్ చేసినట్లయితే సంతోషిస్తాను. 21 ఎకరం నుంచి 500 ఎకరాలవరకు నీటిసప్లయిచేసే స్టోర్స్ వుంటే, వుందని నన్నుగాని, మరికొంతమందినిగాని కన్విన్స్ చేసినట్లయితే - యీ ప్రాతిపదిక మీద మనం ఒక సవాలు చేసుకొని బిల్లు తయారుచేసుకోవచ్చు. ప్రతి శాసనసభ్యుడు బాధ్యతతో ఆలోచన చేసినప్పుడు యింకా, ఒకటి, రెండు కేటగిరీలు చేర్చడం మంచిదని తెలుస్తుంది. లేకపోతే మనం నగుబాట్లు పడవలసి వస్తుంది. రైతులలో తిరుగజాలమని మనవిచేస్తూ నేను సెలవుతీసుకుంటున్నాను.

*శ్రీ పి వి చౌదరి (ధర్మవరం) — అధ్యక్షమహాశయా, రెవిన్యూ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బిల్లును సమర్థిస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను దేశం ప్రణాళికా బద్ధంగా అభివృద్ధికావాలనే ఉద్దేశంతో భూమిశిస్తును పెంచడానికి ప్రభుత్వం ఉద్దేశించినట్లు మంత్రిగారు తమ మొదటి ప్రసంగంలోనే చెప్పారు సెలక్టు కమిటీలోకూడ ప్రతి క్లాజు పరిశీలించేటప్పుడు రైతాంగం ప్రభుత్వానికి వెన్నెముక అనే విషయం మనసులో వుంచుకొని వ్యవహరించాము అన్నారు. చాల సంతోషం, ప్రణాళికల అమలుద్వారా దేశాభివృద్ధికొరకు ప్రయత్నం చేయడంలో ఆ కార్యక్రమాలకు డబ్బు అవసరం అనే విషయం అందరికీ తెలిసినదే తృతీయ ప్రణాళికా కాలంలో మన రాష్ట్రంనుంచి 50 కోట్ల రూపాయలు సేకరించుకోవాలని, అందుకోసం యీ నాలుగు సంవత్సరాలలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో యీ భూమిశిస్తును పెంచారు. పెంచవలసిందే ఏ యే పద్ధతులలో, ఎవరిదగ్గరనుంచి సేకరించాలనేది ఆలోచనచేసి కొన్ని కేటగిరీలు నిర్ణయించారు డ్రైలాండు విషయంలో 8 అణాలకు తక్కువగాకుండా, 75 పర్సెంటు పెంచుతామని సెలవిచ్చారు రాష్ట్రంలో 8 అణాలు లోపు రెండణాల రేటువున్న మొత్తం 48 లక్షల ఎకరాలలో 18 లక్షల ఎకరాలు ఒక్క అనంతపురం జిల్లాలోనే వున్నట్లు మంత్రిగారే ఒక స్టేటుమెంటులో

చెప్పారు. అయితే అసలు రెండణాల రేటు ఎందుకు పెట్టారు ? అక్కడ 30 అంగుళాల కంటె మించిన వర్షం ఎప్పుడూ కురవలేదు వర్షమును, అక్కడవున్న రాళ్ల గుట్టలను దృష్టిలో పెట్టుకొని రెండణాలు నిర్ణయించారు 75 పర్సెంటు పెంచడము బాగానేవుంది కాని, మినిమం అర్ధరూపాయి అంటే యిది చాలా రెట్లు పెరుగుదల అవుతుంది. ప్రణాళికాబద్ధంగా దేశాన్నభివృద్ధిచేయడంలో కొంత బాధతోనైనా పన్నులు భరించవలసిందేకాని మనతరంవారు హాయిగా జీవించక పోయినా మన సంతతి అయినా బాగా వుంటుందనే ఉద్దేశంతో యీ బాధను మరచిపోవడానికి అవకాశం వుంటుంది ఈ సందర్భంలోనే సర్చార్జి కమర్షియల్ టాక్సుకూడ తీసేశామన్నారు దీనిని పురస్కరించుకున్నప్పుడు డ్రైలాండ్సుపైన పెంచినా పెద్ద కష్టంగా వున్నట్లు కనుపించదు క్లాజు 4 (1) లో ఒక షెడ్యూలు యిచ్చారు. అందులో 8 మాసాలు నీరిచ్చే 79 ఆధారాలున్నాయని ఒక లిస్టు యిచ్చారు. అందులో అనంతపురం జిల్లాలోని అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు, పెన్నారు, కుముద్వతీ, చెన్నరామస్వామి గుడి ప్రాజెక్టు, భైరవానితిప్ప మున్నగునవి వున్నాయి ఒక్క భైరవానితిప్ప ప్రాజెక్టు తప్ప మిగతా వాటికి ఎక్కువ నీరురాదు 1365 వ ఫసలీలో అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు కట్టారు. ఒకకోటి ముప్పదిలక్షల రూపాయలు ఖర్చు అయింది. దురదృష్టవశాత్తు వర్షాభావం చేత నైతేనేమి మైసూరు ప్రాంతమునుండి వచ్చు నీటి వరువుకు అడ్డుకట్టు తగ్గించడము జరిగింది మొదటిసారి 63 అడుగుల నీరు వచ్చింది కాని ఆ తరువాత వేయి ఎకరాలకు సరిపోయే నీరుమాత్రము వస్తే అది ప్రభుత్వ ఫారములకే సరిపోవడం కాకుండా అక్కడవున్న ఒక చిన్న చెరువుకు కూడ వస్తోంది. డైరెక్టు ఆయకట్టు 8 వేల ఎకరాలని ఏర్పాటుచేశారు ఆ 8 వేల ఎకరాల భూమికి రెండణాల రేటు వున్నది వాటిని సాగుకు లాయకీ చేసుకోవాలంటే ఎంతడబ్బు ఖర్చు చేసుకోవాలో ప్రభుత్వమే ఆలోచించాలి సర్గియ కళా వెంకటరావుగారు ఒకసారి ఆ ప్రాంతాలను పర్యటిస్తూ మీకు యింత సంపద వుందికదా, ఎందుకు యింకా ఆలోచిస్తూన్నారు, అని ఛలోక్తిగా అన్నారు. మనదేశానికి కాకుండా, ప్రపంచానికంతకూ కావలసినరాతిని సప్లయి చేయడానికి అక్కడ రాళ్ల గుట్టలున్నాయి. వాటిని చూచి అక్కడరాతి సంపద ఉంది కదా అని వారు అన్నారు ఇటువంటి రాతిమయమైన ప్రదేశాలను సాగుకు లాయకీగా చేసుకొని వ్యవసాయం చేస్తే ఎంతపంట వస్తుందో ప్రభుత్వమే ఆలోచించాలి అక్కడ పెట్టిన ప్రభుత్వ ఫారంలో యీల్డ్ ఎంత వచ్చిందంటే, 3-4 బస్తాలు మంచి విత్తనాలు, రసాయనిక ఎరువులువాడి, ఆధునికపద్ధతిలో వ్యవసాయం సాగించినా కూడ కొత్త భూమి కావడం వల్ల ఎక్కువ పంట పండలేదు. అక్కడ పంట అంతే అంటున్నారు పెరూరు ప్రాజెక్టు కూడ మొదటిస్థాయిలో పెట్టితే 20-26 రూపాయల శిస్తు చెల్లించవలసివస్తుంది దానిమీద కొంత సెస్సు కూడ వేసుకోవలసి వుంటుంది నేను ప్రభుత్వానికి ఒక విషయం మనవి చేస్తున్నాను. ఇలాంటి విషయాలన్నీ మళ్లా పరిశీలించి బాధనివృత్తి చేసుకోడానికి ఆ లిస్టులోంచి కొన్నిటిని తొలగించాలని మనవి చేస్తున్నాను. 3,4 వ

క్లాజులలో 20 ఎకరాల ఆయకట్టు కలిగిన చెరువుల క్రిందవున్న భూములకు 6-12 రూపాయలు నిర్ణయించారు. మా ప్రాంతంలో 20 ఎకరాల భూమి ఆయకట్టుగా కలిగిన చెరువులు వుండే అవకాశం లేదు. ఇకముందు వచ్చే ప్రాజెక్టుల విషయం తెలియదు. భూమిశిస్తు పెంచి ఆదాయాన్ని ఎక్కువ చేసుకోడానికి నేనేమీ అడ్డు చెప్పడం లేదు కాని జాగ్రత్తగా పరిశీలించి ఇపుడున్న కేటగిరీలే గాకుండా అదనంగా కొన్ని కేటగిరీలు నిర్ణయించాలని మనవి చేస్తున్నాను. అల్లా చేసి, కావలసిన ఆదాయం తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ surchage వల్ల groundnut ఎక్కువగా పండే రాయలసీమలోను పొగాకు, మిరపకాయ పండే గుంటూరు జిల్లాలోను ఎక్కువవేసే అవకాశం ఉంది Surcharge తీసివేయడం వల్ల వారికి ఉపయోగంగా ఉంటుంది అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. రివెన్యూ శాఖామాత్యులు కూడా రైతుబిడ్డలే అనంత పురం జిల్లాలోని షెడ్యూలులోని 40,41,42,44 items మొదటి తరగతి నుంచి మార్చి రెండవ తరగతిలోనికి చేర్చాలని కోరుతూ విరమిస్తున్నాను

శ్రీ ఎ వెంకటేశ్వరరావు (నరసంపేట):—అధ్యక్షా, సెలక్టు కమిటీ రిపోర్టు మీద చర్చ జరుగుతోంది. ఇంతకు పూర్వం కూడా ఈ బిల్లు పై చర్చించుకున్నాము. అసలు పంటల ధరల విషయంలోను రైతులు కావలసిన వ్యవసాయ పనిముట్లలోను ఏ విధంగా బాధ పడుతున్నారో చెప్పడం జరిగింది. ఈ నాడు సెలక్టు కమిటీ నుంచి వచ్చిన తరువాత కూడా ఏవో కొద్ది మార్పులు తప్ప ప్రధానమైన మార్పులు జరుగనట్లు మనకు బోధ పడుతుంది. Dr assessment ను 25% తగ్గించడం వల్ల రైతాంగానికి మేలు జరుగుతుందని చెబుతున్నారు, కాని లెక్కలలో పరిశీలించిచూస్తే దానివల్ల ఎక్కువ మేలు జరుగదనే చెప్పడానికి వీలున్నది Minimum అనేది పెట్టకుండా dry assessment 75% పెంచామని, అంటే అప్పుడు నిజంగా రైతాంగానికి ఫరవాలేదనే పరిస్థితి అనుకోవచ్చు. ఏ విధంగా wet assessment కు maximum ఏర్పాటు చేసారో, అదే ప్రకారంగా dry assessment కు కూడా maximum ఇంత అని ఏర్పాటు చేస్తే రైతాంగం మీద కొంత భారం తగ్గినట్లు అనుకోవచ్చు ఆలా అయితే సెలక్టు కమిటీలో కొంత మంచి మార్పు జరిగిందని అనుకోవచ్చును. Dry assessment కు minimum ఉండడంవల్ల, maximum లేకపోవడంవల్ల సెలక్టు కమిటీలో పెద్ద మార్పు వచ్చిందనుకోవడానికి అవకాశం లేదు, ఇకపోతే wet assessment విషయంలో క్లాజు 4 నకు షెడ్యూలు రూపంలో జోడించారు ఆ షెడ్యూలులో దాదాపు 79 వనరులను చేర్చారు. చేర్చే సందర్భంలో కేవలం అక్కడఉన్న కారణాలను దృష్టిలో చేర్చారు నీటి పారుదల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని చేర్చారా, దానిమీద ఏదో రకంగా capital expenditure జరిగింది కాబట్టి చేసారా, అవన్నీ చూస్తే ఇక్కడ 12 వేలు ఎకరాలు సాగు అవుతుంది; ఈ tank క్రింద 30 వేలు ఎకరాలు సాగవుతుంది, పూర్వం నుంచి ఉంటున్నాయి అని వాటిని షెడ్యూలులో చేర్చడానికి ప్రయత్నం చేయడం జరిగింది కాని వాస్తవిక పరిస్థితిలో ఎక్కడ నీటి పారుదల సౌకర్యాలున్నాయో, ఏ ఏ sources

ఏ ఏ రకంగా ఉంటున్నాయో దృష్టిలో పెట్టుకుని చేసినట్లు కనబడదు. వరంగల్లు జిల్లాలో దాదాపు అయిదు పెద్ద చెరువులను ఇందులో చేర్చారు నరసన్నపేట తాలూకాలో పాకాల చెరువు, ములుగు తాలూకాలో రామప్ప, లక్నవరం చెరువులు, జనగామ తాలూకాలో హరిజనపల్లి, గురజాలాపురం అని అయిదు చేర్చారు. పాకాల చెరువునే తీసుకుంటే 8 సంవత్సరాల క్రిందట అంతా తాబీ assessment క్రింద ఉండేది. వానకాలం ఆ భూమి సాగు అయేదికాదు. 1958 లో డెవలప్‌మెంటు స్కీమ్సు తెచ్చి వానాకాలంలో చేయాలని కొద్ది కొద్దిగా ఏర్పాటు చేసారు పాకాలనే తీసుకుంటే రిజిష్టర్డ్ ఆయకట్టు 8 వేల ఎకరాలుంటే 12 వేల ఎకరాలు సాగుఅవుతోంది. వాస్తవానికి ఈ రోజున గ్యారంటీగా ఏకాలంలోను నీళ్లు వచ్చి సక్రమంగా పంటలు పండే పరిస్థితులు లేవు. ప్రతి సంవత్సరం నీళ్ల గురించి తగాదాలతో నీళ్లురాక పంటలు చెడిపోయి దరఖాస్తులు ఇచ్చి అన్ని విధాల నష్ట పోతున్న సంగతి అందరికి తెలిసినదే. మంత్రిగారికి స్వయంగా తెలిసినదే, మరమ్మతులు లేవని కాలువలు గండ్లు పడ్డాయని నీళ్లు అందవని, మూడు నాలుగు సంవత్సరాలు వరుసగా అట్లాగే ఉంటున్నాయని వారికి తెలుసు. ఆందోళన జరుగుతున్న సంగతి కూడా వారికి తెలుసు మీతో పాటే మరమ్మతులు చేయించాలని మహజరులు, మెమొరాండములు ఇచ్చారు. ఈ పరిస్థితులన్నీ దృష్టిలో పెట్టుకుంటే పాకాల చెరువును షెడ్యూలులో చేర్చడం సమంజస మనిపించుకోదు. లక్షలు, కోట్లు ఖర్చు చేసి ఆనకట్టలు కట్టి assured water supply ఉన్నచోట ఏరకంగా నీళ్లు వదులుతున్నారు, సీజన్‌లో మొదట భాగంలోనే వార్లు నాట్లు వేసుకుంటారు వారు వారు ఒకే రకంగా కట్టాలనడం న్యాయం కాదు. ఈ చెరువు క్రింద రు 10లు కంటే ఎక్కువ శిస్తు లేదు రు. 7లున్న చోట రు. 20లు కట్టాలంటే 100%ను మించుతుంది. ఆ పరిస్థితిలో పాకాల చెరువును షెడ్యూలులోనుంచి తీసి వేయడం న్యాయం. రామప్ప, లక్నవరం చెరువుల క్రింద కూడా తాబీ area లో ఇవే రకమైన troubles. నీళ్లు సవ్యంగా రాక, కాలువలు సరిగా లేక, కాకతీయులనాటి చెరువులకు ఒకనాడు మరమ్మతులు లేక పంటలు సరిగా లేకుండా ఉంటున్నాయి వీటినికూడా దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను జనగామ తాలూకాలో ఒక tank క్రింద 150 ఎకరాలున్నాయి. వాటిని ఈ షెడ్యూలులో కలుపకుండా వుంటే బాగుండేది ఈ రోజునే తెలుసుకున్నాను- assured water supply లేదు. రైతులు బాధపడుతున్నారని చెప్పారు. వరంగల్లు జిల్లాలోని అయిదు tanks ను షెడ్యూలులోనుంచి మినహాయించితే మంచిది ఆ విధమైన అధికారం క్లాజులలో పెట్టుకున్నారు కాబట్టి కావలసిన amendment పెట్టవచ్చును. తరువాత assured water source మార్చి, చేయవలసిన మరమ్మతులు చేయించి, గండ్లు పూడ్పించి water కు గ్యారంటీ ఇస్తే, అపుడే షెడ్యూలులో చేర్చడానికి amendment తీసుకు రావచ్చును. ఈ పరిస్థితులలో షెడ్యూలులో add చేయడం బాగా ఉండదని మనవిచేస్తున్నాను. పాకాల చెరువుక్రిందనే వానాకాలం ఇవ్వడం జరగదు. 8వేల ఎకరాల తాబీలో నీళ్ళు

వుంచేనే ఇస్తారు. లేకపోతే ఏదీ ఇవ్వరు. ముస్తాస్ తాబీ ఏర్పాటై ఉంది. 3, 4 నెలల పంటకు wet assessment 6 నెలల పంటకు వేసే assessment ఒకటిగా ఉండడం-ఈ తారతమ్యం గమనించాలని మనవిచేస్తున్నాను. ఈ పరిస్థితులన్నీ గమనించి ఆ చెరువులను మినహాయించాలని మనవిచేస్తున్నాను.

*శ్రీ సిహెచ్ యస్ ఆర్ వి పి మూర్తిరాజు (పెంటపాడు) — అధ్యక్షా, ఈరోజు ప్రవేశపెట్టిన సెలెక్టు కమిటీ రిపోర్టు చూచిన తరువాత తప్పక బలపరచవలసి వస్తోంది ఎందుచేతనంటే ఒక ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఒక రాజ్యం చేసేటప్పుడు మెజారిటీ అభిప్రాయాన్ని తప్పకుండా గౌరవించాలి. ఇప్పుడు ఈ సెలెక్టు కమిటీ యిచ్చిన రిపోర్టు చూచిన తరువాత మా ప్రాంతాలలో సర్కారు జిల్లాల్లో యీ అసెంబ్లీనుంచి ఇలాగ పాస్ చేసిన తరువాత మేము వెళ్లితే మాకు గౌరవం ఉంటుందో లేదో అర్థం కావడంలేదు అక్కడ ఉన్న రైతులంతా యిక్కడికి వచ్చారు ఈమధ్య ఎక్కువకాలం అసెంబ్లీకి రావడానికి వీలులేనప్పుడు ప్రజలలో చూస్తూంటే ఈ అసెంబ్లీ మానుకుంటే మంచిదా లేకుంటే ఇంటిదగ్గర కూర్చుంటే మంచిదా, ఏమి చేయాలనే ఆలోచన తట్టడంలేదు పరిస్థితులు ఎలా ఉన్నాయి అంటే తండ్రులు తాతల దగ్గరనుంచి ఏర్పడిన తరాలు మారిపోయాయి ఇది ఒక క్రొత్తరకం వచ్చింది. భూముల తరాలు మారిపోయాయంటే మనుష్యుల తరాలుకూడా మారిపోయాయి. ఈ తరాలవంక చూస్తే మాతరం చివరదాకా వెళ్లుతుందో లేదో తెలియడం లేదు. తరువాత చూస్తే మేము పన్నులు minimum ఉండకూడదని అందరం అంటే అదైనా తగ్గిస్తారేమోనని ఆశ. అధమపక్షం అదయినా తగ్గించకపోతే ఆఖరు మినిమమే మాపని. ఇదేకాదు, Maximum 26 పెట్టారు 26 పెట్టిన తరువాత వేస్తే అది 52 దాకా పెద్దదయి పెరుగుతుంది ఈ మాదిరిగా వచ్చిన ఆదాయం 23 అని లెక్కలు ఉండగా 52 యివ్వమంటే ఏమంటారో అర్థం కావడంలేదు. మనకందరకు తెలిసినదే-ప్లానింగు వచ్చేసింది కాబట్టి భరించమంటారు. ప్రజలు మీప్లాను వద్దు, మీరూవద్దు అని అంటారేమో అనే భయంకూడా ఉంది. ఈ ఏర్పాటులన్నీకూడా మా ప్రభుత్వమే అయినప్పటికీ మేము కోరేది మేము ప్రత్యేకంగా కోరితే మేము ఒక గ్రూపువారం, వారు ఒక గ్రూపువారు అనుకుంటారేమో, శాసనసభలో ఉన్న విషయం చెప్పుకొనిపోతే ప్రజలైనా క్షమిస్తారేమోనని చెప్పవలసి వస్తోంది ఏమంటే ప్రొద్దున్నుంచి యిప్పటివరకు మాటలాడకుండా కూర్చున్నాం ప్రయత్నం చేశాము. Whip గారు దయతలిస్తేగాని మాకు కాలం ఉండరాదు. అధ్యక్షులవారు మా హక్కులు చూస్తారనే ఆశకూడాఉన్నది. ఈ పరిస్థితిలో గ్రూపులేదని అనుకోవడం తప్పే ఉన్నాయనుకోండి, ఉంటే ఉంటాయి కాంగ్రెసు ఏదయినాఆదేశిస్తే చేయడానికి సిద్ధముగా ఉన్నాము. కష్టము అయినా నిష్టురంవచ్చినాసరే, అయినప్పటికీ ఉన్నకష్టాలు చెప్పక తప్పదు చేసినతప్పులు మాత్రం చెప్పుకుంటే ప్రజలు క్షమిస్తారనే నమ్మకంఉంది. అందువల్ల యీ విషయాలు చెప్పడంలో తప్పులేదు ఇక పన్నులు సర్‌చార్జీలు అడిషనల్ ఎసెస్మెంటు వేయడంవల్ల యిప్పుడు మాకువచ్చిన

కష్టం చూస్తే తెలియదు. డబ్బులేక ప్రభుత్వం నడవడంలేదు. కాని ఒక డబ్బు లేక రైతులు వ్యవసాయంచేయపోతే పన్నులు ఎవరిమీద వేయాలో తెలియనిస్థితి వస్తుందేమో అనే భయంకూడా ఉన్నది ఇప్పుడు చూస్తే రైతులు ఎట్టిపరిస్థితిలో ఉన్నారంటే సత్యాగ్రహం చేద్దామా, లేక మీటింగు పెడదామా, ప్రభుత్వం దగ్గరకు వెళ్లదామా శాసన సభ్యులను అడుగుదామా అని స్థంభిచిపోయి తెలియక ఏమిచేస్తారు? మనం సరియైన సమాధానం చెప్పలేకపోతున్నాం. ఆ కారణంచేత ఎవరుదొరికితే వారితో కాంగ్రెసులోంచి పోతున్నారు అందుచేతఇప్పుడు మన రాష్ట్రంలో చూస్తే కాంగ్రెసువారు ఎప్పుడు కాంగ్రెసువారితోనే తప్ప యితరులతో మీటింగు పెట్టిన సందర్భాలు తక్కువ, కాని కాంగ్రెసుకు వోటు చేసిన రైతులు, వోటర్లు ఇతర సంస్థలతో యితర పార్టీలతో వెళ్లుతున్నారంటే బాధ కలుగుతోంది. అయోమయ స్థితిలోఉన్నాం, కాంగ్రెసు శాసన సభ్యుల దగ్గరకు వెళ్ళితే చెప్పలేని స్థితిలోఉన్నారు. ఇది కనకమార్చకపోతే కాంగ్రెసు ప్రభుత్వం పోతుంది. అంటే కాదనలేము. ఈ స్థితికి కొంచెంమార్గం యిప్పటికైనా అర్థం చేసుకున్నాం కాబట్టి మార్పుచేయడం అవసరం Minimum తీసివేయవలసి ఉంటుంది. తరాలుకూడా అసలు పండనిదానికి ఎన్ని రూపాయలని లెక్క వేస్తే 40 రూపాయలవుతుంది. అసలు పండకపోయినా సరే, అది రెండు పంటలకు, రెండుపంటలు అంటే ఒక పంట ఎప్పుడూ పండదు కాబట్టి రెండవ పంట గ్యారంటీ యిస్తామంటారు నీరుయిచ్చే గ్యారంటీలేదు పన్ను గ్యారంటీ పుచ్చుకున్నప్పుడు నీరు యిచ్చే గ్యారంటీ ఇవ్వరా అని అడిగితే మన ప్రభుత్వంకు ఉన్న నీటి సదుపాయాలను బట్టి కనబడడం లేదు నీటికి ఎక్కడైతే గ్యారంటీ ఉన్నదో అక్కడ దానికి పన్నువిధించడం additional assessment వేయడం న్యాయం అవుతుంది. అదికూడా చూడలేకపోతున్నాం, ఆందోళన కార్యక్రమాలు చూస్తే అవన్నీకూడా ఎక్కడో ఉంటుందోలేదో, చిన్నచిన్న ఆందోళన అని తేలిక స్వభావంతో చూపకూడదు సరియైన టైములో చూసుకొనకపోతే యిదివరకు జరిగిన ఆందోళన అంటే స్వతంత్రం కావలసిన ఈ రోజులలోకూడా అక్కడక్కడకొన్ని చోట్ల చేసినదే. కాని దేశంఅంతా చేయలేదు. భీమవరం పశ్చిమ గోదావరిలో ఎక్కువ వచ్చింది. అందులో కష్టం నిష్టురం పశ్చిమగోదావరి జిల్లాకు ఎక్కువఉంది పల్లంభూమి ఎక్కువఉంద తూర్పుగోదావరి, కృష్ణా గుంటూరు జిల్లాలలో పల్లపుభూమి దెబ్బతింటుంది. దానివల్ల ఏ అభిప్రాయం ప్రజలలో ఏర్పడుతున్న దంటే రాయలసీమ, తెలంగాణా వారికి తగ్గించారు మాకు ఎక్కువ వేస్తున్నారనే భావం ప్రబలుతోంది. అది కాదని రుజువు చేసుకోవాలి. లేకపోతే మాకు కూడా రీజినల్ కమిటీ యిస్తేకాని హక్కులను బ్రతికించేవారు లేరనే స్థితిలో మాటలాడుతారు. ప్రజలలో ఉన్న విషయం చెప్పక తప్పదు. సకాలంలో మార్చకపోతే తీవ్రమయిన పరిణామాలు పొందుతాయనే భయం ఏర్పడినది పన్ను వేస్తారు. కాని మా ధాన్యం బయటికి వెళ్లే సౌకర్యాలు చూపించేవారు లేరు. ఇప్పటికి పన్నులు ఇచ్చుకుంటాం పన్ను కట్టాలంటే ధాన్యం ఎక్కడైనా అమ్ముడు అయితే కదా, నాలుగు మాసాల

వరకు మిల్లర్లు యివ్వలేరు డబ్బు యిచ్చేవారు లేరు. ఎక్కడా కనపడడం లేదు. ఈ డబ్బు రాకపోతే పన్నులు కట్టలేరు. పన్ను కట్టకపోతే వేలం వేయడం ప్రభుత్వానికి తప్పదు ఈ పరిస్థితిలో ధాన్యం బయటకు వెళ్లే ప్రయత్నం చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకోకపోతే పన్నులు వేస్తామనడంలో న్యాయం లేదు. Socialistic patternఅని చెబుతున్నాం చెప్పేదాంట్లో ఎంతవరకు ఆచరిస్తున్నామో చూసుకోవాలి మనం చెబుతున్నాము కాని ఆచరించలేకపోతున్నామనే భయం ఉంది. మనం పన్నులు వేస్తున్నాము. పుచ్చుకోవలసినదే, ప్లాను నడుపవలసినదే కాని, రైతులకు వచ్చే బాధలలో భాగం కొంచెం పంచుకోవలసిన బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందా అంటే మేము ప్రజలదగ్గర చప్పలేకపోతున్నాం. ధాన్యానికి సరియైన ధర వస్తుందా, ధాన్యం యింటికి రావడానికి వీలుందా వర్షాలు వచ్చి పాడయిపోయి, మురుగుతో మునిగిపోయి ఉన్న యివన్నీ చూస్తే మా ప్రాంతంలో మాత్రం ధైర్యంగా చెప్పడానికి సావకాశం లేదు ఏమయి నప్పటికీ తప్పుగాని, రైటుగాని మేము మాత్రం ఒక శిక్షణకు అలవాటుపడిన వారము కాబట్టి తప్పకుండా సపోర్టు చేయడం తప్పదు. మేము వేస్తాం. కాని యిందులో ఉన్న మార్పులు minimum తీసివేయాలి. 20 రూపాయలకంటె పెంపకం ఉండకూడదు. Saline lands తరాలు కూడా జాగ్రత్తగా ఏర్పరచాలని కోరుతూ, అందులో ఉన్న న్యాయాన్ని యిప్పటికైనా ప్రభుత్వం గ్రహించి మనకు కావలసిన న్యాయాన్ని సమకూర్చి మన ప్రజలయొక్క ఆందోళనలేకుండా కాంగ్రెసు యొక్క బలాన్ని చేకూర్చే సావకాశం రెండు మూడు రోజులలో చేస్తారనీ అది చేయకుండా పాస్‌చేస్తే మనకు చాలా కష్టాలేనని కాబట్టి మన ప్రభుత్వానికి చెడ్డరావడం అంటే మాకు బాధ, కాంగ్రెసుకు చెడ్డపేరు రావడం మాకు బాధ. అది రాకుండా చేసుకొనడానికి తగిన ఏర్పాట్లకోసము యిక్కడకు వచ్చిన రైతులకు పిలిచి సావకాశమైన మార్గాలు చూసుకుని సరియైన మార్పులు చేస్తే తప్ప మనం చాల కష్టదశలో ఉన్నామేమో మన ఆంధ్రరాష్ట్రంలో అనేది మాత్రం నాకు భయముగా ఉన్నది ఈ మాదిరిగా continue అయితే మరల కమ్యూనిస్టులు వస్తారా? ఏమో అసలు చెప్పుకోడానికే వీలు ఉండదేమోననే భయం లేకపోలేదు, ఆ భయాన్ని తొలగించడానికి పన్ను కొంచెం తగ్గించి మన ప్రజలను మన ప్రక్కకు త్రిప్పుకుంటారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు):—అధ్యక్షా, ఈబిల్లు సందర్భంలో నేను కొన్ని విషయాలు ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను. ప్రస్తుతం రైతు లోకం ఎంతో ఆందోళన చేస్తున్నట్లు ప్రభుత్వానికి పత్రికల ద్వారా తెలుస్తూనే ఉంది. నాఏరియాలో చాలా కమ్యూనిస్టు గ్రామాలున్నాయి అధ్యక్షా, వారంతా దరఖాస్తులు పంపించారు కాపీ ముందు సుందరయ్యగారికి యిస్తూ ఆఖరు కాపీ నాకు పంపించారు. ప్రభుత్వం రైతులోకం యందు ఎంతో శ్రద్ధతీసుకుంటున్నారు. నిజమే. కాని ఇంకా శ్రద్ధ తీసుకోవాలి శ్రద్ధ లేదు అనుకోవడంలో దేశాన్ని ఏ విధముగా ముందుకు తీసుకురావాలో ఆలోచించాలి. రైతులు ఎన్నో విధాల శ్రమ దయాదులు పడి పండింస్తున్నవారు 40 కోట్ల జనానికి ఆహారం

యిస్తున్నారు అలాంటి పరిస్థితిలో ఇప్పుడున్న పన్నులు చాల కష్టంగా ఉన్నాయి ప్రభుత్వం వారు మాయందు దయఉంచి నూటికి నూరు, రూపాయికి రూపాయి అనేదాన్ని 50 % తగ్గించి రూపాయికి అర్ధరూపాయి వేస్తున్నామని సెలెక్టు కమిటి నుంచి వచ్చింది, సంతోషమే మా జిల్లాలో మెట్ట భూములకు రు 3/—ల శిస్తువుంది దానికి ఎక్కడా తక్కువ లేదు. అటువంటి వాటికి minimum rate రు. 7/—లు పడుతుంది. పేదవారి కొరకు అభివృద్ది కార్యక్రమాలు చేస్తున్నాము. పేద వారికి ½ ఎకరము 1 ఎకరము వుంటుంది ఒక్కొక్క ఎకరానికి రు 7/—లు కట్టాలంటే తిండికే చూసు కొంటూరా ? కాబట్టి minimum rates ను తగ్గిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్యము రామ రాజ్యము లాంటిదని అనుకొంటున్నాము. కాబట్టి 5 ఎకరాల లోపు గలిగిన చిన్న రైతుల మీదనైనా ఈ శిస్తు భారము పడకుండా చూస్తారని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పూజ్యులు తమరు ఈ రిపోర్టును తెలుగులో ఇప్పించినందుకు చదువుకొని అర్ధము చేసుకొన్నాము. మా జిల్లా మెట్ట ప్రాంతము ఎకరానికి 10 బస్తాలు కూడ పండదు అలాంటి పరిస్థితులలో 20 నుంచి 26 రూపాయల వరకు పన్ను వున్నట్లువుంది. ఒకటవ తరము భూములకు ప్రభుత్వమువారు నీరు ఇస్తున్నారు కాబట్టి పన్ను వేసినా బాగుంటుంది. మెట్ట ప్రాంతాలలో కూడా అంత శిస్తు వేస్తే పేదరైతులు భరించలేరు. ప్రాజక్టులు కట్టి రు. 15/—లు కాదు రు. 20/—లు అయినా పన్ను వేయండి. సంతోషముగా కడతాము. కాబట్టి మా జిల్లాకు మాత్రము రూపాయకు 4 అణాలు హెచ్చుచేసి, ఆవిధమైన preference ఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను ఈబిల్లులో 20 ఎకరాలు ఆయకట్టువున్న కుంటల దగ్గర అదనపు శిస్తు లేదని అన్నారు. 20 ఎకరాల ఆయకట్టు కల్గిన కుంటలు ప్రపంచములో ఎక్కడా లేవు అధ్యక్షా, చిన్నబంద వున్నప్పటికి 100 ఎకరాల ఆయకట్టు వుంటుంది అలాంటప్పుడు కనీసము 50 ఎకరాలు అని అయినా చేస్తే బాగుంటుంది. నా ఏరియాలో 50 ఎకరాల ఆయకట్టువున్న కుంటలు లేవు. నా ఏరియాలో లేకపోయినా ఏజన్సీ ఏరియాకు అయినా పనికి వస్తుంది కాబట్టి ఆ సదుపాయము చేయాలని ప్రార్థిస్తున్నాను ఇది వరకు ఎకరం రు. 100/—లు వుంటే ఇప్పుడు రు 500/—లు అయినది మెట్ట భూమి రు 400/—లు వుండేది ఇప్పుడు రు 1000/— అయినదని అంటున్నారు. అలాగే రైతు కొనుక్కొనే ప్రతి వస్తువు ధర చాల విపరీతముగా పెరిగిపోయినవి అధ్యక్షా. ఒకే చిన్న ఉదాహరణ చెపుతాను. 4 మాసాల క్రితము వరకు ఇడ్లీ 12 న.పై. వుంటే ఇప్పుడు 20. న.పై. చేశారు. అధ్యక్షా, కాఫీ 12 న పై. వుండేది 16 న.పై. చేశారు సోడా కొట్టు పెట్టు కొన్న వారికి రేడియోవుందిఅధ్యక్షా.100ఎకరాలువున్న భూస్వామి రేడియో ఎలా వుంటుందో కూడ ఎరగడు అధ్యక్షా, రైతు ఎంత కష్టపడుతున్నాడో అలోచించాలని మనవి చేస్తున్నాను. తాజ్‌మహాల్ హోటలులోను గోపి హోటల్‌లోను గదికి రు. 10 లు. తీసుకొంటున్నారు. రిట్జ్ హోటల్‌లో గదికి రు. 64లు తీసుకొంటున్నారు. దాని

మీద పన్ను వేయండి. ఇష్టమువున్నవారే పెద్ద పెద్ద హోటల్సుకు డబ్బు ఖర్చు పెట్టుకొని వెడతారు దీని వల్ల కొన్నికోట్ల రూపాయలు వస్తాయి. అనేక మంది దొంగ వ్యాపారంచేసి తప్పుడు అంకెలు చూపి లక్షలు, కోట్లు, ప్రభుత్వము యొక్క డబ్బుతినేస్తున్నారు. అలాంటి వారి దగ్గరనుంచి కూడ డబ్బువసూలు చేయాలి అధ్యక్షా, పూజ్యులు బ్రహ్మానందరెడ్డిగారు ఎంతో కాలము నుంచి ప్రజా సేవ చేస్తున్నారు దేశాన్ని ముందుకు తీసుకొనివస్తున్నారు వారు చక్కగా ఆలోచించి ధనవంతుల మీద పన్ను విధిస్తే మేము చెప్పుకొనడానికి బాగుంటుంది నేను చెప్పిన విషయాలు పూజ్యులయిన బ్రహ్మానందరెడ్డిగారు, రెవెన్యూ మంత్రి గారు ఆలోచించి రామరాజ్యముగా చేస్తారని ఆశిస్తూ, మరల మేము 1964 లో వచ్చేటట్లుగా చేస్తారని హృదయ పూర్వకముగా ప్రార్థిస్తూ సెలవు తీసు కొంటున్నాను.

శ్రీ పనస రామన్న (అనపర్తి) —అధ్యక్షా, ఈ రోజున సెలెక్టు కమిటీ ఇచ్చిన రిపోర్టు చూసిన తరువాత రైతులమీద పడిన భారాన్ని తగ్గించడానికి ప్రయత్నము చేయలేదని స్పష్టపడుతున్నది ఎంతో ఆలోచించి concession ఇచ్చినాను అని minimum ఒక రూపాయ నుంచి అర్ధరూపాయి చేశాము అని, నూటికి నూరు పెంచడంలేదు, 75% మాత్రమే పెంచుతున్నాము అని చెపు తున్నారు అంటే కన్నీళ్లు తుడవడానికి తప్ప రైతాంగము బాగోగులు చూడ డానికిగాని, వారిమీద పడిన భారాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేయలేదని స్పష్టము అవుతున్నది నిర్మాణాత్మకమైన సూచనలు ప్రతి పక్ష సభ్యులు సెలెక్టు కమిటీలో అనేకం ఇచ్చారు. Graded system అవలంబించమని అది సక్రమ మైన పద్ధతిఅని దానివల్ల భరించగలిగిన వారి మీద భారము పడుతుందని చెప్పి నప్పటికి చెడ చెవిని పెట్టిన పరిస్థితి కనిపిస్తోంది ఈ నాడు రైతాంగము పరిస్థితి బాగుపడినదనే వాదన సరియైనది కాదు. ధాన్యము ధర 7 రెట్లు 8 రెట్లు పెరిగితే వ్యవసాయపుఖర్చులు 15, 20 రెట్లు పెరిగిన విఅని ప్రభుత్వము ఇచ్చిన లెక్కలనుబట్టి తెలుస్తుంది.

అంతేకాకుండా ఇతర వస్తువుల ధరలు 8 రెట్లవరకు పెరగటం జరిగింది. అందు వల్ల ఆచరణలో రైతుల ఆదాయం పెరగలేదని స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ నాడు ప్రభుత్వ సభ్యులలో కొంతమంది చేసిన ఉపన్యాసాలలో కూడా రైతాంగం మీద విపరీతమైన భారం పడుతున్నదని చెప్పటం జరిగింది. కనీసం కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు చెప్పిన మాటలనైనావిని ఆలోచించవలసినదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 5 ఎకరాలలోపు వున్న రైతాంగంపై ఈ భారం మోపటంలో అర్థంలేదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారమే 5 ఎక రాలలో వున్న రైతాంగానికి 1500 రూపాయిల నికరాదాయం రావటం కష్ట మవుతున్నది అందులోనూ వస్తువుల ధరలు పెరిగాయి. ఇట్టి పరిస్థితులలో వారి జీవితాలు గడుపుకోవాలి, వారి పిల్లలకు చదువులు చెప్పించుకోవాలి. ఇక గుడ్డలు, వైద్యం ఖర్చులు వుంటాయి. ఇన్ని ఖర్చులతో, తక్కువ ఆదాయం కల్గిన ఆ రైతు లపై ఈ బరువు మోపటం సబబుగా ఉన్నదా అని అడుగుతున్నాను. షెడ్యూల్సులో

'79-సి' అనే దానిని ఏర్పాటు చేయటం జరిగింది. సక్రమంగా నీరు అందని వాటిని కూడ 79 క్రింద చేర్చటం జరిగింది. వాటిపై పన్ను వేయటం జరుగుతున్నది. అది సబబుకాదు. ఆ విషయం ఆలోచించవలసివుంది, ప్రాజెక్టులున్న చోట కూడా ఆర్థిక పరిస్థితులు మెరుగ్గాలేవు. అవన్ని ఆలోచించి 79 లో వున్న వాటిలో కొన్ని తగ్గించవలసిన అవసరం వున్నది. గ్రేడెడ్ పద్ధతి ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి ముఖ్యంగా 5 ఎకరాలలోపు వున్న రైతాంగం మీద ఈ భారం పడకుండా చూడాలి. 1 ఎకరంలోపు వున్న కుటుంబాలు మన రాష్ట్రంలో 17.5 లక్షలు వున్నాయి. 1 ఎకరం నుండి 2 5 ఎకరాలు మధ్య 1107 లక్షల కుటుంబాలు వున్నాయి. 2.5 ఎకరాల నుండి 5 ఎకరాలలోపు గల కుటుంబాలు 7.1 లక్షలు వున్నాయని లెక్కలలో స్పష్టంగా వుంది మొత్తం 36 లక్షలకు పైగా వున్న ఈ కుటుంబాలు తమ కుటుంబాలను తామే సక్రమంగా నడుపుకోలేని స్థితిలో వుంటున్నప్పుడు వాటిపై ఈ విధంగా 75% పన్ను హెచ్చించటం ఏవిధంగా సక్రమంగా వున్నదో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

6-5 p m. (The House then adjourned till Half past Eight of the clock on Tuesday the 31st July, 1962)

[redacted]

[redacted]